సాక్షి
సోమవారం 21-8-2017
24|7 హైదరాబాద్



గచ్చిబౌలి స్టేడియంలో రన్నర్ల సందడి...

ఉత్సాహ తరన్‌గం

- గ్రాండ్‌గా..మారథాన్
- ఉత్సాహంగా సాగిన రన్
- మూడు విభాగాల్లో పోటీ...
- ఔత్సాహికుల నుంచి విశేష స్పందన

సిటీలో పరుగుల పండగ జరిగింది. ఆదివారం తెల్లవారుజామునే యువతరం ఉత్సాహంతో ఉరకలు వేస్తూ నడిరోడ్లపై సందడి చేసింది. ఏకంగా 16 వేల మంది రన్నర్లు పాల్గొన్న 'ఎయిర్‌టెల్ హైదరాబాద్ మారథాన్' రన్ గ్రాండ్‌గా సాగింది. వృద్ధులు, చిన్నారులు, వికలాంగులు, విదేశీయులు, ఇతర రాష్ట్రాలకు చెందిన ఔత్సాహికులు సైతం పాలుపంచుకున్నారు. నెక్లెస్‌రోడ్డులో నగర పోలీస్ కమిషనర్ మహేందర్‌రెడ్డి మారథాన్‌ను ప్రారంభించారు.

- సాక్షి, సిటీబ్యూరో - వివరాలు 6లో, చిత్రాలు సెంటర్‌స్ప్రెడ్‌లో



'స్వైన్' సైరన్!

- గ్రేటర్‌లో మళ్లీ స్వైన్‌ఫ్లూ కలకలం
- ఈ ఏడాది 1310 కేసులు నమోదు
- ఇప్పటి వరకు 25 మంది మృతి..
- తాజాగా మరో 14 కేసులు
- గాంధీతోపాటు కార్పొరేట్ ఆస్పత్రుల్లో రోగులకు చికిత్సలు

గ్రేటర్ పరిధిలో మళ్లీ స్వైన్ ఫ్లూ విజృంభిస్తోంది. ఈ ఏడాది ఇప్పటికే 1310 కేసులు నమోదవగా...వీరిలో 25 మంది మృతి చెందారు. తాజాగా 14 మందికి స్వైన్ ఫ్లూ సోకినట్లు నిర్ధారణ అయింది. పది మంది పేషెంట్లు గాంధీలో చికిత్స పొందుతున్నారు. వాతావరణంలోని మార్పుల వల్లే స్వైన్ వైరస్ విస్తరిస్తోందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. పగలు ఎండ...రాత్రి వానలు, చలిగాలుల వల్ల ఈ వైరస్ అత్యధికంగా వ్యాప్తి చెందుతుందని చెప్పారు. గర్భిణులు, వృద్ధులు, బాలింతలు, చిన్నపిల్లలు ఎక్కువగా ఫ్లూ బారినపడుతున్నట్లు స్పష్టం చేస్తున్నారు.

- సాక్షి, సిటీబ్యూరో - వివరాలు 6లో ▸



ఓ స్పా సెంటర్‌లోని గది...

సిటీలో 'థాయ్' మసాజ్!

- స్పా సెంటర్లలో హైటెక్ వ్యభిచారం
- యథేచ్ఛగా సాగుతున్న వ్యవహారం
- ఏకకాలంలో దాడులు చేసిన అధికారులు
- బాధిత యువతుల రెస్క్యూ
- సూత్రధారి సిద్ధార్థ్ సహా 19 మంది అరెస్టు

సిటీలో స్పా, మసాజ్ సెంటర్ల ముసుగులో నడుస్తున్న హైటెక్ వ్యభిచార కేంద్రాల గుట్టు రట్టయింది. సైబరాబాద్ పోలీసులు ఆదివారం 12 స్పా, మసాజ్ సెంటర్లపై ఏకకాలంలో దాడులు జరిపి పలువుర్ని అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో పావులుగా మారిన థాయ్‌లాండ్‌కు చెందిన 34 మంది యువతులతో సహా మొత్తం 65 మందిని పోలీసులు రెస్క్యూ చేశారు. ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న సిద్ధార్థ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

- సాక్షి, సిటీబ్యూరో - పూర్తి వివరాలు మెయిన్‌లో

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం

ఇంకెన్నాళ్లు?



- ఏడాదిన్నరగా కాలయాపన
- 11 శాతమే క్రమబద్ధీకరణ
- జాప్యం వెనుక దళారుల దందా!

సాక్షి,సిటీబ్యూరో : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎల్ఎఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి మోక్షం లభించడం లేదు. ఏడాదిన్నరగా జాప్యాల జాడ్యం వెంటాడుతూనే ఉంది. కేవలం ఆరు మాసాల్లో పరిష్కారం కావాల్సిన దరఖాస్తులు దళారుల జోక్యంతో ముందుకు కదలడం లేదు. సత్వర పరిష్కారానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఎప్పటి మాదిరిగా దళారుల జోక్యం.. వారికి సంబంధిత అధికారుల అండదండలు షరా మమూలుగా కొనసాగుతున్నాయి. ఎలాంటి జాప్యం లేకుండా తక్షణ పరిష్కారానికి చేపట్టిన సంస్కరణలు సైతం ఆశించిన ఫలితం ఇవ్వలేదు.

ఇదీ పరిస్థితి..

జీహెచ్ఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేందుకు సిద్ధమైన ప్రభుత్వం అందులో భాగంగా ఇప్పటికే నిర్మించుకున్న అక్రమ భవనాలను క్రమబద్ధీకరించి భవిష్యత్తులో పునరావృతం కాకుండా కట్టడి చేయాలని నిర్ణయించింది. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 2015లో బీఆర్ఎస్ ద్వారా భవననిర్మాణాలను, ఎల్ఆర్ఎస్ ద్వారా లే అవుట్ క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. 2016 మార్చి వరకు దరఖాస్తులను స్వీకరించారు. వాటిని సెప్టెంబర్ లోగా పరిష్కరించాల్సి ఉండగా, ఆ పని పూర్తి చేయలేక పోయారు. అవి అలా ఉండగానే ఎల్ఆర్ఎస్ గడువు మరో మారు పొడిగించారు. దాంతో ఎల్ఆర్ఎస్ దరాఖాస్తుల సంఖ్య 85,320 కి పెరిగింది. వీటన్నింటి ని ఈ ఏడాది జూన్ రెండవ తేదీ నాటికి పరిష్కరిస్తామని అధికారులు ప్రకటించినప్పటికీ .. ఇంతవరకు పరిష్కారం కాలేదు. వేల దరఖాస్తులు కూడా క్రమబద్ధీకరణకు నోచుకోలేదు.

ఆన్‌లైన్ అయినా అక్రమాలే..

ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణతో అవీనితికి తావుండదని భావించినప్పటికీ దాన్ని సైతం మధ్యదళారులు తమకు అనుకూలంగా మలుచుకున్నారు. ఆన్‌లైన్ అప్‌లోడ్ ప్రజలను ముప్పుతిప్పలు పెట్టింది. దీంతో మెజార్టీ శాతం దరఖాస్తు దారులు మధ్య దళారులను ఆశ్రయించారు. దరఖాస్తుదారుల అవగాహన రాహిత్యంతో మధ్య దళారులు మరింత చేతివాటం ప్రదర్శించారు. పత్రాలన్నింటినీ పూర్తి స్థాయిలో అప్‌లోడ్ చేయకపోవడంతో దరఖాస్తుల్లో చాలా వరకు షార్ట్ ఫాల్స్ ఉన్నాయి.

జోన్ కార్యాలయాల్లో ప్రత్యేకంగా హెల్ప్ సెంటర్లను కూడా ఏర్పాటు చేసినప్పటికీ దరఖాస్తుదారులు పని సులువు కోసం దళారులను ఆశ్రయించారు. దీంతో దళారులు లేని పోని కొర్రీలు పెట్టి అధిక మొత్తంలో సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నించార నే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అప్‌లోడ్ సమయంలో దరఖాస్తు దారుల ఫోన్ నెంబర్ బదులు దళారులు తమ నెంబర్లను పేర్కొనడంతో దరఖాస్తు స్థితిగతుల సమాచారం కూడా దళారులకే తెలుస్తోంది. దాంతో వారు తాము ఆశించిన మొత్తం దక్కేంత వరకు కాలయాపన చేస్తుండటంతో దరఖాస్తులు పెండింగ్‌లో పడినట్లు తెలుస్తోంది. ఎట్టి పరిస్థితిలో జూలై నెలాఖరులోగా ఎల్ఆర్ఎస్ ఫైళ్లను పరిష్కరిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికి ఇప్పటివరకు దాదాపు 15 శాతం కూడా పరిష్కారం కాలేదు.


జీహెచ్ఎంసీ పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిస్థితి ఇలా..

జోన్	మొత్తం దరఖాస్తులు	షార్ట్ ఫాల్స్	ప్రొసీడింగ్స్
ఈస్ట్‌జోన్	37,662	12,050	5,899
సౌత్‌జోన్	6,487	3,862	757
సెంట్రల్ జోన్	5,523	3,527	70
వెస్ట్‌జోన్	18,444	10,908	1,115
నార్త్‌జోన్	17,204	9,153	1,957
మొత్తం	85,320	39,500	9,798

అలరించిన నాట్యం



మాదాపూర్ : శిల్పారామంలో గణేషామృతం మ్యూజిక్ అండ్ డాన్స్ ఫెస్టివల్‌ను ప్రమయాస్స ఆధ్వర్యంలో ఆదివాకం నిర్వహించారు.కళాకారులు సునీతనాయుడు కూచిపూడి హరిమంగళంపల్లి భరతనాట్య ప్రదర్శన అలరించింది. హైదరాబాద్ చాప్టర్ ఐఎన్‌టీఏసీహెచ్ అండ్ అల్వెషన్ ఇస్టోరిన్ అనురాధరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



అనుమతి పేరుతో వేధించొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ భగవంతరావు

రాంగోపాల్‌పేట్: గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అనుమతులు పేరుతో పోలీసులు మంటప నిర్వాహకును వేధిస్తే సహించబోమని భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంత రావు పేర్కొన్నారు. ఆదివారం సమితి సనత్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ నర్సింగం సతీష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ మంటప నిర్వాహకులతో సమావేశం నిర్వహిచారు. హోం మంత్రి నాయిని నరసింహారెడ్డి, నగర పోలీస్ కమిషర్ మహేందర్‌రెడ్డిలు మంటపాల ఏర్పాటుకు అనుమతులు అవసరం లేదని కేవలం తమకు సమాచారం ఇస్తే సరిపోతుందని చెప్పారని వివరించారు. అయితే కొంత మంది పోలీసులు ఇంకా అనుమతులు తదితర కారణాలు చెప్పి వేధింపులకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. మంటపాల వద్ద సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమితి కార్యదర్శి శశిధర్, పార్లమెంటు కన్వీనర్ ఆలేరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాల నిరోధక చట్టాన్ని తీసుకురావాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: మూఢ నమ్మకాల నిరోధక చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్ గురజాల రాధారాణి అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ సామాజికవేత్త నరేంద్ర దభోల్కర్ 4వ వర్ధంతి సభ సందర్భంగా తెలంగాణలో మూఢ నమ్మకాల చట్టం ఆవశ్యకత – మన కర్తవ్యం అనే అంశంపై చర్చాగోష్టి జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి రాధారాణి మాట్లాడుతూ.. పత్రికల్లో తరచూ మూఢ నమ్మకాల వల్ల హత్యలకు గురవుతున్న ఘటనలను చూస్తున్నామని, వీటిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అన్ని విషయాల్లో ఐపీసీ ద్వారా రక్షణ కల్పించడం సాధ్యం కాదన్నారు. మూఢ నమ్మకాల నిరోధక చట్టం తీసుకువస్తేనే ప్రజలకు రక్షణ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మానవ వికాస వేదిక కోశాధికారి సాంబశివ రావు మాట్లాడుతూ వాస్తు, జ్యోతిష్యం, చేతబడి తదితర మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా దభోల్కర్ పెద్ద ఎత్తున పోరాటం చేశారని అన్నారు. ఆయన మరణం అనంతరం మహారాష్ట్రలో మూఢ నమ్మకాల నిరోధక చట్టాన్ని తీసుకువచ్చారని, ఇదే చట్టాన్ని అస్సాం, కర్ణాటకలో కూడా తీసుకురానున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అడ్వకేట్ సీఎల్ఎన్ గాంధీ, సామాజికవేత్త దేవీ, హన్మంతరావు పాల్గొన్నారు.

'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో

అడ్వాన్స్ బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ

- ఈనెల 23 నుంచి సెప్టెంబర్ 15 వరకు శిక్షణ
- 22 వరకు రిజిస్ట్రేషన్లు

సాక్షి మైత్రి మహిళ

సాక్షి, సిటీబ్యూరో: 'సాక్షి' మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో అడ్వాన్స్ బ్యూటీషియన్ కోర్సులో మహిళలకు శిక్షణనివ్వనుంది. ఈనెల 23 నుంచి సెప్టెంబర్ 15 వరకు ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిక్షణ ఉంటుంది. త్రెడ్డింగ్, వ్యాక్సింగ్, బాడీ బ్లీచింగ్, అడ్వాన్స్ మెనీక్యూర్, అడ్వాన్స్ పెడీక్యూర్, ఆల్‌టైప్స్ ఆఫ్ ఫేస్‌ప్యాక్, ఆల్ టైప్స్ ఆఫ్ ఫేషియల్, హెయిర్ స్పా, హెయిర్‌కట్ అండ్ హెయిర్ స్టైల్ (వీటిలో ఐదు చొప్పున ఉంటాయి), హెన్నా అండ్ డై అప్లికేషన్, మేకప్స్(వీటిలో మూడు విభాగాలు), పింపుల్ ట్రీట్‌మెంట్, యాక్నే ట్రీట్‌మెంట్, హెయిర్ కర్లింగ్ అండ్ హెయిర్ స్ట్రైటెనింగ్, గన్‌షాట్, శారీ డ్రేపింగ్, గాల్వానిక్, అల్ట్రాసోనిక్, బాడీ మసాజ్, డార్క్ సర్కిల్స్ ట్రీట్‌మెంట్ (కళ్లకింద వచ్చే చారలు)పై శిక్షణనిస్తారు. ఈనెల 19 నుంచి 22 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బంజారాహిల్స్ రోడ్ నంబర్.1లోని 'సాక్షి' ప్రధాన కార్యాలయంలో రూ.3,500 ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవచ్చు. శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేస్తారు.

వివరాలకు 95055 55020 నంబర్‌లో సంప్రదించగలరు

కుంగిన రహదారి



కుంగిపోయిన రోడ్డును పరిశీలిస్తున్న డీసీ రవికుమార్, కార్పొరేటర్ ధనుంజన గౌడ్

బౌద్ధనగర్: బౌద్ధనగర్ డివిజన్ అంబర్‌నగర్‌లోని నాలాపై నిర్మించిన అంతర్గత రహదారి ఆదివారం కుంగిపోయింది. అదృష్టవశాత్తూ ఎటువంటి నష్టం జరగలేదు. దీంతో జీహెచ్ఎంసీ డిప్యూటి కమిషనర్ రవి కుమార్, కార్పొరేటర్ ధనుంజన గౌడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. 40 యేళ్ల క్రితం ఈరహదారిని నిర్మించారు. వెంటనే మరమ్మత్తులు చేస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఇదిలా ఉండగా మంత్రి పద్మారావు ఆదేశాల మేరకు కుంగిపోయిన నాలాపై రోడ్డు పనులను జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే ప్రారంభించారు.బీజేపీ నాయకులు కూడా కుంగిపోయిన రోడ్డును పరిశీలించారు.



మరో.. భారీ గణపతి

మూసాపేటలో మరో భారీ వినాయకుడు రూపుదిద్దుకుంటున్నాడు. నగరంలో ఖైరతాబాద్ గణపతి విగ్రహం తరువాత ఈ విగ్రహమే రెండో భారీ వినాయకుడు. ఖైరతాబాద్ గణేశుడిని రూపొందించిన వారిచేతుల్లోనే ఈ ఏకదంతుడు తయారవుతున్నాడు. 30 సంవత్సరాల నుంచి మూసాపేటలో గణేశుడి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని నిమ్మలూరి దుర్గాప్రసాద్ తెలిపారు.

– మూసాపేట

యువతకు ప్రాధాన్యం

పదాధికారుల సమావేశంలో కేంద్ర మంత్రి దత్తాత్రేయ

హిమయత్‌నగర్: ప్రతిభావంతులైన యువతను బీజేపీలో చేర్చుకుని వారికి ప్రాధాన్యత ఇస్తే పార్టీ మరింత పుంజుకుంటుందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. 28–30 ఏళ్ల వయసు గలిగిన వారు ఇక నుంచి అన్ని విభాగాల్లో నాయకులుగా ఉండాలన్నారు. ఆదివారం హైదర్‌గూడలోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నగర పదాధికారులు, కన్వీనర్ల సమావేశాన్ని నగర అధ్యక్షుడు రాంచందర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ.. ఎంతో ప్రావీణ్యం కలిగిన నాయకుడు మన దేశానికి ప్రధానిగా ఉండటం గొప్ప విషయమన్నారు. మోదీని అనుసరిస్తూ మనం కూడా ముందుకెళ్లాలన్నారు. యువకులను పార్టీలోకి ఆహ్వానించి వారికి దళిత, యువ, మైనార్టీ, మహిళా వంటి విభాగాల్లో నాయకత్వాన్ని అప్పగించి, సీనియర్స్ వారికి దిశానిర్దేశం చేయాలన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ..నగరంలోని అన్ని నియోజవర్గాల్లో డివిజన్ స్థాయి కమిటీలను పూర్తి చేసుకుని సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

టీఆర్‌ఎస్‌ది మాటల ప్రభుత్వమని, చేతల ప్రభుత్వం కాదని విమర్శించారు. టీఆర్‌ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలతో కలసి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, టి.రాజేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి, వెంకట్‌రమణి, రాజశేఖర్‌రెడ్డి, జితేంద్ర, రామన్‌గౌడ్, గౌతమ్‌రావు, రామకృష్ణ, వర్మ, రాధిక, అమృత, కమల్‌కంది, రమేష్, మల్లారెడ్డి, సోహిని తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దత్తాత్రేయ

‘స్వారో’ ఆగడాలు అడ్డుకోవాలి



మాట్లాడుతున్న మాల సంక్షేమ సంఘం నేతలు

బంజారాహిల్స్: గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులు అసౌకర్యాల నడుమ చదువుకోవాల్సి వస్తోందని మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతరాం, ప్రధాన కార్యదర్శి దండు లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫిలింనగర్‌లోని సంఘం కార్యాలయంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ... గురుకుల పాఠశాల కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అండదండలతో ప్రైవేట్ సైన్యం (స్వారో) ఆగడాలు మితిమీరిపోతున్నాయని ఆరోపించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య లభించడం లేదని, ఎంతో నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వారో ద్వారా విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతున్నా... ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. స్వారో ఆగడాలను ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బత్తుల మధుసూదన్, తులసి రాజలింగం, మన్నెం, సాయికిరణ్, మునేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాల ప్రదానం



విద్యార్థులకు పురస్కారాలు అందజేస్తున్న బీఎస్ రాములు

నాంపల్లి: అఖిల భారత సగర మహా సభ, సగర క్షత్రియ వెల్ఫేర్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్తాధ్వర్యంలో ఆదివారం రవీంద్ర భారతిలో సగర (ఉప్పర) ఉత్తమ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ సభ జరిగింది. సగర మహాసభ అధ్యక్షుడు ముత్యాల హరికిషన్ సగర అధ్యక్షతన జరిగిన సభకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి, బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు ముఖ్యఅతిథులుగా హాజరై విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యుడు వకుళాభరణం కృష్ణమోహన్, ఓయూ ప్రొ.డాక్టర్ రవీంద్రనాథ్, సమాచార హక్కు చట్టం మాజీ ముఖ్య కమిషనర్ ఎం.రతన్, సగర మహాసభ ప్రధాన కార్యదర్శి కొండల అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

27న మున్నూరుకాపు జేఏసీ రంగారెడ్డి జిల్లా సమావేశం



మాట్లాడుతున్న డాక్టర్ కొండ దేవయ్య

కాచిగూడ: తెలంగాణ మున్నూరుకాపు అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ రంగారెడ్డి జిల్లా సమావేశం ఈ నెల 27న శంషాబాద్ మండలం నర్కుడలో ఉదయం 11 గంటలకు జరుగుతుందని అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య, జిల్లా కన్వీనర్ గాదె రాజశేఖర్ తెలిపారు. ఆదివారం బర్కత్‌పురలోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన జేఏసీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మున్నూరుకాపు అసోసియేషన్ జేఏసీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 13 జిల్లాల కమిటీలు పూర్తయ్యాయన్నారు. 27న జరిగే సమావేశంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన మండల, గ్రామ స్థాయి కమిటీల ప్రతినిధులందరూ పాల్గొని జిల్లా కమిటీ ఏర్పాటుకు సహకరించాలని వారు కోరారు. సమావేశంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ సర్దార్ పుట్టం పురుషోత్తం రావు, బుక్కా వేణుగోపాల్, ఇసంపెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అల్లోపతిక్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ముఖర్జి



నూతన అధ్యక్షుడు ముఖర్జి తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి అల్లోపతిక్ డాక్టర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎంఎస్ఎస్ ముఖర్జి ఎన్నికయ్యారు. అసోసియేషన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం కేపీహెచ్‌బీ కాలనీలోని రాగాస్ హోటల్‌లో సభ్యులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మ్యాక్స్‌క్యూర్ ఆసుపత్రి డైరెక్టర్ ఎంఎస్ఎస్ ముఖర్జి, ప్రధాన కార్యదర్శిగా ఎం.సత్యనారాయణ, కోశాధికారిగా చంద్రమోహన్, ఉపాధ్యక్షులుగా రంగారావు, శ్రీధర్‌రావు, సురేష్‌బాబు, సంయుక్త కార్యదర్శులుగా మద్దయ్య, భాస్కర్‌రావు, వనజారెడ్డిలను ఎన్నుకున్నారు.

అలాగే, సలహాదారులుగా సంపత్‌రావు, మధుసూదన్, చంద్రశేఖర్, మహిళా ప్రతినిధులుగా మాధవి, సీత, గ్రీష్మలు ఎన్నికయ్యారు.

తెలంగాణలో ‘రగ్బీ’ అభివృద్ధికి కృషి

రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్ పాకాల



రాజ్ పాకాలతో పశంసా పత్రాలు అందుకున్న క్రీడాకారులు

లింగోజిగూడ: తెలంగాణలో రగ్బీ క్రీడను అభివృద్ధి చేయటంతో పాటు క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు కృషి చేస్తానని తెలంగాణ రగ్బీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ పాకాల అన్నారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసపాటి రాము ఆధ్వర్యంలో ఆదివారం రగ్బీ క్రీడాకారుల సమావేశం అల్కాపురి స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్ పాకాల మాట్లాడుతూ... క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు రగ్బీపై యువతకు ఆసక్తి కలిగేలా కార్యక్రమాలు చేపట్టేందుకు చొరవ తీసుకుంటానన్నారు. ఇటీవల జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు వివిధ రాష్ట్రాల అసోసియేషన్లు అందించిన ప్రశంసా పత్రాలను రాజ్ పాకాల అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, వీరేందర్, ఆదిత్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

‘ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా వేయండి’

శ్రీనగర్‌కాలనీ: కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఈ నెల 22 నుంచి నిర్వహించ తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణను వెంటనే వాయిదా వేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు కార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కమిటీ సభ్యులు పర్వ పద్మ, వీరయ్య, చంద్రశేఖర్, రాజయ్య విలేకరులతో మాట్లాడారు. ప్రజా సంక్షేమం కోసం నిర్మిస్తున్న ప్రాజెక్ట్‌ల పూర్తి వివరాలను ప్రజల ముందు ఉంచటంలో ప్రభుత్వం విఫలమౌతోందన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్ట్‌పై ప్రభుత్వం రూపొందించిన నివేదికను రహస్యంగా ఉంచడం ఏమిటని ప్రశ్నించారు. స్థానికంగా నిర్మించే ప్రాజెక్ట్‌ల గురించి తెలుసుకొనే హక్కు ప్రజలకు ఉంటుందని, దాన్ని కాలరాసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణంతో సుమారు 6 వేల 986 కుటుంబాలు నిర్వాసితులవుతారని ప్రభుత్వం చెబుతోందని, అయితే వారికి నష్టపరిహారం ఏ మేరకు చెల్లిస్తారో స్పష్టం చేయడం లేదని మండిపడ్డారు. కేవలం పర్యావరణ అనుమతుల కోసమే ప్రజాభిప్రాయ సేకరణ చేయడం సబబుకాదని, నిర్వాసితుల అంశంపై కూడా సమగ్రంగా అభిప్రాయ సేకరణ జరగాలని కోరారు. అన్ని అంశాలను పొందుపరిచి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు.



■ **Medical courses for SSC or INTER** Pass/Fail join job guaranteed and recongnized by telangana governament: DMLT, Nursing, Optometry, Physiotheraphy, Operation theatre, Rediography Tech and SSC/ INTER One sitting, Degree (BA, B.Com General/Computers, BBA, B.Sc), VGR College. Ph: 9000191555, 64628555, 8712312337 [H-785089]

SPOKEN ENGLISH

■ **English Fluency Trining & Job** Interview Training 100% Assurance @ Vega's. Ph: 9248481331. Just 2900/- only. Dilsukhnagar & Nallakunta. [H-691022]



■ హైదరాబాద్-వరంగల్ హైవేను ఆనుకొని యున్న 5 ఎకరముల ప్లాటు అలేరుకు సమీపం లో కలదు. వివరములకు 9908336610 ఫోన్ నెంబరు సంప్రదించండి. [W-596572]

■ **Plots, Flats, Independent** Houses, Commercial Lands, Agriculture lands sale & purchase Contact: 7095574028/ 9059430595 [H-693862]

BUILDING CONSTRUCTION

■ **HMDA/ GHMC/ DTCP... Building Plans** & Designs, Layout Permis sions, online Submissions/ Approvals, LRS Shortfalls. 9030745554. [H-691353]

COMMERCIAL

■ **2000 Sft. New Commercial Ground Floor** @ LB Nagar, Opp. Kamineni Hospitals. Contact: 7036441111. Suitable for MNC's & Banks. [H-691026]

FLAT FOR SALE

■ **SFT** 2,800/లకే ఇంటర్నేషనల్ Airport (VJA) IT Park వద్ద కేసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్టనర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94401 20033, 73372 43565 [B-1106]

■ **Last Few Flats for Sale. Premium High rise** Housing Project Opp Noma Function hall Mallapur Gated Comm. with Swimming pool & Club house 370 Flats 3 Acre. 9502299799. [H-693489]

■ **Hasmatpet, Near Military Dairy** Farm Road 2/3 BHK well Designed Flats. Quality Construction, Marble Floor Ready to Occupy Call: 9701087656. [H-693490]

HOUSE FOR SALE

■ **Indp. Duplex** హౌస్ **HMDA Lay** out 25L to 50L. 5 KM from ఆదిబట్ల, IT కంపెనీస్, Nr. ORR, లోన్స్ B.భీమ్ రెడ్డి. 9700974808, 8885060742 [H-691020]

■ గండి మైసమ్మ దగ్గర గాగిల్లాపూర్‌లో గేటెడ్ కమ్యూనిటీ నందు ఇండ్లను ఆనుకొని అన్ని డెవలప్‌మెంట్స్‌తో 150 చ॥గజాల ఫ్లాట్స్ & 2 BHK Indp. 70%. బ్యాంక్ లోన్స్. 9494100200. [HA-1696]

■ **Shamirpet 2 BHK House for Sale** Prajay Water. Front Rate: 18 lakhs, Plot Area 140 Sq.Yds, Builtup Area- 835, Sft. Site Visit Ph: 8897738975, 9505666778. [H-693348]

■ **Indp. 2 BHK 19,90,000/- Nr. Hayath nagar** Gated Comm. with all Developments Loans. HMDA LRS R.Laxma Reddy. 9290009902, 9441091936, 8019622225. [H-691027]

LAND FOR SALE

■ ఉచితం. వినాయక చవితి సందర్భంగా AVM వెంచర్స్ వారి సువర్ణావకాశం. Hyd. లో న్యూ ఫార్మాసిటీకి దగ్గరలో 1 ఎకరం కేవలం 10 లక్షలు. ఇది తీసుకున్న వారికి 200 గ॥ ప్లాటు సైదరాబాద్ లిమిట్స్‌లో ఉచితంగా ఇవ్వబడును. 9493166709, 8897495566. [HA-2076]

PLOT FOR SALE

■ యాదాద్రి టెంపుల్‌కి 1 KM లో DTCP అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో విత్ ఆల్ డెవలప్‌మెంట్స్ ప్లాట్లు కలవు. లాంచింగ్ ఆఫర్ 10గ్రా॥ గోల్డ్ ఫ్రీ. ఫోన్:9951662211. [H-693928]

■ **ఇల్లు కట్టుకోవడానికి 60 గ॥ 57 వేలకే.** 5 వేలకే బుకింగ్ & 4000×13 నె॥. Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణభూమి. ఫోన్: 9346887779. [HA-5826]

■ 99,000/-లకే 100 చ॥గ॥ల ఇంటి స్థలం శంషాబాద్‌కు అతి దగ్గరలో రంగారెడ్డి జిల్లా నందు డైరెక్ట్ కంపెనీ ఆఫర్. స్పాట్ రిజి॥ ఫ్రీ. సైట్ విజిట్. సంప్ర: 9949695027. [HA-6894]

■ **150 గ॥ 15 వేలకే, రిజి॥ & మిగత** 6500x16 నె॥ వాయిదాలు, Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణ భూమి. 9505289998 [HA-5825]

■ యాదాద్రి సురేంద్రపురి వెనకాల ఓపెన్ ప్లాట్స్ కలవు. 10 వేల బుకింగ్‌తో EMI సౌకర్యం కలదు. సంప్రదించండి. బాబుగౌడ్: 7013704345 [H-693863]

■ ఇల్లు కట్టుకోవడానికి 150 గం॥ 1.49 వేలకే షాద్‌నగర్, మోమీన్‌పేట్, వికారాబాద్, సంగారెడ్డి, యాదగిరిగుట్ట, చౌటుప్పల్, 7 వేలకే బుకింగ్ & 7000X20 నె॥. 9542671999 [HA-5827]

■ షాద్‌నగర్ మీదుగా నిర్మించబడుతున్న రీజనల్ రింగ్ రోడ్డుకు దగ్గరగా 10 సం॥ ఉచిత సంరక్షణ సకల సౌకర్యాలతో ప్రభుత్వ అనుమతులున్న 4 లక్షల విలువైన గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు కలవు. ఫోన్: 9063896536 [HA-030]

■ ముద్ర రిసార్ట్స్ రామోజీ ఫిల్మ్‌సిటీ చౌటుప్పల్ టోల్‌ప్లాజా దగ్గర 100 ఎ॥లో శ్రీ గంధం ప్లాంటేషన్స్‌తో ఫాం ల్యాండ్ ప్లాట్స్ & రిసార్ట్స్‌లో మెంబర్‌షిప్ లైఫ్ టైమ్ ఫ్రీ: 8897318726. [HA-5828]

■ గండి మైసమ్మ 'X' రోడ్ వద్ద, ORR లోపల న్యూ HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఇంటి స్థలాలు with LP No: 0046/HMDA/ 2017. చ॥గ॥ రూ. 13,700/- లకే. బ్యాంక్ లోన్స్ & స్పాట్ రిజి॥. 9951381533. [H-691358]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 93906 65999 [B-365]

■ రాజేంద్రనగర్‌కు శంషాబాద్‌కు దగ్గరలో రంగారెడ్డి జిల్లానందు లోకల్ బస్సుల 100 గ॥ 1,50,000/- మాత్రమే EMI, ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ, @ Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టర్‌బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్. Ph: 9849973149, 23739969. [HA-6892]

■ **Adibatla HMDA** అప్రూవ్డ్ **All** డెవలప్డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-1550]

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గ॥ 1,50,000/- EMI (నెలకు 5 వేలు మాత్రమే) ఫ్రీ రిజి॥, సైట్ విజిట్ ఫ్రీ, సంప్ర: Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టర్ బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్, Ph: 8185936389, 040-40246023. [HA-6893]

■ **Company Direct HMDA Plots @ BB** Nagar. Inside RRR, MMTS, NIMS, AIIMS & 100' Bus Rd. Face. Buy 200 Sq.Y. & Get 20 G. Gold Coin. Limited Offer. Ph:9949912266 [H-693971]

■ **N/E Corner Plot 1783 Sq.Yds.** with 3 Sided 40 Ft. Road for Sale at Gandi Maisamma Before ORR Suites for Apts. Cont. 9866568999. [H-691453]

■ **Thimmapur Open Plot for Sale, Sujeevan** Group, Jayalakshmi Nagar, Mallapur (V), Rate: 2999/- per Sq.Yd. Plot Size: 150, 300, 450, 600, 750, 1000, Site Visit: 9133890666, 7997853399. [H-693349]



■ **Festival season offer: Advertise** your product/ service On 32sft digital screen 900 times P.M .Pay 1 month &we will give you another month free For direct customers only (t& c apply).ph : 040-27120669/ 40124813. [H-693678]

FOR SALE

■ శ్రీ శక్తి గణపతి ఎలక్ట్రానిక్స్ **LED T.V.**లు మొబైల్ ఫోన్లు, A/C, ఫ్రిజ్‌లు, I ఫోన్లు, బ్రాండ్ న్యూ కొనబడును. సంప్ర: 7207607746. [HA-366]

■ ఎలక్ట్రానిక్ వస్తువులు ఏవైనా అమ్మబడును/ కొనబడును. వివరాలకై సంప్రదించండి: 9985014638. [H-691359]

■ శ్రీ ఎలక్ట్రానిక్స్ **LED, TV's,** Laptops, Smart Phones, AC, Brand New అమ్మబడును, కొనబడును. ఫోన్: 9581957182. [H-691363]

■ మయూర్ ఎలక్ట్రానిక్స్. **LED, LCD,** TV'S, Smart Phones, Laptops, AC, Fridge Brand New అమ్మబడును, కొనబడును. Ph: 9618879342, 8297979123. [H-691315]

ASTROLOGY



■ బాబా బషీర్ ఖాన్ వ్యాపారంలో నష్టం, ప్రేమ, వివాహం, విద్య, విదేశీయానం, సంతానం, ఆర్థిక సమస్యలు మొ॥ సమస్యలకై వెంటనే సంప్ర: 9989689194. [H-693188]

■ బాబా జుబేర్‌ఖాన్ బెంగాళి మీ ఏ విధమైన సమస్యలకైనా వెంటనే పరిష్కారం. వ్యాపారం, ప్రేమ వివాహం, విడాకులు, సంతానం, విదేశీయానం, విద్య, సినీ రంగం, ప్రేమలో మోసం మొ॥ సంప్ర: బాబుఖాన్ ఎస్టేట్, బషీర్‌బాగ్. 9951910135. [H-693187]

■ బ్రహ్మనాడి 8,700 సంవత్సరాలు నాటి యోగుల భాష ఆధారంగా మీ బ్రొటనవేలు చూసి పరిష్కారాలు చెప్పబడును. ఆవుతు సోమశేఖర రెడ్డి, బసంత్‌నగర్, కాచిగూడ 'X'రోడ్. 9848372482 [HA-48324]

■ మీ వ్యక్తిగత, కుటుంబ, వ్యాపార, వివాహ సమస్యలకు మరియు క్లిష్టమైన జటిలమైన సమస్యలకు మాత్రమే సంప్రదించండి. 40 సం॥ల అనుభవం. 9494574550, 9885474381. [H-618936]

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9550961658. [H-693234]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 8106775655 [H-693925]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9885888335. [H-693233]

■ బ్యాంకుల్లో / సంస్థల నుండి తాకట్టులో ఉన్నా మీ బంగారన్ని విడిపించి అధికధరకు కొనబడును సంప్రదించండి. ఫోన్: 8501962695 [H-691062]

■ బ్యాంకులు, ప్రైవేట్ సంస్థలు నుండి తాకట్టు పెట్టిన మీ బంగారన్ని మాడబ్బుతో విడిపించి మర్కెట్ ధరకు కొనబడును సంప్రదించండి. ఫోన్: 9133104681 [H-691063]

■ బ్యాంకుల్లో / సంస్థల నుండి తాకట్టులో ఉన్నా మీ బంగారన్ని విడిపించి అధికధరకు కొనబడును సంప్రదించండి. DSNR: 9550075465 [H-691407]

■ **మా వ్యాపారానికి వృద్ధి కొరకు పెట్టుబడి దారులు** కావలెను.ఒక ఎకరము భూమి సెక్యూరిటీగా అగ్రిమెంట్, పోస్ట్‌డెటెడ్ చెక్‌లు ఇవ్వబడును. 9948213456/ 9133558833 [H-693347]

■ **ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు** మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడి సరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. సంప్ర॥ RJ ఎం॥ ప్రై॥ 95818 55164. [R-127]

■ **సత్యదేవ ప్లాస్టిక్ పరిశ్రమ.** మిషన్లు అమ్మకం. నెలకు అధిక ఆదాయం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. సెల్ : 98854 34599. [R-135]

■ **Gold Netic-** బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ **Investment Opportunity in** Digital Health Care and Media with Very Good ROI. Contact Serious Investors only. Ph: 9032064466. [H-693565]

CHITS & DEPOSITS

■ **కపిల్ చిట్స్‌లో 1 నుండి 50 లక్షల** వరకు న్యూ చిట్స్ కలవు మరియు పెండింగ్ చిట్స్ ఇప్పించబడును. సంప్ర॥ ఉపెందర్ రెడ్డి. ఫోన్: 9705713305 [H-693398]

■ **కపిల్ & శ్రీరామ్ చిట్స్ 1L-50L** వరకు చిట్స్ న్యూ & వేకెంట్ చిట్స్. 5L-50L వరకు వేసిన వారికి 2000/- వర్త్ గిఫ్ట్ కలదు. & బిజినెస్, పర్సనల్ లోన్స్. 9948208005/8523823075 [H-691558]

HOME NEEDS



PEST CONTROL

■ హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్ వారి వాసన లేని మరకలు పడని ISI కెమికల్స్‌తో చదలు, బొద్దింకలు నివారించే సంస్థ 5 సం॥ గ్యారంటీ. ఫోన్: 9059989604, 7981533849. [HA-499]

■ వినయ్ పెస్ట్‌కంట్రోల్ (2003 స్థాపనం) బొద్దింకల నివారణ 1 సం॥ గ్యారంటీతో 350/-, చెదల నివారణకు 5సం॥ల గ్యారంటీ 2BHK 1500/-, 3 BHK 2000/-, AMC కలదు. హోటల్స్, మాల్స్, ఫాం హౌసెస్. సంప్ర: 9248011114. [H-595543]

■ **OM KSR Pest Control** చెదలు ప్లైఉడ్/ డోర్స్, కబోర్డ్స్, ఫర్నిచర్ నుండి పౌడర్ రాలుట 10సం॥ గ్యా॥ లిజర్డ్, బొద్దింకలు, కిచెన్, స్ప్రే జెల్ Rs. 499/-.ఫోన్:9550446581, 9666566081. [H-691061]

TOURS & TRAVELS



■ 11/9/17న కావేరి పుష్కర యాత్రతో కలిపి దక్షిణ దేశయాత్ర భవానీ, శ్రీరంగం, అరుణాచలం, కన్యాకుమారి, రామేశ్వరం, తిరుపతి 11 రో॥, 25 యా॥, రూ. 12,500/-. సంప్ర: భాస్కర్‌రావు, 9848486847 [H-693432]



■ ప్రముఖ బ్యాంక్ **DSA** లో పనిచేయుటకు M/F టెలీకాలర్స్ అర్జెంట్‌గా కావలెను. Qly: ఇంటర్ - డిగ్రీ, జీతం + ఇన్సెంటివ్స్, Opp: మోర్ సూపర్ మార్కెట్, చిక్కడపల్లి, RTC 'X' రోడ్. 8143900997, 8978184097. [H-691066]

■ **క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. 5 & 3** స్టార్ హోటల్స్, సినిమా షూటింగ్స్, ఫంక్షన్స్‌కు క్యాటరింగ్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. డైలీ 300-600, జీ: 15000/- రూం+ వసతి+ భోజనం ఫ్రీ. 9391154732. [H-693926]

■ ప్రముఖ కంపెనీ కూకట్‌పల్లి నందు పనిచేయుటకు టెలికాలర్స్ Females కావలెను. జీతము+ ఇన్సెంటివ్స్. Contact: 9533186962. [HA-962]

VAMSIRAM BUILDERS

Wanted Personnel for the following posts who are well Experienced in construction of High Rise Commercial Buildings to work in HYDERABAD.

- SENIOR SITE ENGINEERS
- SURVEYORS WITH TOTAL STATION EXPERIENCE

Interested persons can apply before 25-08-2017 - 5.00 pm

operationsvrb@gmail.com

■ స్పాట్ జాయినింగ్ **All Pvt** బ్యాంక్ ఏజెన్సీలలో 400 ఖాళీ పోస్టులకు M/F స్టాఫ్ కావలెను. జీతం: 19,000/-, Q: 10 to PG. అన్ని ఏరియాలకు. Ph: 9010129425, 8897051375. [H-693924]

■ అర్జంటుగా ప్రముఖ లిమిటెడ్ కం॥లకై డెలివరీ(బైకర్స్), కా॥సెం॥, HR, Admin, Acnts, కం॥ ఆపరేటర్. D/N. కా॥. Q: 10th-PG, B.Tech, MBA. జీ:Up to 20K. Ph:9666458157 [H-693869]

■ యూసఫ్‌గూడలో గల జెడ్ జమ్ హెల్త్‌కేర్ సెంటర్‌లో పనిచేయుటకు 10th ఆపైన 20సం॥ - 35సం॥ లోపుగల స్త్రీలు కావలెను. పరిసర ప్రాంతాలవారికి ప్రాధాన్యత సంప్ర: 9700084363, 040-40155482 [H-693676]

■ **ECIL** దగ్గరలోగల రాంపల్లి మరియు నాగారంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥లు నెలకు జీతం: 9600/- ఫ్రీ రూం కలదు. Q: SSC పాస్/ ఫెయిల్ ఎత్తు: 5'6" వయస్సు: 22-40 సం॥లోపు. సంప్ర॥ 8555914161, 9866612244 [H-691309]

■ మల్కాజ్‌గిరి ఆనంద్‌బాగ్‌లో గల **Swamij Fasshions** నందు Marketingగా పని చేయుటకు 16 మంది యువకులు కా॥ జీతం: 7000 + 3000 +Insetives Bike must అ:10th-డిగ్రీ. Ph: 86398 44648 [G-597344]

■ **100% కన్సల్టెన్సీకాదు! స్పాట్ జాయినింగ్. MNC** కంపెనీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ మేనేజ్‌మెంట్ కై M/F, D/N, P/F, స్టాఫ్ కావలెను. Q:10th-PG,. Sal: 9K-20K. ఫోన్: 9704060937, 9704060867. [H-691019]

■ డైరెక్ట్‌జాబ్. 5స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు క్యాటరింగ్ బాయ్స్ కావలెను. డైలీ & వీక్లీ పేమెంట్స్ 9 గం॥ 300. 18 గం॥ 600+ ఫుడ్+రూమ్. కన్సల్టెన్సీ కాదు. Age: 18-30. Ph: 9618698546. [H-693235]

■ సెక్యూరిటీ గార్డ్స్, సె॥సూపర్ వైజర్స్, హౌస్‌కీపింగ్, హెల్పర్స్, లేడీ గార్డ్స్ కావలెను. ఉప్పల్, హబ్సిగూడ, నాచారం, L.B.నగర్, బోడుప్పల్ ఏరియాలలో కావలెను. జోస్ఫిన్ సెక్యూరిటీ సర్వీసెస్. 7032210459. [H-693429]

■ సెక్యూరిటీ గార్డ్స్, **ASO** లు కావలెను. ఏరియాలు చందానగర్, బాలానగర్, గండి మైసమ్మ, దిల్‌సుఖ్‌నగర్, జీడిమెట్ల, మియాపూర్, 12గం॥ డ్యూటీ Qly: SSC పైనా, జీ: 9-11000. ఫోన్: 9885657755, 9885267755. [H-691554]

■ రాఘవ ఆటో ఫైనాన్స్‌లో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ వెహికల్ సీజర్స్ రికవరీ ఎగ్జిక్యూటివ్స్, Exp 0-2 కావలెను. నాంపల్లి. 7680880500, 9100204445. [H-691452]

WANTED

■ 5 స్టార్ హోటల్స్‌లో & క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600-1200/- బాయ్స్ 450-900. P/F టైం రూం+ మీల్స్ స్పాట్ పేమెంట్స్. 7997777254, 9666847563.

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/- తెలుగు కాల్‌సెంటర్ 350 ఖాళీ పోస్టులకు (only Female) స్టాఫ్ అర్జెంటుగా కావలెను. Q:10th-P.G., All ఏరియాస్. 9603525008, 8801828921.

■ డైరెక్ట్ తెలుగు మాట్లాడే కాల్‌సెంటర్‌లకై M స్టాఫ్. Q:10th-P.G., జీ:10-18,000/- Exp. ఉప్పల్, KPHB, అ॥పేట్, సి॥బాద్, MP, ECIL, DSNR.:9525792337, 9912522479.

■ R బస్సు నడుపుటకు హెవీ లైసెన్స్ ఉన్న డ్రైవర్లు కావలెను. BHEL, RC పురం, చందానగర్, మియాపూర్ వారికి ప్రాధాన్యత. జీతం: 15 రోజులకి, 13 వేలు. ఫోన్: 7330941424, 7995436479.

■ అనుభవంగల సెక్యూరిటీ గార్డ్స్ నిజాంపేట్, ఏరియాలో కావలెను. చదువు SSC, జీతం: 11,000/-. ఫోన్: 69996992, 7675980623, 7675980619.

■ ఆన్‌లైన్ కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన ల్యాప్‌టాప్ ఉన్న లేడి ఎంప్లాయిస్ కావలెను. సంప్ర: 9985888870/ 7013102626

■ అర్జెంటుగా రిసెప్షనిస్ట్ (జీతం F8 15K & ఆఫీస్ బాయ్స్ కావలెను. Ad Solutions Ltd., Begumpet, Hyd. Ph: 8885255955/ 40021698

■ ఇంట్లో ఉండి ఇంటిపని, వంటపని, బేబీకేర్, టెలికాలర్స్ (F) చూసుకొనుటకు ఆడవాళ్ళు కావలెను. 24 Hrs హిందీ, తెలుగు వచ్చి ఉండాలి. జీ॥ 8,500 - 14,000/- ఫ్రీ వసతి+ భో॥ ఫోన్: 8712913051, 9849752330

■ అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే కాల్ సెంటర్లకు M స్టాఫ్ LB నగర్, DSNR, ఉప్పల్, ECIL, సి॥బాద్, అ॥పేట్, KPHB, మె॥పట్నం, బ॥హిల్స్, హై॥సిటీ. Q: 10th-PG జీ॥ 8-18K P/F డే/నైట్. ఫోన్:8801237500

■ స్పాట్ జాయినింగ్ జీ॥ 18000 M బ్యాంక్ ఏజెన్సీలలో 400 పోస్టులకై M/F స్టాఫ్ కావలెను. Q: 10th to PG. All ఏరియాస్ Age: 20-35. Ph: 9177282460, 9553374370.

■ డైరెక్ట్ జాబ్స్: D బ్యాంక్ ఏజెన్సీలకై తెలుగు/ A ఇంగ్లీష్/ హిందీ కా॥సెం॥ టెలికా॥, రిసెప్ష॥, డేటా ఎంట్రీ, కలెక్ష॥, పిక॥ M/F, F/Exp./ P/F టైం, జీ: 14K-20K, Qly:10-PG. ఫోన్:7013471935, 9000618685

■ త్వరలో ప్రారంభం కాబోతున్న ఫుట్‌వేర్ షోరూమ్‌లో పనిచేయుటకు అనుభవంగల సేల్స్‌మెన్స్ కావలెను. మంచిజీతం + ఇన్సెంటీవ్స్. ఏరియా నేరేడ్‌మెట్. ఫోన్: 9573958936/9700027555

■ వెబ్‌డిజైనర్స్ & ఇంటర్నెట్ M కాన్సెప్ట్స్ కావలెను. నిజాంపేట్ 6 km చుట్టుప్రక్కలవారు సంప్ర: 040-48524666. foodbowlshyd@gmail.com

■ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 9666272265.

■ ఉప్పల్ బస్ డిపో దగ్గర గల మా సంస్థ లోని పనిచేయుటకు Male/Female టెలీకాలర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను ఫోన్: 7095730700/9704139366

■ అమీర్‌పేటలో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (M) Bike తప్పనిసరి లేడీ టెలికాలర్స్ (తెలుగు) మంచి జీతం + ఇన్సెంటివ్స్. స్పాట్ జాయినింగ్. సంప్ర॥ 8801920403, 8374332220.

■ ఇంట్లో ఉండి వంటపని, పిల్లలను చూసుకొనుటకు లేడీస్, పేషెంట్ కేర్‌కై (M/F) & కుక్స్ (M) కావలెను. జీ: 9000/- - 20,000/- + బోనస్. ఫుడ్ రూం ఫ్రీ. 9030517771, 8185890206.

■ చదువున్నా/ లేకున్నా ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి జాబ్ చూపించబడును. నర్సింగ్ కేర్, పేషెంట్‌కేర్ కొరకు స్త్రీ/పు॥ కావలెను. జీ: 8000-16వేల వరకు. ఉచిత వ॥! భో॥. ఫోన్: 9010137634, 9966310431.

■ డైరెక్ట్ జాబ్: బాలానగర్‌లోని కార్పొరేట్ కంపెనీకై సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సె॥గార్డ్స్ వెంటనే కా॥. జీ: 12వేలు/ 8గం॥, 9000/- 8గం॥. ఫోన్: 9492494292, 8897475304.

■ మియాపూర్, మేడీనాగూడ, కోఠి, బాలానగర్, బాచుపల్లి ఏరియాలకై సెక్యూరిటీ సూపర్ వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ గార్డ్స్ కా॥. జీ: 8-12వేలు. రూం ఫ్రీ. కన్సల్టెన్సీ కాదు. 7993293604, 9000405638.

■ S నగర్/ అమీర్‌పేట్ కాల్‌సెంటర్, టెలీకాలర్స్, కస్టమర్‌కేర్, కంప్యూటర్ ఆప॥, వ: 18-30, D/N షిఫ్ట్స్, M/F, మంచి జీతం, # 303, గ్రీన్ హౌస్, పాస్ పోర్ట్ ఆఫీస్ ప్రక్కన, మైత్రి వనమ్. 9391339848.

■ ప్రముఖ బ్యాంక్ (D క॥లలో జాబ్స్ 10th (inter) B.Com/ M.Com/ B.Sc/ M.Sc, B.Tech, ITI, Diploma, All Jobs అన్ని ఏరియాలకు Fre/ Exp. జీ: 16వేలు పైన 9866687141/ 9676880208.

■ కేశినేని కార్గో క్యారియర్స్ కొరకు అనుభవజ్ఞులైన (HTV) లైసెన్స్‌డ్ డ్రైవర్స్ కావలెను. ఒరిజినల్ లైసెన్స్‌తో సంప్రదించండి. 9618272233

■ M బ్యాంక్స్ D N లలో M స్టాఫ్ కావలెను. Q:10th to PG, జీ॥16K to 20K+ Inc. అన్ని ఏరియాలకు కావలెను. ఫోన్: 9000734626, 9951312464.

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దే ఉంటూ పార్ట్‌టైం పోస్టల్ కవర్స్ పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. weakly Payments. సెల్ : 70329 51147.

■ W a s n 50No's Marketing Exe 200 No's Inter Pass/Fail Sal: Upto 20000/- + T.A. M/s. Infomedia, Ph: 9441953377, 040-40131133.

■ U r l g e ec & Field Excutives. Good Salary+Ince., Direct Joining. P.No.508, Topaz Building, Panjagutta. Ph: 9177138323, 9550108315

■ W C e nn in English, Hindi, Telugu. Salary: 6500 to 8500/-, Contact: LB Nagar, Kothapet, Near Karachi Bakery. Ph:7993615323

■ W a rv experience in Tally interested Candidates. Please forward your Resume: accthyd999@gmail.com, Ph: 9492429285/ 7095024285

■ U r T g e Electricians, Carpenters, BMS Operators for MNC Company Nr. Hitech City. 9652778723, 9000568118.

■ B r R i t ea Drivers & Helpers Qly: 10th+ Good Salary+ incentives Two Wheeler must @ Balkampet Petrol Bunk. 9849053538, 8142618373.

FACULTY TEACHERS

■ F a g c y u Education M.R with 10 yrs Teaching Experience in College. Cont: Elakurru, Krishna Dist. Ph: 9441195424/ 9959103856

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


ట్రాఫిక్ ఉపకరణాలపై సాంకేతిక పర్యవేక్షణ

- బారికేడ్లు, కోన్ల వివరాలు ఆన్‌లైన్‌లోకి..
- నిత్యం క్షేత్రస్థాయి అధికారుల తనిఖీలు
- యాప్ ద్వారా ఉన్నతాధికారులకు సమాచారం

సాక్షి, సిటీబ్యూరో: నగరంలో ట్రాఫిక్ సజావుగా సాగడానికి ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణతో పాటు బారికేడ్లు, కోన్లు వంటి ఉపకరణాలు సైతం అవశ్యం. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో ఇవి ఉంటున్నప్పటికీ... ఎక్కడ, ఎన్ని ఉన్నాయన్నది స్పష్టంగా తెలియట్లేదు. దీంతో వాటి తనిఖీలు, కొన్ని సందర్భాల్లో తరలింపు కష్టసాధ్యంగా మారుతోంది. దీన్ని పరిగణలోకి తీసుకున్న ఉన్నతాధికారులు ఆయా ఉపకరణాలపై / సాంకేతిక పర్యవేక్షణ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. రాజధానిలోని అనేక ప్రాంతాల్లో 'యూ' టర్న్స్ ఏర్పాటు చేశారు. వీలున్న ప్రతి జంక్షన్‌లోనూ 'ఫ్రీ లెఫ్ట్' సౌకర్యం కల్పిస్తున్నారు. కొన్ని జంక్షన్లను మూసేసి... కాస్త దూరంలో మలుపు తిప్పుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇవన్నీ అమలు చేయడానికి బారికేడ్లు, కోన్లు ఏర్పాటు అనివార్యం. ఈ నేపథ్యంలోనే ఉన్నతాధికారులు భారీ సంఖ్యలో వీటిని ఖరీదు చేసి స్థానిక పోలీసులకు అందిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ కోన్లు, బారికేడ్లు తదితరాలు ఏ ప్రాంతంలో, ఎన్ని ఉన్నాయన్నది తెలుసుకోవడానికి మాన్యువల్‌గా చేస్తున్న ఎంట్రీలే ఆధారం. అనేక కీలక సందర్భాల్లో పోలీసులు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు సైతం విధిస్తుంటారు.

ఈ ఆంక్షల్ని అమలు చేయడానికి ఆయా ప్రాంతాల్లోకి కొత్తగా కోన్లు, బారికేడ్లు తరలించాల్సి ఉంటుంది. ప్రస్తుత విధానంలో వీటిని ఎక్కడ నుంచి ఎన్నింటిని ఎక్కడకు తరలించాలనేది పెద్ద సమస్యగా మారింది. ఇలాంటి ఇబ్బందులకు పరిష్కారంగా నగర పోలీసులు ట్రాఫిక్ ఉపకరణాలను ఆన్‌లైన్‌లోకి తీసుకువస్తున్నారు. ఏఏ జంక్షన్లు, ఏఏ ప్రాంతాల్లో ఎన్ని ఉన్నాయన్నది జియో ట్యాగింగ్ ద్వారా అనుసంధానిస్తారు. ఈ వివరాలన్నింటినీ అధికారిక యాప్ 'హైదరాబాద్ కాప్'లో పొందు పరుస్తారు. దీంతో ఆయా అంశాలు అధికారులు, సిబ్బంది వద్ద ఉండే ట్యాబ్స్, స్మార్ట్‌ఫోన్లలోకి అందుబాటులోకి వస్తాయి. దీని ఆధారంగా క్షేత్రస్థాయి అధికారులు నిత్యం ఆయా ఉపకణాలను పర్యవేక్షిస్తుంటారు. తరలింపు అవసరమైనప్పుడు అధికారులు ఆన్‌లైన్‌లోనే కేటాయింపులు పూర్తి చేస్తారు. దీని ఆధారంగా సిబ్బంది వాటిని అవసరమైన ప్రాంతాలకు తీసుకువెళ్తుంటారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగం నేపథ్యంలో ఉపకరణాల దుర్వినియోగం, అవకతవకలకు ఆస్కారం ఉండదని అధికారులు చెప్తున్నారు. గరిష్టంగా మరో నెల రోజుల్లో ట్రాఫిక్ ఉపకరణాల జియో ట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు.

ఒలిఫెంటా స్టీల్ బ్రిడ్జి పనులు పూర్తి





సాక్షి, సిటీబ్యూరో: అనేక వ్యయప్రయాసలకోర్చి అత్యంత రద్దీగా ఉండే సికింద్రాబాద్‌లో ఒలిఫెంటా స్టీలు బ్రిడ్జీ ఏర్పాటు పనులను విజయవంతంగా పూర్తిచేసినట్లు హెచ్‌ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దీన్ని ఘజియాబాద్‌లో ప్రత్యేకంగా తయారు చేసినట్లు తెలిపారు. ఈ స్టీలు బ్రిడ్జి బరువు 1100 టన్నులు. 272 అడుగుల పొడవు, 57 అడుగుల వెడెల్పు, 25 అడుగుల ఎత్తులో ఏర్పాటుచేసిన ఈ బ్రిడ్జితో మెట్రో రైళ్లు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వరకు చేరుకునేందుకు మార్గం సుగమమైందని తెలిపారు. ఈఏడాది నవంబరులో నాగోల్-అమీర్‌పేట్, మియాపూర్-ఎస్.ఆర్.నగర్ రూట్లలో మెట్రో రైళ్లు నడిపేందుకు శరవేగంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు.

వ్యాయామ విద్యపై క్షేత్రస్థాయి పరిశోధనలు



ఉస్మానియా యూనివర్సిటీ: వ్యాయామ విద్య పై క్షేత్రస్థాయిలో పరిశోధనలు జరగాలని రాష్ట్ర ఉన్నత విద్య మండలి వైస్ ఛైర్మన్ ప్రొ.లింబాద్రి అన్నారు. క్యాంపస్ దూరవిద్య కేంద్రంలో ఓయూ వ్యాయామ విద్య విభాగం ఆధ్వర్యంలో ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిట్‌నెస్ అండ్ స్పోర్ట్స్ సైన్స్-2017 అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ఆదివారం ముగిసింది. కార్యక్రమానికి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్, సదస్సు ఛైర్మన్ ప్రొ.లక్ష్మీకాంత్ రాథోడ్ అధ్యక్షత వహించగా మండలి ఉపాధ్యక్షులు ప్రొ.లింబాద్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామ విద్య వికాసానికి క్షేత్రస్థాయి నుంచి మరిన్ని పరిశోధనలు జరగాలన్నారు. విద్యా సంస్థలు, విద్యార్థుల తల్లిదండ్రులకు వ్యాయామ విద్య పై అవగాహన, ఆసక్తి కలిగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాయామ విద్యకు ప్రత్యేకంగా విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసినప్పుడే అంతర్జాతీయ స్థాయిలో పతకాల సాధన సాధ్యమన్నారు. సదస్సుకు హాజరైన ప్రతినిధులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ ప్రొ.రాజేష్‌కుమార్, ప్రొ.సత్యనారాయణ, డాక్టర్ దీప్లా, డాక్టర్ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

కళాసిల్క్.. కళ కళ



కళాశిల్క్ సొసైటీ ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్‌లోని టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కళాశిల్క్ ఎగ్జిబిషన్ కళకళలాడుతుంది. నగరవాసులు పెద్ద ఎత్తున ఎగ్జిబిషన్‌ను సందర్శిస్తున్నారు. బెంగాలీకాటన్, కళంకారీ, చందేరీ, ఉప్పాడ, పోచంపల్లి, సోఫాకవర్స్, జైపూర్ గోల్డ్ స్టోన్స్, లెదర్ బ్యాగులు లాంటివి అతి తక్కువ ధరలో విక్రయిస్తున్నట్లు నిర్వాహకులు వికాస్‌జైన్ తెలిపారు.

– హిమాయత్‌నగర్

మత్తుకు చిత్తు కావొద్దు

సాక్షి, సిటీబ్యూరో: డ్రగ్స్ బారిన పడి జీవితాన్ని పాడు చేసుకోవద్దని, ఇలాంటి అలవాట్లను మొగ్గలోనే తుంచేసేందుకు విద్యార్థులు నడుం కట్టాలని వక్తలు సూచించారు. లష్ లైఫ్ బిస్ట్రో ఆధ్వర్యంలో సే నో టు డ్రగ్స్ వాక్ జరిగింది. ఎంపీ మల్లారెడ్డి ర్యాలీని ప్రారంభించారు. దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కాలేజ్, మర్రి లక్ష్మారెడ్డి కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. సినీ నటి మానస విద్యార్థులను ఉత్సాహ పరిచారు.



'మహాత్ముల దివ్య భాషణములు' ఆవిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శివారెడ్డి

వివేక్‌నగర్: జీవితం తీరిక లేని మహావ్యూహమని, జీవిత పథంలో పయనిస్తున్న వారికి 'మహాత్ముల దివ్య భాషణములు' పుస్తకం ఒక కరదీపిక లాంటిదని తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. సప్తస్వర మాలిక సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం లలిత కళావేదికలో జనమంచి చరణ్ రచించిన 'మహాత్ముల దివ్య భాషణములు' పుస్తకావిష్కరణ జరిగింది. సభకు అధ్యక్షత వహించిన శివారెడ్డి మాట్లాడుతూ.. పుస్తకంలో 81 అంశాలు ఉన్నాయని, సూక్తులన్నీ ఆణిముత్యాలు, అనుభవ పూర్వకమైనవని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సీవీఆర్ ఛానల్ సీఈఓ ఎన్.సుధాకర్ పుస్తకాన్ని ఆవిష్కరించి రచయితను అభినందిచారు. సాహితీ వేత్త ఎస్వీ రామారావు. విశ్రాంత న్యాయమూర్తి జనమంచి సాంబశివ్, కళా జనార్ధనమూర్తి, ఎన్.మురళీధర్, రచయిత జనమంచి చరణ్ తదితరులు సభలో ప్రసంగించారు.

‘శిల్పాకు ఓటు వేసి గెలిపించండి’


బొద్దు సాయినాథ్‌రెడ్డి

సాక్షి, సిటీబ్యూరో: ఏపీ రాష్ట్రంలోని నంద్యాలలో జరుగుతున్న ఉపఎన్నిక యావత్తు దేశాన్ని ఆకర్షిస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బొద్దు సాయినాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి ఆయన మాట్లాడుతూ.. నంద్యాల ఎన్నిక ధర్మానికి–అధర్మానికి మధ్య జరుగుతున్న పోరు అని తెలిపారు. ఏపీ రాష్ట్రం బాగుపడాలంటే అవినీతి టీడీపీ పాలన అంతం కావాల్సి ఉందని గుర్తు చేశారు. ఈ సమయంలో నంద్యాలలో ఓటు ఉండి హైదరాబాద్‌లో ఉంటున్న నంద్యాల ఓటర్లందరూ ఈ నెల 23న జరిగే నంద్యాల అసెంబ్లీ ఎన్నికకు తరలివెళ్లాలని సూచించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఓటు ఎంతో విలువైందని, నంద్యాల ఓటర్లు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వైన్స్ పర్మిట్ రూంలో యువకుడి మృతి


సత్యంగౌడ్

అత్తాపూర్: మద్యంసేవించడానికి వైన్స్‌కు వచ్చిన ఓ యువకుడు మృతిచెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... డివిజన్ పరిధిలో బుద్వేల్ ప్రాంతానికి చెందిన నర్సింహాగౌడ్ కుమారుడు సత్యంగౌడ్(25) అత్తాపూర్ ఆర్టీఏ కార్యాలయంలో పార్కింగ్‌లో పనిచేస్తుంటాడు. కాగా ఆదివారం సాయంత్రం 5గంటల సమయంలో సత్యంగౌడ్ మరొకరితో కలిసి ఉప్పర్‌పల్లిలోని ఓ వైన్స్‌కు మద్యం తాగేందుకు వచ్చాడు. ఇద్దరు కలిసి మద్యంతాగుతుండగా సత్యం ఒక్కసారిగా కింద పడిపోయాడు. గమనించిన అక్కడి వారు లేపేందుకు ప్రయత్నించగా ఉలుకు పలుకు లేకపోవడంతో అనుమానం వచ్చి శ్వాసచూడగా అప్పటికే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఘటనస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పర్మిట్‌రూంలోని సీసీ కెమెరాల పుటేజ్‌ను తనిఖీ చేసిన పోలీసులు మృతదేహానికి పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మారథాన్‌కు విశేష స్పందన

సాక్షి, సిటీబ్యూరో: నగరంలో ఆదివారం నిర్వహించిన మారథాన్‌కు విశేష స్పందన లభించింది. మూడు విభాగాలుగా జరిగిన ఈవెంట్లో దాదాపు 16 వేల మంది ఔత్సాహిక రన్నర్లు పాల్గొన్నారు.

ఫుల్ మారథాన్ (42.2 కి.మీ) సాగిందిలా...

నెక్లెస్‌రోడ్డులోని పీపుల్స్ ప్లాజా వద్ద ఆదివారం ఉదయం ఐదుగంటలకు నగర పోలీస్ కమిషనర్ మహేందర్‌రెడ్డి జెండా ఊపి మారథాన్‌ను ప్రారంభించారు. ఈ రన్ పీపుల్స్ ప్లాజా నుంచి ఎన్టీఆర్ రోడ్, ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్డు, ఖైరతాబాద్ ఫ్లైఓవర్, రాజ్‌భవన్, పంజాగుట్ట, బంజారాహిల్స్ రోడ్–2, కేబీఆర్ పార్కు, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, మాదాపూర్ పోలీస్ స్టేషన్, సైబర్‌టవర్స్, మైండ్‌స్పేస్ సర్కిల్, గచ్చిబౌలి, గోపన్‌పల్లి జంక్షన్, సెంట్రల్ యూనివర్సిటీ మీదుగా సాగింది.

జీఎంసీ బాలయోగి స్టేడియం వద్ద ముగిసింది.

హాఫ్ మారథాన్(21.1 కి.మీ)...

నెక్లెస్‌రోడ్డులోని పీపుల్స్ ప్లాజా వద్ద ఉదయం ఆరు గంటలకు ప్రారంభమైంది. జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. నెక్లెస్ రోడ్, ఖైరతాబాద్ ఫ్లైఓవర్, రాజ్‌భవన్ రోడ్, పంజాగుట్ట ఫ్లైఓవర్, బంజారాహిల్స్ రోడ్–2, కేబీఆర్ పార్కు, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, సైబర్‌టవర్స్, గచ్చిబౌలి ఫ్లైఓవర్, ఐటీ జంక్షన్ గుండా బాలయోగి స్టేడియంకు చేరుకుంది.

10 కే రన్...

హైటెక్స్ ఎక్స్‌పోగ్రౌండ్ వద్ద ఉదయం 7 గంటలకు 10 కె రన్‌ను సైబరాబాద్ డీసీపీ శ్రీనివాస్ ప్రారంభించారు. అక్కడి నుంచి సైబర్‌టవర్స్, బయోడైవర్సిటీ పార్కు, గచ్చిబౌలి, ఐటీ జంక్షన్ మీదుగా గచ్చిబౌలి బాలయోగి స్టేడియం వరకు కొనసాగింది. ఇందులో ఐటీ కంపెనీలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఫుల్ మారథాన్ విజేతలు వీరే...

ఎయిర్‌టెల్ హైదరాబాద్ మారథాన్ ఏడవ ఎడిషన్‌లో ఈసారి సైనికులు, యువత విజేతలుగా నిలిచారు. ఫుల్ మారథాన్‌లో ఇంద్రజిత్ యాదవ్ 42.2 కి.మీ దూరాన్ని రెండు గంటల 31 నిమిషాల తొమ్మిది సెకన్లలో చేరుకున్నాడు. వ్యవసాయ కుటుంబానికి చెందిన ఇంద్రజిత ఉత్తర్‌ప్రదేశ్ వాసి. 19వ మహవీర్ రెజిమెంట్‌లో హవల్దార్‌గా పనిచేస్తున్నాడు. ప్రస్తుతం గోల్కొండలోని ఆర్టిలరీ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. కడప జిల్లా, చెన్నుపల్లి గ్రామానికి చెందిన దాసరి ఓబులేష్ ఈ రన్‌లో రెండో స్థానంలో నిలిచాడు. ఇతను మద్రాసు రెజిమెంట్లో 7వ బెటాలియన్‌లో లాన్స్ నాయక్‌గా పనిచేస్తున్నాడు. ఇతను లక్ష్యాన్ని రెండు గంటల 34 నిమిషాల ఎనిమిది సెకన్లలో చేరుకొన్నాడు. ఇక మూడో స్థానం సాధించిన పి.క్రిస్టార్జునే బీపీ మూడవ సంవత్సరం విద్యార్థి. ఇతనిది వ్యవసాయ కుటుంబమే.

హాఫ్ మారథాన్‌లో విజేతలు వీరే....

హాఫ్ మారథాన్‌లో హైదరాబాద్‌లోని ఆర్మీ ఆర్టిలరీ సెంటర్‌లో సోల్జర్‌గా పనిచేస్తున్న సగ్రామ్ యాదవ్ 21.1 కి.మీ.దూరాన్ని కేవలం గంటా పదినిమిషాల రెండు సెకన్ల వ్యవధిలో చేరుకుని విజేతగా నిలిచాడు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన సగ్రామ్ వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. రెండోస్థానంలో రాజస్తాన్‌కు చెందిన శంకర్‌లాల్ స్వామి నిలిచారు. హైదరాబాద్ ఆర్మీ ఆర్టిలరీ సెంటర్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఇతను గంటా 12 నిమిషాల 39 సెకన్లలో డెడ్‌లైన్ దాటి అదుర్స్ అనిపించాడు. మూడో స్థానంలో నిలిచిన టీకే అనూప్ ఆర్మీలో పనిచేస్తున్నాడు. కేరళ రాష్ట్రం వైనాడ్ జిల్లా వాసి. గంటా పద్నాలుగు నిమిషాల 40 సెకన్లలో రన్‌ను పూర్తి చేసి మూడో స్థానంలో నిలిచాడు.

10కే రన్...

షన్షర్‌లాంగ్ వాలంగ్ 10 కే రన్‌లో విజేతగా నిలిచారు. మధ్యతరగతి బిడ్డ. కష్టాల నేపథ్యం నుంచి పైకి వచ్చాడు. నిర్ణీత లక్ష్యాన్ని 33 నిమిషాల 11 సెకన్లలో చేరుకున్నాడు. రెండో స్థానంలో నిలిచిన రాకేష్ కుమార్ 33 నిమిషాల 45 సెకన్లలో రన్ పూర్తి చేశాడు. మూడో స్థానంలో నిలిచిన రాకేష్ స్వామి 33 నిమిషాల 45 సెకన్లలో గమ్యం చేరుకున్నాడు.


పంజాగుట్ట ఫ్లై ఓవర్‌పై...

మహిళా విజేతలు వీరే..

మహిళల విభాగంలో ఫుల్‌మారథాన్‌లో జ్యోతి గవాటే మొదటి స్థానంలో నిలిచింది. 3 గంటల ఎనిమిది నిమిషాల రెండు సెకన్లలో గమ్యం చేరుకొంది. ఈమె మహారాష్ట్రలోని పర్బనీ గ్రామానికి చెందిన వారు. రెండోస్థానంలో నిలిచిన జ్యోతి సింగ్ మూడు గంటల 30 నిమిషాల 22 సెకన్లలో గమ్యం చేరింది. యూపీ రాష్ట్రంలోని బదువై గ్రామానికి చెందిన ఈమె ఎంఏ ఆర్ట్స్ చదువుతోంది. మూడో స్థానంలో నిలిచిన ఆరాధనా పూల్‌చంద్ అలహాబాద్ వాసి. మూడు గంటల 33 నిమిషాల 13 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకొంది. ఆఫ్ మారథాన్‌లో అమందీప్ కౌర్, నీతూ సింగ్, వి.సోనియాలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. 10 కె రన్‌లో వి.నవ్య, ఎస్.సౌమ్య, పి.రాజశ్రీలు వరుసగా ఒకటి, రెండు, మూడు స్థానాల్లో నిలిచారు.

కేర్ వైద్య సేవలు..

రన్‌లో పాల్గొన్నవారికి కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో దాదాపు 250 మంది పారామెడికల్ సిబ్బంది, 21 మెడికల్ స్టేషన్లలో సేవలను అందించారు.

మళ్లీ స్వైన్ కలకలం

- గ్రేటర్‌లో ఈ ఏడాది 1310 కేసులు నమోదు
- ఇప్పటి వరకు 25 మంది మృతి

సాక్షి, సిటీబ్యూరో: నగరంలో మళ్లీ స్వైన్‌ఫ్లూ కలకలం సృష్టిస్తోంది. ఈ ఏడాది ఇప్పటి వరకు గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో 1310 కేసులు నమోదు కాగా అత్యధికంగా 716 కేసులు హైదరాబాదులోనే నమోదయ్యాయి. వీరిలో 25 మంది మృతి చెందారు. తాజాగా మరో 10 మంది గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో మల్కాజ్‌గిరికి చెందిన వృద్ధుడు (65), రాజేంద్రనగర్‌కు చెందిన వ్యక్తి(45), ముషీరా బాద్‌కు చెందిన వ్యక్తి (50), బాలానగర్‌కు చెందిన వ్యక్తి (57), యూసఫ్‌గూడకు చెందిన బాలిక(6), కామారెడ్డికి చెందిన బాలుడు(16), వనపర్తికి చెందిన వృద్ధుడు (67)లకు స్వైన్‌ఫ్లూ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. మరో ఆరుగురి అనుమానితుల నుంచి నమూనాలు సేకరించి ఐపీఎంకు పంపారు. ఇదిలా ఉంటే సాధారణ జ్వరంతో బాధపడుతున్న మరికొంత వివిధ కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఆయా ఆస్పత్రుల్లోని వైద్యులు వీరిని అనుమానిత స్వైన్‌ఫ్లూ కేసులుగా నమోదు చేసి, చికిత్సలు అందిస్తుండటం కొసమెరుపు.

వాతావరణ మార్పుల వల్లే..

నగర వాతావరణంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. 2009లో నగరవాసుల కంటిమీద కునుకు లేకుండా చేసిన హెచ్1ఎన్1 స్వైన్‌ఫ్లూ కారక వైరస్..మారుతున్న పరిస్థితులకు అను గుణంగా కాలిఫోర్నియా స్ట్రెయిన్‌గా పిలువబడే ‘మిషిగావ్ స్ట్రెయిన్’గా రూపాంతరం చెందినట్లు పరిశోధకులు గుర్తించారు. నగరంలో ఒకే రోజు భిన్న వాతావరణ పరిస్థితులు నమోదు అవుతున్నాయి. పగలంతా ఎండ, సాయంత్రం వర్షం, రాత్రి చలిగాలులు వీస్తున్నాయి. ఇది ఫ్లూ వైరస్‌కు అనుకూలంగా మారింది. ముఖ్యంగా గర్భిణులు, వృద్ధులు, బాలింతలు, చిన్న పిల్లలు ఎక్కువగా ఫ్లూ బారినపడుతున్నట్లు వైద్యనిపుణులు చెబుతున్నారు. స్వైన్‌ఫ్లూ లక్షణాలతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం మందులను ఉచితంగా సరఫరా చేస్తుంది. కానీ ఆయా ఆస్పత్రులు మాత్రం ఫ్లూను బూచీగా చూపి రోగులను నిలువునా దోచుకుంటున్నాయి. ప్రభుత్వం గాంధీ, ఉస్మానియా, ఫీవర్ ఆస్పత్రుల్లో స్వైన్ ఫ్లూ నోడల్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఒక్క గాంధీలో మినహా మరే ఆస్పత్రిలోనూ ఫ్లూ రోగులకు చికిత్సలు అందడం లేదు. దీంతో తామంతా కార్పొరేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఏడేళ్లలో నమోదైన ఫ్లూ కేసులు, మృతులు

సంవత్సరం	స్వైన్‌ఫ్లూ బాధితులు	మృతులు
2011	11	2
2012	320	6
2013	67	3
2014	31	2
2015	1085	19
2016	1840	28
2017	1310	25

ఇలా గుర్తించవచ్చు ...

- హెచ్1ఎన్1 స్వైన్‌ఫ్లూ కారక వైరస్ గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి విస్తరిస్తుంది.
- ఫ్లూ సోకిన వ్యక్తి తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు వైరస్ రోగి శరీరం నుంచి గాలిలోకి ప్రవేశిస్తుంది.
- ఇలా ఒకసారి బయటికి వచ్చిన వైరస్ వాతావరణంలో రెండు గంటలకుపైగా జీవిస్తుంది.
- గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు, ఊబకాయులకు సులభంగా వ్యాపించే అవకాశం ఉంది.
- సాధారణ ఫ్లూ జ్వరాలు వచ్చే వ్యక్తిలో కన్పించే లక్షణాలన్నీ స్వైన్‌ఫ్లూ బాధితుల్లో కనిపిస్తాయి.
- ముక్కు కారడం, దగ్గు, గొంతునొప్పి, తుమ్ములు, కళ్లవెంట నీరుకారడం, ఒళ్లు నొప్పులు ఉంటాయి.
- ఈ లక్షణాలు కన్పిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స చేయించుకోవాలి.

–డాక్టర్ నరేంద్రనాథ్, మాజీ డైరెక్టర్, నిమ్స్


మాస్కులు ధరిస్తే మేలు

- మాస్కు ధరించడంతో పాటు తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలి.
- వీలైనంత ఎక్కువ సార్లు నీళ్లు తాగాలి. పౌష్టికాహారం తీసుకోవాలి.
- జన సమూహ ప్రాంతాలకు వెళ్లక పోవడమే ఉత్తమం.
- సాధ్యమైనంత వరకు తీర్థయాత్రలకు వెళ్లకపోవడమే ఉత్తమం.
- బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేయరాదు.
- ఇతరులకు షేక్‌హ్యాండ్ ఇవ్వడం, కౌగిలించుకోవడం చేయరాదు.
- చిన్న పిల్లలతో సహా ఎవరినీ ముద్దు పెట్టుకోకూడదు.

–డాక్టర్ రాజన్న, చిన్నపిల్లల వైద్యనిపుణుడు

సాక్షి మేడ్చల్

హైదరాబాద్
సోమవారం | ఆగస్టు | 21 | 2017



న్యూస్ బాక్స్

చెరువును పరిశీలించిన అధికారులు



సుతారిగూడ చెరువు వద్ద అధికారులు

మేడ్చల్: వినాయక నిమజ్జనం కోసం సుతారిగూడ చెరువును ఆదివారం తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి, సీఐ వెంకట్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ నర్సయ్యలు పరిశీలించారు. నిమజ్జనంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

ప్రారంభమైన భవాని దీక్షలు

మేడ్చల్: దసరా దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారి భక్తులు మండల కాలం పాటు చేసే భవాని దీక్షలు ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం పట్టణంలోని గడిమైసమ్మ ఆలయంలో పలువురు దీక్షలు తీసుకుని పూజలు చేశారు. ఆలయంలో నవరాత్రులు ముగిసే వరకు ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం తదితర కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఆలయ సిబ్బంది తెలిపారు.

30న మేడ్చల్‌లో కవి సమ్మేళనం



సమావేశంలో పాల్గొన్న జాగృతి నాయకులు

మేడ్చల్: జిల్లా జాగృతి ఆధ్వర్యంలో ఈనెల 30న మేడ్చల్‌లో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కవి సమ్మేళన సమన్వయకర్త డాక్టర్ సూర్యప్రకాష్ తెలిపారు. పట్టణంలోని స్ఫూర్తి కళాశాలలో ఆదివారం నిర్వహించిన జాగృతి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో కవితాంజలి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని కవులందరూ ఈ సమ్మేళనంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్, లత, వసంత, శారద, సంజీవ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో రెండు గేదెలు మృతి

ఘట్‌కేసర్: మండలంలోని నారపల్లికి చెందిన శివకుమార్‌కు చెందిన 3 పాడి గేదెలు శనివారం రాత్రి జోడిమెట్లలో రోడ్డు దాటుతుండగా బస్సు ఢీకొట్టింది. దీంతో 2 గేదెలు అక్కడికి అక్కడే మృతి చెందాయి. మరో గేదెకు గాయాలయ్యాయి. కేసు దర్యాప్తులో ఉంది.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

దండాలు దండాలు అమ్మోరు తల్లో..

మేడ్చల్/కీసర: మండల కేంద్రమైన కీసరలో ఆదివారం బోనాల కనుల పండువగా జరిగాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తునఆలయాలకు పోటెత్తారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం ఫలహారం బండ్ల ఊరేగింపు అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలలో ఆధ్యాత్మిక వాతావరణం సంతురించుకుంది. ఈ బోనాల ఉత్సవాలలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బండారు రమాదేవి, ఎంపీపీ సుజాత, సర్పంచ్ చినింగని గణేష్, ఎంపీటీసీ సభ్యులు, ఉపసర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయం వద్ద పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.



కీసర గ్రామంలో అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న మహిళలు



అక్బార్జాపేట్‌లోని అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



బోనాలతో బైలెల్లిన భక్తులు



కీసరలోని అమ్మవారి ఆలయం కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే

జీఓ.59 కింద స్థలాలను రిజిస్ట్రేషన్ చేయండి

ఘట్‌కేసర్: జీఓ నంబర్ 59 ప్రకారం తమ ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించాలని మండలంలోని పోచారం గ్రామస్తులు కోరుతున్నారు. జీవో వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇంత వరకు అమలు కాలేదన్నారు. రిజిస్ట్రేషన్ చేయడంలో జరుగుతున్న అలసత్వంపై సీఎం కేసీఆర్‌కు ఫిర్యాదు చేస్తామనిన్నారు. పోచారం గ్రామంలోని సర్వేనంబర్.35లోని ప్రభుత్వ భూమిలో నివాసముంటున్న సుమారు 30 మందికి జీవో.59 వర్తిస్తుంది. దీంతో వారు తమ ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేయాలని రెవెన్యూ అధికారులకు దరఖాస్తుతో పాటు రుసుము కూడా చెల్లించారు. గత జులై 7న ఒక్కో ఇంటి నుంచి రూ.10 వేల చొప్పున ఆ గ్రామ అధికార పార్టీ నాయకుడు తీసుకుని రిజిస్ట్రేషన్ చేయించారు. ప్రస్తుతం 12 మంది గ్రామస్తులు అలాగే మిగిలి ఉన్నారు. తామంతా నిరుపేదలమని డబ్బులు ఇవ్వలేకనే ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకుని నివాసిస్తున్నామని తెలిపారు. తమ స్థలాలను సైతం వెంటనే రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వాలని కోరుతున్నారు.



పోచారం గ్రామపంచాయతీ కార్యాలయం

టీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు

ఘట్‌కేసర్: టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ప్రతాపసింగారంలో బీజేపీ జిల్లా నాయకుడు మెట్టు నర్సింహారెడ్డితో పాటు పలువురు టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు భారీగా టీఆర్ఎస్‌లో చేరుతున్నాని తెలిపారు. కాళేశ్వర్ ప్రాజెక్టు ద్వారా మంచి నీటిని మేడ్చల్ నియోజవర్గ ప్రజలకు అందజేస్తామన్నారు. దీనికి సంబంధించిన పర్యావరణ అనుమతి కోసం ఈనెల 22న శామీర్‌పేట్‌లోని తుర్కపల్లిలో పబ్లిక్ హియరింగ్ ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్‌గౌడ్, నెల్లుట్ల సంజీవ, శ్రీశైలం, పోచారం సర్పంచ్ లక్ష్మీనారాయణ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, కుమార్, హరిప్రసాద్, జగన్‌మోహన్‌రెడ్డి, శంకర్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మెట్టు నరసింహారెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

హైదరాబాద్ | సోమవారం | ఆగస్టు | 21 | 2017 సాక్షి

ఎక్కడా కనిపించడు.. ఎవరితో కలవడు





పరుశురాం తండ్రి రాజయ్య

పరుశురాం కుటుంబ సభ్యులు

- మూడేళ్లుగా కుటుంబ సభ్యులకు అర్థంకాని పరుశురాం వైఖరి
- సంఘటనాస్థలంలో రసాయనాల ఆనవాళ్లు

హయత్‌నగర్(ఇబ్రహీంపట్నం): 'తాను ఏం చేస్తున్నాడో ఎవరికీ తెలియదు... ఏ పని చేసేటోడు కాదు... పెళ్లై ఏడాది గడుస్తున్నా తండ్రి సంపాదనపైనే ఆధారపడి బతికేవాడు'... ఇదీ గత శనివారం హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తొర్రూర్‌లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పరుశురాం కుటుంబ సభ్యులు అతని వైఖరిపై చెబుతున్న వివరాలు. తొర్రూర్‌కు చెందిన తిప్పగళ్ల రాజయ్య నలుగురి సంతానంలో పరుశురాం చిన్నవాడు. రాజయ్య జీహెచ్ఎంసీలో ఉద్యోగిగా పనిచేస్తుండగా తల్లి నాలుగేళ్ల క్రితమే చనిపోయింది. బీకాం వరకు చదివిన పరుశురాంకు గత ఏడాది పెళ్లి జరిగినా బాధ్యతతో ఏపని చేసేవాడు కాదు. దీంతో తండ్రే వీరిని పోషించేవాడు. ఏదైనా పని చేయాలని భార్య ఒత్తిడి చేసినా పట్టించుకునే వాడు కాదు. గ్రామంలో ఎవరితో కలిసేవాడు కాదని, ఎవరితో స్నేహం చేయడని స్థానికులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అనుమానాస్పద స్థితిలో పేలుడు జరగడం, మత గ్రంథాలు లభించడంతో పరుశురాం ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడి ఉండవచ్చుననే అనుమానాలు బలపడుతున్నాయి.

దొరికిందివీ....

పేలుడు జరిగిన స్థలంలో లభించిన ఆధారాలతో పరుశురాం ఉగ్రవాద చర్యలకు పాల్పడినట్లు పోలీసులు విశ్వసిస్తున్నట్లు సమాచారం. సంఘటనా స్థలంలో పేలుడుకు ఉపయోగించే రసాయనాలు లభించినట్లు తెలుస్తుంది. స్వంతంగా పేలుడు పేలుడు పదార్థాలను తయారు చేసే క్రమంలో అది వికటించి బ్లాస్టింగ్ జరిగినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. ఎలక్ట్రిక్ ప్రెషర్ కుక్కర్‌తో రసాయనాలను అనుసంధానం చేసే క్రమంలో పేలుడు సంభవించి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

దర్యాప్తు ముమ్మరం....

ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సంఘటనా స్థలం నుంచి పూర్తి ఆధారాలు సేకరించిన కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు మృతుని గత కదలికలపై ఆరాతీస్తున్నారు. పరుశురాం ఫోన్ కాల్ డాటాను వెలికితీస్తున్నట్లు సమాచారం. ఈ సంఘటనపై జాతీయ పరిశోధనా సంస్థ(ఎన్ఐఏ) అధికారులు కూడా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. దర్యాప్తు సంస్థల వివరాలు బయటకొస్తే గాని పరుశురాం మృతి మిస్టరీ వీడే అవకాశం లేదు.

భర్త వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు

జవహర్‌నగర్: అదనపు కట్నం కోసం భర్త వేధింపులు తాళలేక ఓ మహిళ జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్ఐ హయూమ్ తెలిపిన వివరాల ప్రకారం.. శివాజీనగర్ కాలనీ చెందిన జగదీశ్వరి, విశాఖపట్నంకు చెందిన ఉత్తమ్‌కుమార్‌లకు 2013లో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో జగదీశ్వరి కుటుంబ సభ్యులు 10 తులాల బంగారం, ఒక కిలో వెండి, రూ.10లక్షల నగదు ఇచ్చారు. అనంతరం ఉత్తమ్‌కుమార్ భార్యను తీసుకుని లండన్ వెళ్లాడు. అక్కడ కొద్దిరోజులు బాగానే ఉన్నా ఆ తర్వాత వేధింపులకు పాల్పడేవాడు. అనంతరం ఉద్యోగరీత్యా పూనేకు రాగా, ఉత్తమ్‌కుమార్ తల్లి సుబ్బలక్ష్మి కూడా వారి వద్దే ఉండేది. సొంతంగా వ్యాపారం చేసేందుకు మరో రూ.20లక్షలు తీసుకురావాలని సుబ్బలక్ష్మితో కలిసి వేధింపులకు పాల్పడటమే కాకుండా పలుమార్లు దాడి చేశాడు. దీంతో జగదీశ్వరి పుట్టింటికి వచ్చింది.తన భర్త బంధువులైన భాస్కరరావు, విజయలక్ష్మి, ప్రసాద్ ఒత్తిడితో తనను వేధిస్తున్నాడని ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారులపై వీధి కుక్క దాడి



చిన్నారులను పరామర్శిస్తున్న విజయారెడ్డి

ఖైరతాబాద్: ఎంఎస్ మక్తాలో వీధికుక్క చిన్నారులపై దాడి చేయడంతో 5గురు చిన్నారులకు గాయాలయ్యాయి. బాధిత చిన్నారులను ఖైరతాబాద్ కార్పోరేటర్ విజయారెడ్డి పరామర్శించి చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ఇకపై ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సమ్మె



మాట్లాడుతున్న పీఎన్ చౌదరి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 2018 ఆగస్టు 1న దేశ వ్యాప్త సమ్మెను చేపట్టనున్నట్లు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి పిఎన్ చౌదరి అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు పోరాటం చేయాలన్నారు. దేశ వ్యాప్త సమ్మెకు కార్యాచరణ రూపొందించాలని, విద్యుత్ శాఖను విభజించాలన్న 2014సవరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు, జెన్‌కో, డిస్ట్రిబ్యూషన్ సంస్థలను షెడ్యూల్ పరిశ్రమల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు హబీబ్, కిరణ్, సుధాభాస్కర్, ఈశ్వరరావు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నూతన కమిటీని ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన జాతీయ మహాసభల్లో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కెట హబీబ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా స్వదేశ్ దేవ్‌రాయ్, ప్రధాన కార్యదర్శిగా పిఎన్ చౌదరి, కోశాధికారిగా ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా కంచన్ ముఖర్జీ, జేఎస్ రాథోర్, కార్యదర్శులుగా జై ప్రకాశ్, సుమాశేఖర్‌లతో పాటు మరికొంతమందిని ఉపాధ్యక్షులుగా, కార్యదర్శులుగా ఎన్నుకున్నారు.

భర్త తాగుడు మానడం లేదని... భార్య ఆత్మహత్య

బంజారాహిల్స్: తాగుడు మానేయాలని కోరుతున్నా భర్త పట్టించుకోవడం లేదన్న కోపంతో ఓ మహిళ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ మక్బూల్ అలీ కథనం మేరకు..ప్రకాశం జిల్లా, లింగంగుట్ట గ్రామానికి చెందిన రామిరెడ్డి, గోవర్ధిని(25) దంపతులు బతుకుదెరువు నిమిత్తం ఇద్దరు పిల్లలతో కలిసి ఏడాది క్రితం నగరానికి వలస వచ్చారు. రామిరెడ్డి ఎమ్మెల్యే, ఎంపీల కాలనీలో ఓ భవనంలో మేస్త్రీగా పని చేస్తున్నాడు. అతను తాగుడుకు బానిసకావడంతో మద్యం మానివేయాలని గోవర్ధిని తరచూ కోరుతున్నా అతను పట్టించుకోలేదు. శనివారం రాత్రి కూడా పీకల దాకా మద్యం సేవించి వచ్చాడు. మనస్తాపానికి లోనైన గోవర్ధిని ఆదివారం తెల్లవారు జామున ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువతిపై లైంగికదాడి : కేసు నమోదు

బోడుప్పల్: ఒంటరిగా ఉన్న యువతిపై ఓ వ్యక్తి లైంగికదాడికి పాల్పడిన సంఘటన ఆదివారం మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ జగన్నాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ న్యూహేమానగర్‌కు చెందిన యువతి(30) ఉప్పల్ జెన్‌ప్యాక్‌లో ఉద్యోగం చేస్తుంది. నిజామాబాద్ కామారెడ్డికి చెందిన ఇర్ఫాన్ అదే కార్యాలయంలో పని చేస్తున్న సమయంలో వారు ప్రేమించుకున్నారు. ఆ తరువాత కొన్ని కారణాలతో విడిపోయారు. ఈ నేపథ్యంలో పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని సదరు యువతి గత ఏడాది ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయ్యింది. అనంతరం ఇర్ఫాన్ ఉద్యోగం మానేసి నిజామాబాద్ వెళ్లి పోయాడు. కోర్టు కేసు నిమిత్తం నగరానికి వచ్చిన అతను ఆదివారం బాధితురాలి ఇంటికి వెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అంత్యక్రియలకు వెళ్లి వచ్చేలోగా..

- ఇంటి తాళం పగులకొట్టి చోరీ
- 21 తులాల బంగారం
- 2 కిలోల వెండి అపహరణ



వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

నేరేడ్‌మెట్: ఇంటి తాళం పగులకొట్టి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన నేరేడ్‌మెట్ ఠాణా పరిధిలో జరిగింది. నేరేడ్‌మెట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి...సైనిక్‌విహార్‌లో ఉంటున్న మురళీధర్ శనివారం ఉదయం బంధువుల అంత్యక్రియలకు హాజరయ్యేందుకు తమిళనాడు రాష్ట్రం సేలంకు వెళ్లగా, ఆయన భార్య లక్ష్మీ అదే రోజు అల్వాల్‌లో జరిగిన బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి, అక్కడి నుంచి సైనిక్‌పురిలోనే ఉంటున్న తన కుమార్తె ఇంటికి వెళ్లారు. రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి వెళ్లి బీరువాలో ఉన్న 21 తులాల బంగారు ఆభరణాలు, రెండు కిలోల వెండి, రూ.20వేల నగదు ఎత్తుకెళ్లారు. ఆదివారం ఉదయం ఇంటికి వచ్చిన పనిమనిషి ఇంటి మెయిన్‌డోర్ పగులకొట్టి ఉన్నట్లు గుర్తించి యజమానికి సమాచారం అందించింది. బాధితుల సమాచారంతో సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్ తనిఖీలు చేపట్టారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పెళ్లికి వెళ్లి వచ్చేలోగా..

ఘట్‌కేసర్: పెళ్లికి వెళ్లి వచ్చేలోగా ఇంట్లో చోరీ జరిగిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. వెంకటాద్రి టౌన్‌షిప్‌లో దిరావత్ ఉస్సేన్ మరో ముగ్గురు మిత్రులతో కలిసి ఉంటున్నాడు. తన సోదరుని పెళ్లి నిమిత్తం స్నేహితులతో కలిసి మిర్యాలగూడ వెళ్లి 19న తిరిగి వచ్చారు. గుర్తుతెలియని వ్యక్తులు గది తాళం విరగ్గొట్టి రెండు ల్యాప్‌ట్యాప్‌లు, ఒక ఐఫోన్, ఒరిజినల్ సర్టిఫికెట్లు, రూ.5వేల నగదు ఎత్తుకెళ్లాడు. అతను తన పని పూర్తి చేసుకుని కొత్త తాళం వేసి తాళం చెవిని డోర్ మ్యాట్ కింద దాచినట్లు బాధితులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

న్యాయవాది అరెస్ట్

చైతన్యపురి: మహిళా సబ్ రిజిస్ట్రార్ విధులకు భంగం కలిగించటమే కాక ఆమెను దుర్భాషలాడినందుకుగాను ఓ న్యాయవాదిని సరూర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ లింగయ్య కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. లింగోజిగూడకు చెందిన బైడి సుభాష్ న్యాయవాదిగా పని చేస్తున్నాడు. ఇటీవల అదే కాలనీలోని కరీముద్దీన్ ఇంటిని సుభాష్ కొనుగోలు చేశాడు. ఈనెల 17 రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు సరూర్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాడు. అయితే హరిరామశర్మ అనే వ్యక్తి వద్ద కరీముద్దీన్ రూ.15లక్షలు అప్పుగా తీసుకుని తిరిగి చెల్లించకపోవటంతో ఇద్దరి మధ్య వివాదం నడుస్తుంది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ విషయం తెలుసుకున్న హరిరామశర్మ అక్కడికి వచ్చి కోర్టులో కేసు నడుస్తున్నందున రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని అధికారులకు లేఖ ఇచ్చాడు. దీంతో సబ్–రిజిస్ట్రార్ వనజాకుమారి లీగల్ ఒపీనియన్ తీసుకున్న తరవాత రిజిస్ట్రేషన్ చేస్తానని సుభాష్‌కు చెప్పటంతో ఆగ్రహానికిలోనైన అతను ఆమెను దూషించడమేగాక డాక్యుమెంట్లు సిద్ధంగా ఉన్నందున రిజిస్ట్రేషన్ ఆపే అధికారం లేదని ఆమెతో వాగ్వాదానికి దిగి బెదిరింపులకు పాల్పడ్డాడు. సబ్‌రిజిస్ట్రార్ ఫిర్యాదు మేరకు పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు. సుభాష్ గతంలో సైబరాబాద్ కమిషనరేట్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసినట్లు తెలిసింది. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి



సీతారామమ్మ మృతదేహం

జగద్గిరిగుట్ట: అపార్ట్‌మెంట్‌లో బల్కానీలో బట్టలు ఆరవేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఓ మహిళ మృతి చెందిన సంఘటన బాచుపల్లి పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్సై విజయ్ కథనం ప్రకారం. ప్రకాశం జిల్లా అద్దంకికి చెందిన సీతారామమ్మ పది రోజుల క్రితం నిజాంపేట్ రాఘవ రెసిడెన్సీలో ఉంటున్న కుమార్తె ఇంటికి వచ్చింది. ఆదివారం ఉదయం కుమార్తె దివ్యతో కలిసి బాల్కనీలో బట్టలు ఆరవేసేందుకు వెళ్లారు. దండంపై బట్టలు ఆరవేస్తుండగా చీర దగ్గర్లో ఉన్న విద్యుత్ తీగలపై పడటంతో కరెంట్ షాక్ తగిలి అపస్మారక స్థితికి చేరుకుంది. కుటుంబ సభ్యులు ఆమెను స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటికి చేరుకున్న సాయిసుజన్



కుషాయిగూడ: క్రికెట్ మోజుతో ఇళ్లు విడిచి వెళ్లిన సాయిసుజన్ ఆదివారం ఇంటికి చేరుకున్నాడు. 70 రోజుల తరువాత అచూకీ లభ్యం కావడంతో వారి ఇంట్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా సాయిసుజన్ తల్లిదండ్రులు, పోలీసు అధికారులకు, ముంబాయిలో సహకరించిన జగన్‌బాబు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సాయిసుజన్ మాట్లాడుతూ క్రికెట్ అంటే తనకు ప్రాణమని ముంబయిలో మెరుగైన శిక్షణ పొంది క్రికెట్‌లో రాణించాలనే ఉద్దేశ్యంతో ఇంట్లో ఎవరికి చెప్పకుండా ముంబయ్ వెళ్లినట్లు తెలిపారు. సికింద్రాబాద్ వరకు బస్సులో వెళ్లి అక్కడి నుంచి రైలులో ముంబయ్ చేరుకున్నట్లు తెలిపాడు. నేరుగా వాంకడే స్టేడియం వెళ్లిన తనను గమనించిన ఓ వ్యక్తి తనను పలకరించడంతో అతడికి తన వివరాలు చెప్పాన్నాడు. నా వద్ద పని చేస్తే క్రికెట్‌లో శిక్షణ ఇప్పిస్తానని చెప్పడంతో అతడికి చెందిన మినరల్ వాటర్ ప్లాంట్‌లో పని చేస్తూ అక్కడే ఉండేవాడినని, మధ్యాహ్నం వరకు పని చేసి సాయంత్రం వేళల్లో క్రికెట్ కోచింగ్ తీసుకునేవాడినన్నాడు. ఇకపై ఇలాంటి పనులు చేయకుండా చదువు కోవడంతో పాటుగా తల్లిదండ్రుల సహకారంతో ఇక్కడే క్రికెట్‌లో కోచింగ్ తీసుకొని తన లక్ష్యాన్ని సాధిస్తానన్నాడు. సాయిసుజన్ రాకతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆనందంలో మునిగిపోయారు. అతడి చెల్లి రాఖీ కట్టి సంతోషం పంచుకుంది.

అంబేడ్కర్ వర్సిటీలో సెమిస్టర్ విధానం

కాచిగూడ: విజ్ఞానంతో పాటు, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తమ విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేలా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఈ విద్యాసంవత్సరం (2017–18) నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తోందని యూనివర్సిటీ కాచిగూడ స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ వి.ప్రసాద్‌రావు తెలిపారు. నూతన విధానం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఆదివారం కాచిగూడలోని స్టడీ సెంటర్‌లో అకడమిక్ కౌన్సిలర్లకు చాయిస్ బేస్ట్ క్రెడిట్ సిస్టమ్ (సిబిసిఎస్)పై ఆయన వివరించారు. ప్రభుత్వం, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సిబిసిఎస్ విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి డిగ్రీ కోర్సులో చేరే విద్యార్థులు చాయిస్ బేస్ట్ క్రెడిట్ సిస్టం కింద సబ్జెక్టులు ఎంపిక చేసుకోవాలన్నారు. గతానికి భిన్నంగా డిగ్రీ మొదటి సంవత్సరంలోనే బిఎ, బికామ్, బిఎస్సీ సబ్జెక్టులను ఎంచుకోవచ్చునని సూచించారు. డిగ్రీ, పీజీ కోర్సుల్లో ఆడ్మిషన్లు గడువు ఈ నెల 24వ తేదీ వరకు ఉంటుందన్నారు. యూనివర్సిటీలో ఉన్న కోర్సులపై అన్ని వర్గాల్లో అవగాహన కల్పించడంతో పాటు ఎక్కువ మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకునేలా చూడాల్సిన బాధ్యత కౌన్సిలర్లపై ఉదన్నారు. వివరాలకు సెల్: 9849322086 సంప్రదించాలని సూచించారు.

యువర్ అటెన్షన్ ప్లీజ్...

మీ రైలు వెళ్లిపోయింది..



సికింద్రాబాద్ రైల్వేస్టేషన్

సమయం: ఉదయం 9.50 గంటలు

మైకులో ప్రకటన: యువర్ అటెన్షన్ ప్లీజ్... ఫలక్‌నుమా నుంచి లింగంపల్లి వెళ్లవలసిన ఎంఎంటీఎస్ ట్రైన్ మరికొద్ది సేపట్లో పదో నెంబర్ ప్లాట్‌ఫామ్‌పైకి వచ్చును. అంతే... అప్పటి వరకు 6, 7 నెంబర్ ప్లాట్‌ఫామ్‌లపై పడిగాపులు కాస్తున్న ప్రయాణికులంతా పదో నెంబర్‌కు పరుగులు పెట్టారు. సరిగ్గా 9.53 నిమిషాలకు ట్రైన్ వచ్చి ఆగింది. కొద్ది సేపట్లో లింగంపల్లి వైపు బయలుదేరింది. కానీ పరుగుల పోటీలో ట్రైన్ అందుకున్న వాళ్లు కొందరైతే వెనుదిరిగిన వాళ్లు చాలామంది.

- ఎంఎంటీఎస్ రాక, అనౌన్స్‌మెంట్ ఒకేసారి
- ప్రయాణికులను పరుగులు పెట్టిస్తున్న అనౌన్స్‌మెంట్
- 10 నిమిషాలు ముందు ప్రకటించే నిబంధన బేఖాతర్

సాక్షి, సిటీబ్యూరో: ఒక్క సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లోనే కాదు. ఎంఎంటీఎస్ రైళ్లు రాకపోకలు సాగించే ప్రధాన స్టేషన్లు అన్నింటిలోనూ ఇదే పరిస్థితి. రైలు వచ్చే సమయానికి అనౌన్స్‌మెంట్‌కు మధ్య సమన్వయం లేక ప్రయాణికులు ప్లాట్‌ఫామ్‌లపై పరుగులు తీయాల్సి వస్తోంది. ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో సరిగ్గా ట్రైన్ వచ్చే సమయానికే అనౌన్స్‌మెంట్ చేస్తుండటంతో ప్రయాణికులు గందరగోళానికి గురవుతున్నారు. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, బేగంపేట్, లింగంపల్లి తదితర అనౌన్స్‌మెంట్ సదుపాయం ఉన్న స్టేషన్లలో ఈ గందరగోళం నెలకొని ఉంది.

10 నిమిషాలు ముందే ప్రకటించాలి...

వాస్తవానికి ఏ ట్రైన్ అయినా ప్లాట్‌ఫామ్‌కు చేరుకోవడానికి 10 నిమిషాలు ముందే అనౌన్స్‌మెంట్ చేస్తారు. దీంతో ప్రయాణికులు ఎక్కడ ఉన్నా సకాలంలో ప్లాట్‌ఫామ్‌కు చేరుకోవడం సాధ్యమవుతుంది. అలాగే ప్రధాన స్టేషన్‌లలో ఏ ట్రైన్, ఏ సమయానికి, ఏ ప్లాట్‌ఫాంపైకి వస్తుందనే సమాచారాన్ని కూడా ఎల్‌ఈడీ డిస్‌ప్లేబోర్డులపై ప్రదర్శిస్తారు. దూరప్రాంతాలకు వెళ్లే రైళ్లపై ఈ ప్రకటనలు బాగానే అమలవుతున్నా ఎంఎంటీఎస్ రైళ్ల విషయంలో మాత్రం అనౌన్స్‌మెంట్‌కు, ఎల్‌ఈడీ బోర్డుల ప్రదర్శనకు, రైళ్ల రాకకు పొంతన కుదరడం లేదు. ఫలక్‌నుమా– సికింద్రాబాద్–లింగంపల్లి, నాంపల్లి– లింగంపల్లి, ఫలక్‌నుమా–నాంపల్లి, తదితర మార్గాల్లో ప్రతి రోజు 121 సర్వీసులు రాకపోకలు సాగిస్తాయి. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, వివిధ రంగాలకు చెందిన సుమారు 1.50 లక్షల మంది ఎంఎంటీఎస్ రైళ్లలో రాకపోకలు సాగిస్తారు. అలాంటిది లోకల్ రైళ్లపై నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది.

ప్రత్యేక లైన్లు.. ప్లాట్‌ఫామ్‌లు లేవు...

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫామ్‌లన్నీ నిత్యం రద్దీగా ఉంటాయి. ఫలక్‌నుమా నుంచి వచ్చే ఎంఎంటీఎస్ రైళ్ల సమాచారం ఆర్ఆర్‌సీకి చేరినప్పటికీ ఏ ప్లాట్‌ఫామ్‌పై ఆ ట్రైన్ ఆగుతుందో నిర్ధారించేందుకు మరి కొంత సమయం పడుతోంది. ఈ లోగా ట్రైన్ స్టేషన్ సమీపంలోకి రావడం, సరిగ్గా అదే సమయానికి ప్రకటన వెలువడటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. 10 ప్లాట్‌ఫామ్‌లు ఉన్న స్టేషన్‌లో ఎంఎంటీఎస్ కోసం ప్రత్యేకంగా ఒక ప్లాట్‌ఫామ్ లేదు. నాంపల్లి, కాచిగూడలోనూ 5 ప్లాట్‌ఫామ్‌లు ఉన్నా అదే పరిస్థితి. ఎంఎంటీఎస్ ప్రారంభించిన తొలిరోజుల్లోనే వీటికోసం ఒక లైన్ ప్రత్యేకంగా ఉండాలని ప్రతిపాదించారు. 15 ఏళ్లయినా ఆ దిశగా ఒక్క అడుగూ ముందుకు పడలేదు.

ఎల్‌ఈడీ ప్రదర్శన లేదు...

రైళ్ల రాకపోకలపై, సమయపాలనపై ఎప్పటికప్పుడు ప్రయాణికులకు సమాచారాన్ని అందించే ఎల్‌ఈడీ బోర్డులు లేవు. నగరంలోని 26 ఎంఎంటీఎస్ స్టేషన్‌ల మీదుగా రైళ్లు రాకపోకలు సాగిస్తుండగా, ప్రధాన స్టేషన్‌లలో మినహా మిగతా స్టేషన్లలో ఎక్కడా ఈ డిస్‌ప్లే జాడ లేకపోవడం గమనార్హం.

స్థిరమైన ప్లాట్‌ఫామ్‌లు ఉండాలి

సికింద్రాబాద్ వంటి ప్రధాన రైల్వేస్టేషన్లలో కూడా ఎంఎంటీఎస్ కోసం ఒక స్థిరమైన ప్లాట్‌ఫామ్ లేకపోవడం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. చివరి నిమిషంలో చేసే అనౌన్స్‌మెంట్ వల్ల పరుగులు పెట్టాల్సి వస్తోంది. ప్రతి రోజు ఇదో నరకంలా ఉంది. ఆర్ఆర్‌సీకి సమాచారం వచ్చిన వెంటనే రైళ్ల రాకపోకలపై అనౌన్స్‌మెంట్ ఉండాలి. – విజయ్‌రాఘవన్, హైటెక్‌సిటీ

మౌలిక సదుపాయాలు లేవు

చాలా స్టేషన్‌లలో టాయిలెట్లు లేవు. తాగునీటి సదుపాయం లేదు. నిత్యం ప్రయాణికుల రద్దీ ఉండే హైటెక్‌సిటీ, బోరబండ, హఫీజ్‌పేట్, చందానగర్, హఫీజ్‌పేట్ వంటి ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే స్టేషన్‌లలో కూడా కనీస సదుపాయాలు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. – చందు, వారాసిగూడ

పెళ్లైన నాలుగు నెలలకే..

- వివాహిత అనుమానాస్పద మృతి
- ఉరేసుకుందని కుటుంబ సభ్యులకు..
- గుండెపోటుతో చనిపోయిందని అంబులెన్స్ డ్రైవర్‌కు చెప్పిన భర్త



మహేష్, శాంతి పెళ్లి ఫొటో (ఫైల్)

నెల్లూరు సిటీ: బ్యాంకులో ఉద్యోగం.. మంచి వ్యక్తి.. బిడ్డను బాగా చూసుకుంటాడని తల్లిదండ్రులు పెళ్లి చేసి పంపించిన నాలుగు నెలలకే ఆ యువతికి నూరేళ్లు నిండాయి. ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ, హైదరాబాద్‌లో శనివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. భర్త ఆమె మృతదేహాన్ని గుట్టుచప్పుడు కాకుండా అంబులెన్స్‌లో నెల్లూరుకు తరలించాడు. భార్య కుటుంబ సభ్యులకు ఉరేసుకుని చనిపోయిం దని, అంబులెన్స్ డ్రైవర్‌కు గుండెపోటుతో చనిపోయిందని చెప్పడంతో అతనిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. నెల్లూరు అయ్యప్పగుడి సమీపంలోని విక్రమ్‌నగర్‌కు చెందిన బత్తల కృష్ణయ్య, వెంకమ్మ దంపతుల కుమారుడు మహేష్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు. గతంలో వివాహం కాగా భార్యతో విభేదాల కారణంగా విడాకులు తీసుకున్నాడు. బుచ్చిరెడ్డిపాళెం, అనంతనారాయణపురానికి చెందిన వల్లెపు కల్లింగయ్య, గోవిందమ్మ దంపతుల కుమార్తె శాంతి(25)ని రెండో వివాహం చేసుకున్నాడు. శాంతి తల్లిదండ్రులు ఇద్దరు పక్షవాతంతో మంచానికి పరిమితమవడంతో ఆమె అన్న బీమరాజు చెల్లెలి వివాహం చేశాడు.

రోజూ నరకమే..

మహేష్ హైదరాబాద్ చింతల్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కాపురం పెట్టాడు. కొద్ది రోజులకే భార్యను మానసికంగా హింసించడం మొదలుపెట్టాడు. కనీసం తిండి కూడా పెట్టకపోవడంతో అపార్ట్‌మెంట్ వాసులు ఆమెకు తిండి పెట్టేవారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెబితే ఇంట్లో నుంచి తరిమేస్తానని బెదిరించడంతో నాలుగు నెలల పాటు నరకయాతన అనుభవించిందని మృతురాలి కుటుంబసభ్యులు తెలిపారు.

గుట్టుచప్పుడు కాకుండా మృతదేహం తరలింపు

మహేష్ శనివారం శాంతి కుటుంబసభ్యులకు ఫోన్ చేసి, శాంతి ఇంట్లో ఉరేసుకుని చనిపోయిందని చెప్పాడు. దీంతో వారు హైదరాబాద్ వెళ్లేందుకు సిద్ధమవుతుండగానే తానే మృతదేహాన్ని తీసుకువస్తున్నట్లు తెలిపాడు. ఇదిలా ఉండగా అంబులెన్స్ డ్రైవర్‌కు గుండెపోటుతో చనిపోయిందని చెప్పి గుట్టుచప్పుడు కాకుం డా ఆదివారం అర్ధరాత్రి 2 గంటల సమ యంలో విక్రమ్‌నగర్‌లోని తన ఇంటికి భార్య మృతదేహాన్ని తీసుకువచ్చాడు. శాంతి మృతదేహంపై రక్తపు మరకలు ఉండడంతో కుటుంబ సభ్యులు, బంధువులకు అనుమానం కలిగింది. పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతుండగా అతడు అక్కడినుంచి జారుకున్నాడు. దీంతో కోపోద్రిక్తులైన శాంతి కుటుంబ సభ్యులు మహేష్ ఇంటిపై దాడి చేశారు. తమ బిడ్డను చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నాడని ఐదో నగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు. కేసును హైదరాబాద్‌కు బదిలీ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆ బిడ్డ... ఆ దంపతులకు పుట్టిందే!

డీఎన్‌ఏ టెస్టుతో నిర్ధారణ

సాక్షి, సిటీబ్యూరో: పేట్లబురుజు ఆస్పత్రిలో ఇటీవల జన్మించిన సరోగసీ శిశువు కేసు ఎట్టకేలకు ఓ కొలిక్కి వచ్చింది. సదరు పసికందు సరోగసీ ద్వారా జన్మించింది కాదని స్పష్టమైంది. ఆ బిడ్డ బాధితురాలు సుధారాణి అలియాస్ వెంకటమ్మ దంపతులకు జన్మించిన బిడ్డగా నిర్ధారణైంది. మహబూబ్‌నగర్‌కు చెందిన లక్ష్మణ్ భార్య వెంకటమ్మ గర్భం దాల్చింది. నొప్పులు రావడంతో ప్రసవం కోసం ఆమెను భర్త లక్ష్మణ్ పేట్లబురుజు ప్రసూతి ఆస్పత్రిలో చేర్పించారు. కేస్ షీట్‌లో పేరు నమోదు చేసే సమయంలో భర్త ఒక పేరు..భార్య మరో పేరు చెప్పడంతో అనుమానం వచ్చిన వైద్యులు ఆరా తీశారు. దీంతో తన కడుపులో ఉన్నది సరోగసీ బిడ్డ అని, కడుపులో పెరుగుతున్నది ఆడబిడ్డ అని తెలిసి సరోగసీకి కారణమైన గుంటూరు దంపతులు ముఖం చాటేశారని తెలిపింది. దీంతో వైద్యులు జిల్లా వైద్యాధికారిణి పద్మజ సహా చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా వైద్యాధికారులు రంగంలోకి దిగి బాధిత దంపతుల నుంచే కాకుండా గుంటూరు దంపతుల నుంచి నమూనాలు సేకరించి డీఎన్ఏ పరీక్షకు పంపారు. బిడ్డ బాధితురాలు వెంకటమ్మ దంపతుల జన్యువుతో పోలికలు ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. సరోగసీ కేసులో విచారణ కొనసాగుతోందని, సాక్ష్యాధారాలను పరిశీలించిన అనంతరం చట్టపరిధిలో తగిన చర్యలు తీసుకుంటామని చార్మినార్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

హైదరాబాద్ | సోమవారం | ఆగస్టు | 21 | 2017
సాక్షి

ఉత్సాహ తరన్‌గం..

ఎయిర్‌టెల్ మారథాన్ సక్సెస్

16వేల మంది హాజరు

భాగ్యనగరం పరుగుపెట్టింది. ఉత్సాహ తరన్‌గం ఉరకలేసింది. ఆనందం ఉప్పొంగింది. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అనే నినాదంతో హైదరాబాద్ మార్మోగింది. వెరసి ఎయిర్‌టెల్ మారథాన్ 2017 విజయవంతమైంది. మూడు విభాగాల్లో సాగిన ఈ పరుగులో వేలాదిమంది ఔత్సాహికులు వయోబేధం లేకుండా పాల్గొన్నారు.

– సాక్షి, సిటీబ్యూరో, గచ్చిబౌలి, రాయదుర్గం


నెక్లెస్ రోడ్డులో జనతరన్‌గం




గచ్చిబౌలి స్టేడియంలో పరుగువీరుల ఉత్సాహం


నెక్లెస్ రోడ్డులో ఫుల్ మారథాన్‌ను ప్రారంభిస్తున్న నగర కొత్వాల్ మహేందర్ రెడ్డి




సీనియర్ సిటిజెన్




వందేమాతరం


రన్నర్స్‌తో సాక్షి ఐటీ ప్రెసిడెంట్ దివ్యారెడ్డి


నృత్యోత్సాహం


సేవాదళం


నేనుసైతం


హైటెక్స్‌లో..


విదేశీయులు


దిల్‌రాజు


కళారూపం

విజేతల మనోగతం...

హ్యాట్రిక్ సాధించా..



మాది మహారాష్ట్ర. ఫుల్ మారథాన్‌లో విజయం సాధించా. చాలా ఆనందంగా ఉంది. నాన్న విశ్రాంత ఫోర్త్ క్లాస్ ఉద్యోగి. 2015,16,17 సంవత్సరాల్లో ముంబై మారథాన్‌లో కూడా పాల్గొన్నా. హ్యాట్రిక్ విజయం సాధించా. పేద కుటుంబం నుంచి వచ్చి పరుగులో రాణిస్తున్నా. స్పాన్సర్ల సహకారం కావాలి. – జ్యోతి గవాటే, ఫుల్ మారథాన్ విజేత (మహిళా విభాగం)

మొదటి స్థానమే నా లక్ష్యం



మాది ఉత్తరప్రదేశ్. 2013లో తొలిసారి పాల్గొన్నా. మళ్లీ ఇప్పుడు పాల్గొన్నా. రెండో స్థానం సాధించా. చాలా ఆనందంగా ఉంది. ఓ వైపు చదువుకుంటూ మరోవైపు పరుగులో రాణిస్తున్నా. వచ్చే ఏడాది మారథాన్‌లో పాల్గొని తొలిస్థానం సాధిస్తా. ఇలాంటి మారథాన్‌లు ప్రతి నగరంలో నిర్వహించాలి. – జ్యోతి సింగ్, ద్వితీయస్థానం, ఫుల్‌మారథాన్(మహిళా విభాగం)

పరుగే నా 'ఆరాధన'



మాది అలహాబాద్. బీఏ చదువుతున్నా. చిన్నప్పటి నుంచి పరుగంటే చాలా ఇష్టం. మారథాన్‌లో తృతీయ స్థానం సాధించా. అప్పుడప్పుడూ ఇలాంటి ఈవెంట్స్‌కు హాజరవుతుంటా. పరుగుల రాణి పీటీఉషా అంటే ఇష్టం. ఎప్పటికైనా ఆమెలా పేరుతెచ్చుకోవాలన్నదే నా ధ్యేయం. – ఆరాధనా పూల్‌చంద్, తృతీయస్థానం, ఫుల్‌మారథాన్ (మహిళా విభాగం)

ఏడేళ్లు పట్టింది



నేను సైనికుడిని. ప్రస్తుతం గోల్కొండ సైనిక విభాగంలో పనిచేస్తున్నా. ఏడేళ్లుగా ప్రతి ఏడాది మారథాన్‌లో పాల్గొంటున్నా. ఈ ఏడాది హాఫ్ మారథాన్‌లో తొలిస్థానం సాధించా. ఆనందంగా ఉంది. – నమ్రూ యాదవ్, విజేత, హాఫ్‌మారథాన్ (పురుషుల విభాగం)

పరుగంటే ప్రాణం



నేను జవాన్‌ని. పరుగంటే నాకు ప్రాణం. సరదాలన్నిటినీ త్యాగం చేసి సమయాన్ని పరుగుకోసం కేటాయిస్తున్నా. హాఫ్‌మారథాన్‌లో రెండోస్థానం సాధించా. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధిస్తా. – శంకర్‌లాల్ స్వామి, ద్వితీయ స్థానం, హాఫ్‌మారథాన్ (పురుషుల విభాగం)

తొలి విజయం




మారథాన్‌లో తొలిసారిగా పాల్గొన్నా. హాఫ్‌మారథాన్‌లో మూడోస్థానం సాధించా. చాలా ఆనందంగా ఉంది. ఇదే నా తొలివిజయం. పరుగుపై దృష్టి సారిస్తా. – టి.కె.అనూప్, తృతీయస్థానం, హాఫ్‌మారథాన్(పురుషుల విభాగం)

లెక్కించండి.. రంగులు వేయండి


ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి



నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు



మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



ఉప రాష్ట్రపతి రాక నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

- బేగంపేట విమానాశ్రయం-రాజ్‌భవన్ మధ్య
- నేడు, రేపు వేర్వేరు సమయాల్లో అమలు

సాక్షి, సిటీబ్యూరో: ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు నగరానికి రానున్న సందర్భంగా ఈయన రాకపోకల నేపథ్యంలో సోమ-మంగళవారాల్లో బేగంపేట విమానాశ్రయం-రాజ్‌భవన్ మధ్య ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ కమిషనర్ మహేందర్‌రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. వాహనచోదకులు వీటిని దృష్టిలో పెట్టుకుని తమకు సహకరించాలని కోరారు. సోమవారం ఉదయం 10.45-11.30 గంటల మధ్య, మంగళవారం ఉదయం 7.15-8 గంటల మధ్య బేగంపేట విమానాశ్రయం, పీఎన్‌టీ జంక్షన్, శ్యామ్‌లాల్ బిల్డింగ్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగంపేట ఫ్లైఓవర్, గ్రీన్‌ల్యాండ్స్ చౌరస్తా, మొనప్ప ఐలాండ్, నెక్లెస్‌రోడ్ ఎంఎంటీఎస్, రాజ్‌భవన్ రైల్వేగేట్, వీవీ స్టాట్యూ మధ్య ట్రాఫిక్ మళ్లింపులు/ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి.

జీఎస్‌టీతో తీరని నష్టం



సమావేశంలో మాట్లాడుతున్న రైల్వే కాంట్రాక్టర్లు

అడ్డగుట్ట: రైల్వే కాంట్రాక్టు పనుల్లో భాగంగా జులై1కి ముందుకు ఖరారైన టెండర్లకు జీఎస్‌టీ పన్ను విధానాన్ని అమలు చేయరాదని దక్షిణ మధ్య రైల్వే జోనల్ కాంట్రాక్టర్లు అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని రైల్వే కాంట్రాక్టర్ల కార్యాలయంలో ఇండియన్ రైల్వే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్‌టీ పన్నుతో రైల్వే కాంట్రాక్టర్లు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. జులై 1కి ముందు కేటాయించిన టెండర్లకు కూడా పన్నులు విధించడం దారుణమన్నారు. దాని తమపై రూ. 520 కోట్ల భారం పడుతుందని తెలిపారు. జులై 1కి ముందు కేటాయించిన టెండర్లకు పాత పద్ధతిలోనే పన్ను విధించాలని కోరారు. ఈ విషయమై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అరుణ్‌జైట్లీ, సురేష్ ప్రభు, జీఎస్‌టీ కౌన్సిల్‌లలో వినతిపత్రాలు సమర్పించామన్నారు. అయితే వారు స్పందించనందున ఆదివారం నుంచి టూల్ డౌన్(పనులు నిలిపివేయడం)ను చేపట్టినట్లు తెలిపారు. భారత రైల్వేలోని అన్ని విభాగాల కాంట్రాక్టర్లు విధులు బహిష్కరించి ఆందోళనలో పాల్గొంటున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించే వరకు వెనక్కి తగ్గేది లేదని హెచ్చరించారు. సమావేశంలో అఫ్సర్ రియాజ్, సురేందర్‌రావు, రాధాకృష్ణ, నాగేశ్వర్‌రావు, పీ.వి.జీ.ఎన్. రెడ్డి, చెన్నారెడ్డి, రామకృష్ణ, సురేష్, వాసు, వెంకటేశ్వర్లు, చిట్టి వీరయ్య, ఆంజనేయులు, ఎల్.ఎన్. రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వెతలు తీరేనా...!

- జిల్లా స్థాయి అధికారుల గైర్హాజరు
- ప్రజా సమస్యల పరిష్కారం అంతంతే..
- అమలు కాని ఆదేశాలు
- కొత్త కలెక్టర్‌పైనే పేదల ఆశలు


జిల్లా కలెక్టర్ యోగితా రాణా


మీకోసం కార్యక్రమంలో నిరీక్షిస్తున్న ప్రజలు

సాక్షి, సిటీ బ్యూరో : గత రెండేళ్లుగా మొక్కుబడిగా మారిన హైదరాబాద్ జిల్లా 'ప్రజావాణి (మీకోసం)' కార్యక్రమాన్ని నూతన కలెక్టర్ డాక్టర్ గాడిలో పెడుతుందా.? జిల్లా స్థాయి అధికారుల్లో మార్పు వస్తుందా..? ప్రజా ఫిర్యాదులు, సమస్యలకు పరిష్కారం లభిస్తుందా..? ఆదేశాలు అమలవుతాయా.? అని జిల్లా ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లా పాలన యంత్రాంగం ప్రజావాణి కార్యక్రమంపై పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో తూతూ మంత్రంగా మారింది. దీనికితోడు సాక్షాత్తు పాలనాధీశుడు సైతం కార్యక్రమాన్ని పెద్దగా పట్టించుకోకపోవడం, జిల్లా స్థాయి అధికారుల గైర్హాజరు, నిర్లక్ష్యం కారణంగా మొక్కుబడి తంతుగా మారింది. దీంతో ప్రజా సమస్యలు పరిష్కారం కాదు కదా.. అసలు వినేవారు కూడా కరువయ్యారు. దీంతో చివరకు కార్యక్రమానికి సైతం సమయపాలన లేకుండా పోవడంతో అర్జీదారుల పడిగాపులు కాయాల్సి వచ్చేది. ఈ నేపథ్యంలో ప్రజావాణిపై నమ్మకం సడలి క్రమంగా అర్జీదారుల సంఖ్య తగ్గుముఖం పడుతూ వచ్చింది.

ఆదేశాలూ అంతంతే..

ప్రజావాణిలో ప్రజా సమస్యల పరిష్కారం దేవుడెరుగు.. కనీసం ఉన్నతాధికారుల ఆదేశాలు అంతంత మాత్రంగా మారాయి.. జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రశాంతి ప్రజావాణిలో పదే పదే జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని, అర్జీలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు వ్యక్తిగత శ్రద్ధ కనబర్చాలని ఆదేశిస్తూ వచ్చినా ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి నివేదిక అందజేయాలని, పరిష్కరించిన సమస్యల వివరాలను శాఖల వారిగా తమ లాగిన్ ఐడీతో మీ కోసం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని చేసిన సూచనలు సైతం అమలుకు నోచుకోలేదు. మరోవైపు పాలన యంత్రాంగం వద్ద కనీసం జనవరి నుంచి ఇప్పటి వరకు ఎన్ని అర్జీలు వచ్చాయి. ఎన్ని ఎరిష్కారమయ్యాయి. ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయన్న వివరాలు అందుబాటులో లేకపోవడం విస్మయానికి గురిచేస్తోంది.

మెమోలు తప్పవా..

ప్రజావాణి పై యోగితా రాణా ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు ఆమె పనిచేసిన ప్రతిజిల్లాలోనూ ప్రజావాణికి గైర్హాజరయ్యే అధికారులుకు మెమోలు జారీ చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రజా ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో ఆప్‌డేట్, ప్రతివారం వాటి పురోగతిపై సమీక్ష నిర్వహించే అలవాటు ఉండటంతో జిల్లా స్థాయి అధికారుల్లో గుబులు పట్టుకుంది. ఇప్పటి వరకు అడిందే ఆట పాడింది పాటగా సాగుతూ వచ్చిన అధికారులకు చెమటలు పడుతున్నాయి. కింది స్థాయి సిబ్బందిని పంపించడం, ఆదేశాలు పట్టించుకోకపోవడం పరిపాటిగా తయారైంది. కొత్త కలెక్టర్ పాలన పగ్గాలు చేపట్టడంతో ప్రజావాణి గాడిలో పడి అధికారుల్లో మార్పు వస్తుందనే ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

పద్యాన్ని ప్రేమించే కవి ముదిగొండ


పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న జెవిఎస్‌ఎన్ మూర్తి, ఎంవీఆర్ శాస్త్రి తదితరులు

సుల్తాన్‌బజార్: పద్యాన్ని ప్రేమించే కవి ముదిగొండ శివప్రసాద్ అని విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ జెవిఎస్ఎన్ మూర్తి అన్నారు. డిఎవిఎల్ఎన్ మూర్తి స్మారక సమితి ఆధ్వర్యంలో ఆదివారం సుల్తాన్‌బజార్‌లోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో శ్రీ డిఎవిఎల్ఎన్ స్మారక పురస్కారాన్ని డాక్టర్ ముదిగొండ శివప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జెవిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ... ముదిగొండ శివప్రసాద్ వేద విజ్ఞాన ఖని, పద్యాన్ని అవపోసన పట్టిన కవిగా కొనియడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పద్యాల పోటీల్లో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఆచార్య కాశిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంవిఆర్ శాస్త్రి, డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, ఆచార్య దుగ్గిరాల విశ్వేశ్వరం, ఎం. దత్తాత్రేయ శర్మ, సదాన నర్సింహ్మాచార్య, డి. వాసుదేవరావు, సూర్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బల్కంపేట ఎల్లమ్మ సన్నిధిలో బొంతు రామ్మోహన్


అమ్మవారిని దర్శించుకున్న నగర మేయర్ బొంతు రామ్మోహన్

అమీర్‌పేట: నగర మేయర్ బొంతు రామ్మోహన్ బల్కంపేట ఎల్లమ్మను దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం సతీమణితో కలిసి ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు, పాలక మండలి సభ్యులు సాదరంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం సన్మానించి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పాల క మండలి సభ్యులు బి.ఆర్.నారాయణరాజు నాయకులు బాల్‌రెడ్డి, హన్మంత్‌రావు,ఆదిత్యగౌడ్, భరత్ యాదవ్ పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయండి


మాట్లాడుతున్న కాంతారావు

మల్కాజిగిరి: పార్టీని బలోపేతం చేయడంలో బీజెవైఎం కీలక పాత్ర పోషించాలని మల్కాజిగిరి-మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కాంతారావు అన్నారు. శనివారం విష్ణుపురికాలనీ లోని అష్టభుజాదేవి ఆలయంలో బీజెవైఎం వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్నారు. పార్టీకి యువత వెన్నముక లాంటిదని, యువకులను పార్టీలో చేర్పించాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.కె.శ్రీనివాస్, శ్రీనివాస్, రవియాదవ్, బి.ప్రకాష్ ,చందు, సూరజ్‌సింగ్, భరత్‌యాదవ్, ఆనంద్‌గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి


సమావేశంలో పాల్గొన్న ఎస్ఎన్‌వో అసోసియేషన్ నేతలు

కవాడిగూడ: నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ (ఎన్ఆర్‌హెచ్‌ఎం)లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనాలు ఆమలుచేయాలని తెలంగాణ ఆయుష్ కాంట్రాక్ట్ ఎస్ఎన్‌వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. అదివారం ఇందిరాపార్కులో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆయుష్ ఉద్యోగులకు జీవో నెం. 14 ప్రకారం వేతనాలు పెంచాలని, ఫిబ్రవరి 2016 నుంచి రావాల్సిన ఏరియర్స్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరారు. అలోపతిక్ కాంట్రాక్టు ఉద్యోగస్తుల తరహాలో ఆయుష్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలని కాంట్రాక్ట్ సర్వీస్‌కు వెయిటేజీ ఇస్తూ పర్మినెంట్ చేయాలని కోరారు. ఆయుష్ ఎన్ఆర్‌హెచ్‌ఎం పరిపాలన విభాగాన్ని పాత పద్ధతిలోకి తీసుకరావాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. నూతన జిల్లాల ఏర్పాటు సమయంలో అన్ని శాఖలను విభజించిన అధికారులు ఆయుష్‌లో మార్పులు చేపట్టకపోవడం దారుణమన్నారు.ఆయుష్‌ను విభజించి ,31 మందిని చీఫ్ మెడికల్ ఆఫీసర్లుగా నియమించి బాధ్యతలు అప్పటించాలన్నారు. కార్యక్ర మంలో సంఘం ప్రధాన కార్యదర్శి కె.భోజన్న,ఉపాధ్యక్షులు వెంకన్న, సహయకార్యదర్శి శ్రీధర్, లక్ష్మణ్, శంకర్, నర్సయ్య, రాజమౌళి, ప్రవీణ్, జహీద్, పద్మ, జ్యోత్స్న, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

అక్షరం ఒక ఆయుధం


రంగస్వామి రచనలను ఆవిష్కరిస్తున్న జస్టిస్ రామలింగేశ్వర్‌రావు తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: అక్షరం ఒక ఆయుధమని సమాజాన్ని ప్రభావితం చేసే శక్తి అక్షరానికి ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామలింగేశ్వర్ రావు అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నవ్యసాహితి సమితి ఆధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్త, కవి చక్రవర్తి రంగస్వామి శతజయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగస్వామి రచనలను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ రామలింగేశ్వర్‌రావు మాట్లాడుతూ సాహిత్యం మానవీయ విలువలను పెంపొందిస్తుందని, ప్రతి ఒక్కరు ఆదరించి ప్రోత్సహించాలన్నారు. చక్రవర్తి రంగస్వామి ప్రముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. యువభారతి సంపాదకులు సుధామ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులు శీలా వీర్రాజు, చంద్ర, బత్తుల బాపూజీ, రచయితలు డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు, వేదగిరి రాంబాబు, ప్రముఖ కవి ఆచార్య ఫణీంద్ర, సాహితీవేత్తలు మంగళగిరి ప్రమీలదేవి, పరిగి మదన్‌మోహన్, నవ్యసాహితి సమితి అధ్యక్షులు హేమరాజు విజయ్ కుమార్, సమన్వయ కర్త చక్రవర్తి సుందరశ్యాం తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



మేడ్చల్‌లో రాజీవ్‌గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



దేవరయాంజాల్‌లో..



దమ్మాయిగూడా గ్రామంలో....

మేడ్చల్/శామీర్‌పేట్/కీసర/ఘట్‌కేసర్ టౌన్/జవహర్‌నగర్: జోన్ పరిధిలో భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఘట్‌కేసర్ పట్టణంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల మహేశ్‌గౌడ్ స్థానిక కమ్యూనిటీ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జవహర్‌నగర్ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్, కీసర మండల అధ్యక్షుడు మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మేడ్చల్ మండల అధ్యక్షుడు వరదారెడ్డి, యూత్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం



మౌనిక(ఫైల్)

జవహర్‌నగర్: ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్‌లోని రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన సూరంపల్లి మౌనిక(22) ఈనెల 17న ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించ లేదు. దీంతో వారు ఆదివారం జవహర్‌నగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామంలో 40వేల మొక్కలు నాటుతాం



నాటిన మొక్కకు నీళ్లు పోస్తున్న సర్పంచ్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర: నాగారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన హరితహారంలో సర్పంచ్ కౌకుట్ల చంద్రారెడ్డి వివిధ కాలనీల్లో మొక్కలు నాటారు. గ్రామంలో ఇప్పటి వరకు 32 వేల మొక్కలను నాటడంతోపాటు, వాటికి ట్రీగార్డుల ఏర్పాటు చేశామన్నారు. హరితహారం పథకంలో నాగారం గ్రామాన్ని జిల్లాలోనే నంబర్ వన్‌గా ఉంచేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బిజ్జశ్రీనివాస్, గ్రామ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, నేతలు దివ్యాదయాకర్, నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శభాష్ మహేశ

హరితహారంపై ప్రచారం చేస్తున్న దివ్యాంగుడు మహేశ్

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ఇంటర్ స్కూల్ క్రికెట్ లీగ్‌లో భవన్స్ హైస్కూల్ ఆటగాడు మొహమ్మద్ ఆకిబ్ (137, 3/18) ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. మొదట బ్యాటింగ్‌లో సెంచరీతో చెలరేగిన ఆకిబ్, తర్వాత బౌలింగ్‌లోనూ విజృంభించాడు. దీంతో మోజెస్ హైస్కూల్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భవన్స్ హైస్కూల్ జట్టు 173 పరుగుల తేడాతో ఘనవిజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌కు దిగిన భవన్స్ హైస్కూల్ 45 ఓవర్లలో 8 వికెట్లకు 283 పరుగులు సాధించింది. ఆకిబ్ (128 బంతుల్లో 137; 11 ఫోర్లు, 2 సిక్సర్లు) సెంచరీతో కదం తొక్కాడు. కార్తికేయన్ (34) రాణించాడు. అనంతరం 284 పరుగుల లక్ష్యఛేదనకు బరిలోకి దిగిన మోజెస్ హైస్కూల్ 45 ఓవర్లలో 9 వికెట్లకు 110 పరుగులు మాత్రమే చేసి ఓడిపోయింది. ఎం. కౌశిక్ (23 నాటౌట్) మినహా ఏ ఒక్కరూ రాణించలేకపోయారు. భవన్స్ బౌలర్లలో అకీబ్ 3, అమన్ మిశ్రా, అనంత్ చెరో 2 వికెట్లు పడగొట్టారు.

ఇతర మ్యాచ్‌ల వివరాలు

- చిరెక్ పబ్లిక్ స్కూల్: 125 (కార్తీక్ గుప్తా 44, సమర్థ్ 48; ఎస్. నిఖిల్ 5/24, కె. సాహిల్ 3/19), కాల్ పబ్లిక్ స్కూల్: 126 (సాత్విక్ 38 నాటౌట్, గౌరంగ్ 77 నాటౌట్).
- బాయ్స్‌టౌన్: 118 (మొహమ్మద్ జైబ్ 42; శశి కుమార్ 3/29, ఎస్. ఈశ్వర్ 3/7), సెయింట్ ప్యాట్రిక్స్ హైస్కూల్: 90 (మొహమ్మద్ జైబ్ 3/10, మొహమ్మద్ ఫరీస్ షరీఫ్ 2/19, అజయ్ 2/20).
- వెస్లీ జూనియర్ కాలేజ్: 125 (హరిసింగ్ 44; ఫైజాన్ 5/30), సీడీఆర్ జూనియర్ కాలేజ్: 127/7 (ఆర్య 4/12).
- హెచ్‌పీఎస్: 92 (28.3 ఓవర్లలో), భవన్స్ ఎస్ఏ: 93/9 (28.1 ఓవర్లలో).
- జాన్సన్ గ్రామర్ స్కూల్: 121 (కుషాల్ దేశాయ్ 4/13), లయోలా జూనియర్ కాలేజ్: 124/2 (అభిషేక్ లింగం 77 నాటౌట్).
- సుల్తాన్ ఉలూమ్: 72 (గోవింద్ 5/26), డాన్‌బాస్కో హైస్కూల్: 74/2 (17.4 ఓవర్లలో).
- సెయింట్ జోసెఫ్ హైస్కూల్: 94 (సాకేత్ 4/23), నీలకంఠ విద్యాపీఠ్: 97/3 (17.2 ఓవర్లలో).
- గౌతమ్ మోడల్ స్కూల్: 165 (అజీజుద్దీన్ 48; అయాన్ 3/20), మెరిడియన్ హైస్కూల్: 71 (హర్ష్ సంకల్ప 3/12).
- హైదరాబాద్ వాండరర్స్: 179(ఒబేద్ 43; హర్షిత్ 3/34, శ్రీకాంత్ 3/28), లక్కీ ఎలెవన్: 181(ధీరజ్ 84 నాటౌట్).

మరో బ్యాడ్మింటన్ అకాడమీ ప్రారంభం

దుండిగల్: నగరంలో వేగంగా అభివృద్ధి చెందుతోన్న బ్యాడ్మింటన్ క్రీడలో రాణించాలనుకునే వారి కోసం మరో అకాడమీ అందుబాటులోకి వచ్చింది. దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో బ్యాడ్మింటన్ అకాడమీని నెలకొల్పారు. ఇందులో భాగంగా ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ భాస్కర్‌బాబుతో కళాశాల యాజమాన్యం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ కోచ్‌గా భాస్కర్‌బాబు జాతీయ, రాష్ట్ర స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దారన్నారు.

ఫైనల్లో మజర్ అలీ, విఘ్నేశ్

సాక్షి, హైదరాబాద్: జీహెచ్ఎంసీ బ్యాడ్మింటన్ టోర్నీలో మజర్ అలీ, విఘ్నేశ్ ఫైనల్‌కు చేరుకున్నారు. పురుషుల సింగిల్స్ సెమీఫైనల్ మ్యాచ్‌ల్లో మజర్ అలీ 21–11, 21–11తో ఇషాన్ నరీన్‌పై గెలుపొందగా, విఘ్నేశ్ 21–13, 21–14తో లలిత్ శ్రీకృష్ణను ఓడించాడు. మరోవైపు 50 ఏళ్లు పైబడిన పురుషుల డబుల్స్‌లో జీహెచ్ఎంసీ కమిషనర్ బి. జనార్దన్‌రెడ్డి–గాంధీ ద్వయం 15–10, 15–11తో ప్రభాకర్– అమర్ జంటపై గెలుపొందగా, అశోక్–హేము జంట 15–11, 15–9తో బీవీ రావు జోడీపై నెగ్గింది.

విజేత నాసర్ స్కూల్



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ, ఏపీ రీజియన్ ఐసీఎస్ఈ, ఐఎస్‌సీ స్కూల్స్ స్పోర్ట్స్ మీట్ ఫుట్‌బాల్ ఈవెంట్‌లో నాసర్ స్కూల్ జట్టు విజేతగా నిలిచింది. గచ్చిబౌలిలో ఆదివారం జరిగిన జూనియర్ బాలుర ఫైనల్లో నాసర్ స్కూల్ 3–0తో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పీఎస్) బేగంపేట్ జట్టుపై ఘనవిజయం సాధించింది. విజేత జట్టు తరపున ఐజాక్ 2, తాహా ఒక గోల్ సాధించాడు.

చాంప్స్ రంగారెడ్డి, కరీంనగర్



హుడా కాంప్లెక్స్: తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లా ఖో–ఖో చాంపియన్‌షిప్‌లో పురుషుల విభాగంలో రంగారెడ్డి, మహిళల విభాగంలో కరీంనగర్ జిల్లా జట్లు విజేతగా నిలిచాయి. సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన ఈ టోర్నీలో పురుషుల ఫైనల్లో రంగారెడ్డి జట్టు 12–10తో వరంగల్‌పై గెలుపొంది టైటిల్‌ను కైవసం చేసుకుంది. కరీంనగర్ జట్టుకు మూడో స్థానం దక్కింది. మహిళల విభాగం ఫైనల్లో కరీంనగర్ 8–5తో హైదరాబాద్‌పై గెలిచి విజేతగా అవతరించింది. రంగారెడ్డి జట్టు మూడో స్థానంలో నిలిచింది. 'శాట్స్' చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

భవిష్యం



మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ తీరం, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్తాన్, తూర్పు, మధ్య భారతంలోని మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు కురవచ్చు.

హైదరాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

25.7°/21.9°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

సమాచారం

నేడు లక్ష బిల్వార్చన

ఖైరతాబాద్: శ్రావణ బహుళ అమావాస్య సందర్భంగా సోమవారం సాయంత్రం 5 గంటలకు లక్డీకాపూల్‌లోని వాసవి సేవా కేంద్రంలో లక్ష బిల్వార్చన నిర్వహిస్తున్నట్లు సేవాకేంద్రం అధ్యక్షుడు చీకట్‌మర్ల అశోక్‌కుమార్ తెలిపారు. ఈ పూజల్లో పాల్గొనే పురుషులు పంచె, మహిళలు పట్టుచీర ధరించి రావాలన్నారు.

బంజార తేజ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ



అమీర్‌పేట: బంజార తేజ్‌మేళాను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. ఈనెల 29న రవీంద్రభారతిలో నిర్వహించే తేజ్‌మేళా వాల్‌పోస్టర్‌ను ఆదివారం అమీర్‌పేట డివిజన్ బాపూనగర్‌కు చెందిన గిరిజనులు మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో అమీర్‌పేట కార్పొరేటర్ శేషుకుమారి, ఎం.లలితాచౌహన్, హరిసింగ్‌జాదవ్, వంశీ, గోపీలాల్‌చౌహన్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాష, సంస్కృతులను పరిరక్షించాలి



పురస్కారాలు అందుకున్న వారితో జస్టిస్ నారాయణ

చిక్కడపల్లి: తెలుగు భాష, సంస్కృతి ఎంతో విశిష్టమైందని, దీని పరిరక్షణకు అందరూ కృషి చేయాలని మహదాయి కమిషన్ సభ్యుడు, జస్టిస్ పీఎస్ నారాయణ అన్నారు. శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో 70వ స్వాతంత్ర్య దినోత్సవ సభ న్యూఢిల్లీలో ఇటీవల జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పీఎస్ నారాయణ శాంతి భారత్, సేవా భారత్ పురస్కారాలను ప్రధానం చేశారు. సినీ దర్శకుడు లక్ష్మణరేఖ గోపాలకృష్ణ, కాచం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్తా, విద్యావేత్త డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, నేహెమ్యా ఫౌండేషన్ అధ్యక్షుడు లంకెపల్లి శ్రీనివాస్, అల్వాల్ ఆర్యసమాజ్ అధ్యక్షుడు వేదవ్రత్ శాంతి భారతి పురస్కారాలు అందుకున్నారు. ప్రఖ్యాత నర్తకులు రాంపసమర్తి విఠల్, డాక్టర్ భారతీ విఠల్‌లు జీవన సాఫల్య పురస్కారం అందుకున్నారు. తోట సత్యనారాయణ, టీటీ రాధాకృష్ణారావు, బాలరాజు, తోట సుధారాణి, ఎన్.వెంకటేశ్వర్లు సేవాభారత్ పురస్కారాలు అందుకున్నారు. సంస్థ కార్యదర్శి జి.కృష్ణ, వ్యాఖ్యాత మదన్‌గుప్తా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజాకళాకారుడు బోనాల ప్రకాశ్‌కు డాక్టరేట్



వివేక్‌నగర్: ప్రజాకళాకారుడు బోనాల ప్రకాశ్‌కు తెలుగు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. పేద కుటుంబంలో జన్మించిన ప్రకాశ్‌కు చదువుపై మక్కువ ఎక్కువ. తనకున్న పరిజ్ఞానంతో జానపద కళలు ప్రదర్శిస్తూనే చదువును కొనసాగించారు. సారా నిషేధం, కుటుంబ నియంత్రణ వంటి ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారంలో పాల్గొని పాటలు పాడేవారు. రేడియో, దూరదర్శన్‌లలో గ్రామ దర్శిని కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో 'ప్రసార సాధనాలుగా జానపద గేయాలు, ఒక పరిశీలన 'అనే అంశంపై బోనాల ప్రకాశ్ పరిశోధన చేసిన పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు.

సినీ కార్మికులకు నేత్ర వైద్య శిబిరం

బంజారాహిల్స్: ఫిలింనగర్‌లోని ఫిలించాంబర్‌లో సినీ కార్మికుల కోసం ఆదివారం మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, వాకర్స్ ఇంటర్నేషనల్, తెలుగు మూవీ డబ్బింగ్ ఆర్టిస్ట్ యూనియన్, కొమర ఫౌండేషన్, మనం సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని సినీ హీరో గోపీచంద్ ప్రారంభించారు. సినీ పరిశ్రమలోని 24 విభాగాల కార్మికులు, వారి కుటుంబ సభ్యుల కోసం నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తి నిస్తాయన్నారు. మా అధ్యక్షుడు శివాజీరాజా, డబ్బింగ్ ఆర్టిస్ట్ యూనియన్ అధ్యక్షుడు పప్పు, ఉపాధ్యక్షురాలు పి.చంద్రిక, కోశాధికారి దామోదర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిరాజ్, అచ్యుత్, సాదురాం ఆస్పత్రి వైద్యులు డాక్టర్ వెంకటాచలం, ఏబీ కుప్పురాం తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో పాల్గొన్న హీరో గోపీచంద్

నగరంలో నేడు



- **రుద్రాభిషేకం**
  ఉదయం 6 గంటలు
  భవాని శంకర్ స్వామి ఆలయం, ఎస్ఎస్‌బీ ఆశ్రమం రోడ్
- **తెలంగాణ స్కూల్ క్రికెట్ పోటీలు**
  ఉ. 7 గం., బొల్లారం, హైదరాబాద్



- **గ్రూప్ స్ట్రీట్ ఫొటోగ్రఫీ వాక్**
  ఉ. 8 గం., నిమ్రాహ్ కేఫ్, చార్మినార్
- **జీడబ్ల్యూ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు**
  ఉ. 8 గం., రాఘవేంద్ర గ్రౌండ్, అప్పా జంక్షన్
- **వరల్డ్ హెల్త్ కాంగ్రెస్**
  ఉ. 9 గం., జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్, జూబ్లీహిల్స్
- **ఈఎస్‌బీ క్లాస్ రూమ్ ట్రైనింగ్**
  ఉ. 9 గం., సనారి, మాదాపూర్



- **హెచ్‌బీపీసీ డిజైన్ అండ్ డ్రాఫ్టింగ్ కోర్స్**
  ఉ. 10 గం., ఎంఈపీ సెంటర్, అమీర్‌పేట



- **గ్రూప్ ఫుడ్ టూర్**
  ఉ. 10 గం., నిమ్రాహ్ కేఫ్, చార్మినార్
- **ఐయూసీఆర్ సదస్సు**
  ఉ. 10 గం., హెచ్ఐసీసీ, హైటెక్‌సిటీ
- **నవాబ్ మీర్ యూసుఫ్ అలీ ఖాన్**
  128వ జయంతి ఉ.10.30 గం., సాలర్‌జంగ్ మ్యూజియం, చార్మినార్
  అతిథి: గవర్నర్ ఈఎస్ఎల్ నర్సింహన్
- **హాస్య బ్రహ్మ డాక్టర్ శంకర నారాయణ రచించిన** 'తీపి గుర్తులు' గ్రంథావిష్కరణ
  సాయంత్రం 4.30 గం., కళా సుబ్బారావు కళావేదిక, త్యాగరాయ గానసభ



- **సూపర్ కిడ్స్**
  సా. 5 గం., లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్, జూబ్లీహిల్స్
- **గాడీ గోస్ట్**
  సా. 6 గం., హైటెక్‌సిటీ, గచ్చిబౌలి
- **శ్రీమతి మాలతీ చందూర్ పురస్కారం ప్రదానం**
  సా. 6 గం., తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి
- **కూచిపూడి నృత్య ప్రదర్శన**
  సా.6.30 గం., రవీంద్ర భారతి



- **ఓరియెంట్ థియేటర్ వర్క్‌షాప్**
  రాత్రి 7 గంటలు
  గ్రీన్ గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్, మాదాపూర్

నగరంలో రేపు

- **ఎఫ్‌డబ్ల్యూడీ ఆన్‌లైన్ ట్రైనింగ్**
  ఉదయం 6.45
  తులిప్ చాంబర్స్, అమీర్‌పేట



- **ఫ్రెషర్స్ పార్టీ**
  ఉ. 8 గం., నైనా గార్డెన్స్, కూకట్‌పల్లి



- **చాక్లెట్ తయారీపై వర్క్‌షాప్**
  ఉ. 10.30 గం., కలినరీ స్టూడియో, కొండాపూర్
- **వృక్షాబంధన్**
  ఉ. 11 గం.,
  ఎన్ఎస్ఐసీ– టీఎస్‌సీ, కమలానగర్, ఈసీఐఎల్
- **టీచర్స్ ట్రైనింగ్‌పై వర్క్‌షాప్** ‌ మ.1 గం.,
  యూనివర్సిటీ కాలేజ్ ఫర్ ఉమెన్, కోఠి
- **బెల్లీ డ్యాన్స్**
  రాత్రి 7.30 గంటలు
  360 డిగ్రీ ఫిట్‌నెస్ జూబ్లీహిల్స్
- **హెచ్‌సీసీ క్విజ్ నైట్స్**
  రా. 8 గం.,
  హార్ట్ కప్ కాఫీ, బేగంపేట



ఆనందోత్సవ్



ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన ఆనందోత్సవ్ కార్యక్రమం విజయవంతమైంది. ఆయన కొంత కాలంగా నిర్వహిస్తున్న క్లాసులు ఆదివారం ముగిశాయి.
గ్రేటర్ హైదరాబాద్‌లో 50 కేంద్రాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా రెండువేల మంది ఏకకాలంలో యోగ శిక్షణ పొందారు.

– సాక్షి, సిటీబ్యూరో

ఉల్లాసంగా.....ఉత్సాహంగా







ఫిజికల్ లిటరసీ డే కార్యక్రమం ఆదివారం సందడిగా సాగింది. గచ్చిబౌలిలోని బాలయోగిస్టేడియం ముందు యువతీయువకులు ఉత్సాహంగా గడిపారు. మారథాన్‌లో పాల్గొన్న వారికి ప్లకార్డులు పట్టుకొని స్వాగతం పలికారు. అనంతరం సైక్లింగ్, స్కేటింగ్, బాంగ్రాడ్యాన్స్, స్ట్రీట్ మెడిటేషన్, స్ట్రీట్ గేమ్స్ బాక్సింగ్ చేస్తూ ఎంజాయ్ చేశారు.

– రాయదుర్గం

హెల్దీ ఎగ్స్

ఆయుర్ ఎగ్స్‌తో ఆరోగ్యం కాపాడుకోవచ్చని ఆయుర్ ఎగ్స్ మేనేజింగ్ డైరెక్టర్లు చిన్నం ఆదిత్యరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డిలు పేర్కొన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఎగ్స్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఆయుర్వేదిక్ ఆహారంతో కూడిన గుడ్లను వాడడం ఎంతో ఉపయోగమన్నారు. ఆయూర్ ప్లస్, ఆయూర్ ఓమెగా –3 డీహెచ్‌ఏ గుడ్లను వాడడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు.

– మాదాపూర్



మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన ఆయూర్ ఎగ్స్ స్టాల్స్

పూర్వవైభవం తేవాలి



నిథమ్‌లో నృత్య ప్రదర్శనలు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ మధుసుధనాచారి


రాయదుర్గం: భారత సంప్రదాయం చాలా గొప్పదని తెలంగాణా రాష్ట్ర శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసుధనాచారి పేర్కొన్నారు. శాంతిగిరి ఆశ్రమం ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని నిథమ్ ప్రాంగణంలో ఆదివారం రాత్రి నవజ్యోతి కరుణాకరగురూజీ బయోగ్రఫీ తెలుగు అనువాద పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ.. మారుతున్న పరిస్థితుల కారణంగా పాశ్చాత్యసంస్కృతికి అలవాటుపడుతున్నారన్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలని, మనదేశానికి పూర్వ వైభవం తేవాలన్నారు. ఢిల్లీలో తెలంగాణా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ వేణుగోపాలాచారి మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నో రకాల ఆధునిక వైద్యసేవలు అందుబాటులోకి వచ్చినా మన పురాతన ఆయుర్వేద వైద్య విధానాన్ని అందరూ అనుసరించాలన్నారు. అంతకు ముందు నృత్యకళాకారులు చేసిన కూచిపూడి,ఇతర నృత్యాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పాపారావు, బీసీ వెల్ఫేర్ శాఖా కమిషనర్ అశోక్‌కుమార్, నిథమ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ చిన్నంరెడ్డి, శాంతిగిరి ఆశ్రమం ఇన్‌చార్జ్ స్వామి ప్రణవాసు దన్‌జ్ఞాన తపస్వి తదితరులు పాల్గొన్నారు.

రష్యన్ స్టెప్స్

భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్‌లోని హరిహరకళాభవన్‌లో తెలంగాణ పర్యాటక శాఖ, రష్యన్ దౌత్య అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన రష్యన్ డ్యాన్స్ అలరించింది. రష్యా నుంచి వచ్చిన 13 మంది కళాకారులు ఏకధాటిగా 90 నిమిషాల పాటు రష్యా డ్యాన్సులతో హోరెత్తించారు. 19 రకాల డాన్సులతో ప్రేక్షకులను కట్టిపడేశారు.

– రాంగోపాల్‌పేట్









హాస్యానికి చిరునామా రేలంగి



భూపతిరాజు గౌతంరాజును రేలంగి ప్రతిభా పురస్కారంతో సత్కరిస్తున్న దృశ్యం

వివేక్‌నగర్: శ్రీ కృష్ణ తులాభారం చిత్రం ద్వారా సినీ ర ంగ ప్రవేశం చేసిన ప్రముఖ హాస్య నటులు రేలంగి వెంకట రామయ్య 250 చిత్రాలకు పైగా నటించిన గొప్ప హాస్య నటులని వక్తలు కొనియాడారు. రేలంగి ఆర్ట్ అకాడమి, శ్రీ త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కళా సుబ్బారావు కళావేదికలో రేలంగి 107వ జయంతి సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ.. రేలంగి కేవలం హాస్య నటులే కాదని విలన్‌గా, నాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తన ప్రతిభను నిరూపించుకున్నారన్నారు. 1951 నుంచి రెండు దశాబ్దాల పాటు తెలుగు సినీ రంగంలో రేలంగి శకం నడిచిందని భారత దేశంలో హాస్యనటుడిగా పద్మశ్రీ అందుకున్న తొలి నటులు రేలంగి అని వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ నటులు భూపతి రాజు గౌతంరాజును రేలంగి ప్రతిభా పురస్కారంతో ఘనంగా సత్కరించారు. వంశీరామరాజు, కళా జనార్ధనమూర్తి, టీవీ సినీ నటులు అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

సాక్షి
కూకట్‌పల్లి
హైదరాబాద్
సోమవారం | ఆగస్టు | 21 | 2017



న్యూస్ బాక్స్

ఉచిత వైద్యశిబిరం

మోతీనగర్ : ఏషియన్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో మధుమేహం, కీళ్ల, కండరాల నొప్పులు, ఊబకాయం, కాలేయం, కామెర్లు, కళ్ళు, చెవి, ముక్కు, జనరల్ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరం సంవత్సరంతా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఏషియన్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ లోకేష్ బి.ఉయ్యూరు తెలిపారు.

బైక్ ర్యాలీకి తరలిరండి

మూసాపేట: బాలానగర్‌లో ఫ్లై ఓవర్ ప్రారంభానికి విచ్చేయనున్న మంత్రి కేటీఆర్‌కు ఘనస్వాగతం పలకాలని డివిజన్ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో కూకట్‌పల్లి వై జంక్షన్ నుంచి బైక్ ర్యాలీ ఉంటుందన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

కూకట్‌పల్లి: 97053 48167; బాలానగర్: 92905 93520
మూసాపేట: 90100 14344; కేపీహెచ్‌బీ కాలనీ: 97058 57777
మలేసియా టౌన్‌షిప్: 90101 13337; ఆల్విన్‌కాలనీ: 90102 02317
మోతీనగర్: 99083 62320; భాగ్యనగర్ కాలనీ: 90100 13692
జగద్గిరిగుట్ట 95055 07588; ఓల్డ్ బోయిన్‌పల్లి 9705347205

శంకుస్థాపనకు సర్వం సిద్ధం

- నేడు ఫతేనగర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించనున్న కేటీఆర్
- భారీగా ఏర్పాట్లు చేస్తున్న కార్పొరేటర్లు



బతుకమ్మలతో వస్తున్న మహిళలతో కార్పొరేటర్‌లు పండాల సతీష్‌గౌడ్, కాండూరి నరేంద్రాచార్యలు

బాలానగర్: ఫతేనగర్ ఫ్లై ఓవర్ శంకుస్థాపన కార్యక్రమానికి ఈ నెల 21న మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో అధికారలు సర్వ సిద్ధం చేశారు. రోడ్లు పక్కన ఉన్న గోతులను పూడ్చి మట్టితో చదును చేశారు. మరోవైపు మంత్రికి ఆహ్వానం పలికేందుకు నియోజకవర్గంలోని కార్పొరేటర్లు అందరూ స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో సన్నద్ధమవుతున్నారు. ఎమ్మెల్యే ఒక్కొక్కరికి ఒక్కో బాధ్యతను అప్పగించడంతో అందరూ బిజీ అయిపోయారు. ప్రతి కార్పొరేటర్ నిర్ణీత సంఖ్యలో కార్యకర్తలను తరలించాలని ఆదేశించడంతో నియోజకవర్గంలోని ప్రతి కార్పొరేటర్ తమ శాయశక్తులా సభను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. బాలానగర్, ఫతేనగర్ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు కాండూరి నరేంద్రాచార్య, పండాల సతీష్ గౌడ్‌లు అయిదు రోజుల నుంచి నిర్విరామంగా సభా ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

భారీగా బైక్ ర్యాలీలు..

ప్రతి డివిజన్ నుంచి కార్పొరేటర్ల ఆధ్వర్యంలో భారీగా బైక్ ర్యాలీలు నిర్వహించటానికి సిద్ధమవుతున్నారు. కూకట్‌పల్లి టీఆర్‌ఎస్‌యూత్ అధ్యక్షుడు మొగడంపల్లి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించనున్నారు. కార్పొరేటర్లు కాండూరి నరేంద్రాచార్య, పండాల సతీష్ గౌడ్‌లు ప్రతి కాలనీలోను, బస్తీలలోను సమావేశాలను నిర్వహించి పెద్ద ఎత్తున ప్రజలను, మహిళలను సమీకరిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం నర్సాపూర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున మహిళలు సభ విజయవంతం చేసేందుకు శుభసూచికంగా బతుకమ్మలు ఆడారు.



మారథాన్..

కూకట్‌పల్లి: హైటెక్ సిటీ నుంచి ప్రసాద్ మల్టీప్లెక్స్ వరకు ఆదివారం మారథాన్ ర్యాలీ నిర్వహించారు. కూకట్‌పల్లి బాలాజీ నగర్ నుంచి టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పన్నాల హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఔత్సాహికులు మారథాన్ ర్యాలీలో పాల్గొన్నారు.

పన్నాల హరీష్‌రెడ్డి,
బాలాజీనగర్
(బాలాజీనగర్ డివిజన్ వాట్సప్‌లో పోస్ట్ చేశారు)

కేపీహెచ్‌బీ రైతుబజార్‌లో కూరగాయల ధరలు..

(కేజీ రూపాయలలో)

కేపీహెచ్‌బీకాలనీ: కేజీ రూపాయలలో టమాటా 43, వంకాయ 25, బెండకాయ 25, పచ్చిమిరపకాయ 23, బజ్జీమిర్చి 31, కాకరకాయ 18, బీరకాయ 18, క్యాబేజీ 15, ఫ్రెంచిబీన్స్ 33, క్యారెట్ 41, క్యాలీఫ్లవర్ 17, దొండకాయ 25, ఎఫ్.బీన్స్ 43, సీ.బీన్స్ 18, బీట్‌రూట్ 18, క్యాప్సికమ్ 31, బంగాళదుంప 14, కీరా 11, దోస 15, సొరకాయ 15, పొట్ల కాయ 13, కందగడ్డ 21, జి.ఆనియన్ 41, డి.ఆనియన్ 26, జి.మ్యాంగో 10–12, అరటి 8–9, చామ 25, ర్యాడిష్ 3–4, ఎస్.పొటాటో 30, గుమ్మడికాయ 13, నిమ్మ 16–20, మునగ 4–5, జీ.పీస్ 43.



స్వచ్ఛ భారత్‌లో.. మేము సైతం



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఆదిత్యానగర్ వాసులు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీలోని చెత్తా చెదారాన్ని పోక్లెనర్ ద్వారా శుభ్రం చేయించారు. చెత్తను ఎక్కడ పడితే పడేస్తే కాలనీలో శుభ్రత లోపిస్తుందని అందరం కలసి పరిశుభ్రతను పాటించాలని వారు చెప్పారు.

– శ్రీనివాస్‌గౌడ్, ఆదిత్యానగర్ వాసి
(ఆల్విన్‌కాలనీ డివిజన్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు.)

సెంట్రల్ అల్లాపూర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మహ్మద్ ఇక్బాల్

మోతీనగర్: సెంట్రల్ అల్లాపూర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మహ్మద్ ఇక్బాల్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సంఘం సురేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఇక్బాల్ తన మద్దతుదారులతో బాణసంచా, మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. తనను భారీ మెజార్టీతో గెలిపించినందుకు సెంట్రల్ అల్లాపూర్ డివిజన్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు ఇక్బాల్ తెలిపారు.



'వరల్డ్ మస్కిటో డే'



కూకట్‌పల్లి : ఆల్విన్‌కాలనీ ధరణి నగర్‌లో 'వరల్డ్ మస్కిటో డే' సందర్భంగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, డీసీ దశరథ్ పాల్గొని దోమల వల్ల వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తలను ఇంటింటికి తిరుగుతూ తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు దొడ్ల రామకృష్ణ గౌడ్, మహీందర్ రెడ్డి, శివరాజ్, నిరంజన్ రెడ్డి, మున్నా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ డిమాండ్

పనులు చేశారు.. మట్టిని వదిలేశారు..



మోతీనగర్: మూసాపేట డివిజన్ అవంతినగర్ ఈస్ట్ కాలనీలో కొద్ది రోజుల కిందట యూజీడీ నిర్మాణ పనులు చేపట్టారు. కానీ నిర్మాణం కోసం తీసిన మట్టిని అక్కడే వదిలేశారు. దీంతో చిన్నపాటి వర్షం వచ్చినా ఆ రోడ్డంతా బురదమయంగా మారుతోంది. అధికారులు స్పందించి వెంటనే రోడ్డుపై మట్టిని తరలించాలి.



– బి.ఫణికుమార్, అవంతినగర్ ఈస్ట్ కాలనీ
(మూసాపేట డివిజన్ వాట్సప్‌లో పోస్ట్ చేశారు)

కావాలోయ్.. కంచె





బాలానగర్: ఫతేనగర్‌లోని శోభనా కాలనీ రోడ్డు నంబర్ 1లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కి చుట్టూ కంచె లేకుండా ఉంది. ఎవరికి ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ట్రాన్స్‌ఫార్మర్ పక్కనుంచి వెళ్లాలంటే భయంగా ఉంది. సంబంధిత అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచెను నిర్మించాలి.

– జేమ్స్, బాలానగర్ నివాసి
(బాలానగర్ డివిజన్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు.)

రోడ్డును పట్టించుకోరా..?



మూసాపేట: ఫతేనగర్ డివిజన్ ఎస్పీ నగర్‌లో రహదారులు గుంతలమయంగా ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ముత్యాలమ్మ తల్లి ఆలయం నుంచి కల్లు కాంపౌండ్‌కు వెళ్లే దారిలో సంవత్సరన్నర కాలం నుంచి ఈ రోడ్డు ఇలాగే ఉంది. డివిజన్ కార్పొరేటర్‌కు, సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవటం లేదు. నిత్యం ప్రమాదాలు సంభవించటమే కాక విద్యార్థులు, పాదాచారులు గుంతల రోడ్డుపై నడవలేక అవస్థలు పడుతున్నారు.

– సంతోష్, భరత్‌నగర్ నివాసి (ఫతేనగర్ డివిజన్ వాట్సప్‌లో పోస్ట్ చేశారు)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను
మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.
వివరాలకు 97053 48167 నంబర్‌లో సంప్రదించండి.

సోషల్ మీడియా వేదికగా పార్టీ బలోపేతం



మాట్లాడుతున్న మాధవరం కాంతారావు


కాలనీల్లో పర్యటిస్తున్న మాధవరం

- వంద మంది వాలింటర్లను నియమిస్తాం..
- బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సోషల్ మీడియా వేదికగా బీజేపీని బలోపేతం చేస్తున్నట్లు ఆ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కృష్ణారావు అన్నారు. బీజేపీ ఐటీ వెబ్‌సైట్ అండ్ సోషల్ మీడియా నియోజకవర్గస్థాయి సమావేశం కూకట్‌పల్లిలోని వీఎన్ఎం హైస్కూలులో నిర్వహించారు. మిషన్ 100 ప్లస్ కార్యాచరణలో భాగంగా మేడ్చల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో సోషల్ మీడియాలో పనిచేయుటానికి నియోజకవర్గానికి 100 మందికిపైగా చురుకైన వాలంటీర్లను నియమించి శిక్షణ ఇస్తున్నట్లు మాధవరం కాంతారావు వెల్లడించారు. కార్యక్రమంలో బీజేవైఎం జాతీయ కార్యదర్శి మహిపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నాయినేని పవన్, కార్యదర్శి విజిత్‌వర్మ, ఐటీ సెల్ జిల్లా కన్వీనర్ సందీప్ మిశ్ర, కన్వీనర్ తరుణ్, వాలంటీర్లు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనలో విఫలం..

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించటంతో ఘోరంగా విఫలమైందని మాధవరం కాంతారావు విమర్శించారు. బాలానగర్ డివిజన్‌లో స్థానిక నేతలతో కలసి ఆయన పర్యటించారు. చిన్నపాటి వర్షానికే రోడ్లు చెరువులను తలపిస్తున్నాయని, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందన్నారు. వర్షాకాలంలో వచ్చే ఇబ్బందులు తిరిగి పునరావృతం అవుతూనే ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పట్ల గుడ్డిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఆయన వెంట డివిజన్ అధ్యక్షుడు బద్ధం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నటరాజ్‌గౌడ్, జిల్లా కార్యదర్శి కలువల సురేందర్ రెడ్డి, మజ్దూర్ సెల్ జిల్లా కన్వీనర్ దాసరి శంకర్ రెడ్డి ఉన్నారు.

కేటీఆర్‌కు స్వాగతం పలికేందుకు తరలిరండి


మాట్లాడుతున్న కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి

కూకట్‌పల్లి: బాలానగర్ ఫ్లై ఓవర్ శంకుస్థాపనకు రానున్న మంత్రి కేటీఆర్‌కు భారీగా స్వాగతం పలికేందుకు కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలిరావాలని బాలాజీనగర్ కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బాలాజీనగర్‌లో ర్యాలీగా తరలి వెళ్లటానికి చేయవలసిన ఏర్పాట్ల గురించి డివిజన్‌లోని అన్ని కమిటీల సభ్యులతో చర్చించారు. సమావేశంలో డివిజన్ పార్టీ కమిటీల సభ్యులు ఎం.డి షరీఫ్, శ్రీధర్, భుమండ్ల అశోక్, నర్సారెడ్డి బ్రహ్మారెడ్డి, మోజెస్, ఇందిరాగౌడ్, కళ్యాణి, స్వరూప, భాగ్యలక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి


నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకుడు పి.విఠల్ రెడ్డి


వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ వెంగళరావు

కూకట్‌పల్లి/మోతీనగర్: దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. మోతీనగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపిశెట్టి రాఘవేందర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌చార్జి పి.విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఫతేనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.

కూకట్‌పల్లిలో..

ఎన్ఎస్‌యూఐ కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు డి.కళ్యాణ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు.

'న్యూట్రిషియన్ సెంటర్' ప్రారంభం



మూసాపేట: డివిజన్‌లోని శక్తినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పద్మావతి న్యూట్రిషియన్ సెంటర్‌నుకార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో నేతలు కర్క రవీందర్, మణెమ్మ, పద్మావతి, కరుణాకర్, సత్యనారాయణ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకోవడం తగదు


పర్యటిస్తున్న కార్పొరేటర్ జానకి రామరాజు

కూకట్‌పల్లి: హైదర్‌నగర్ డివిజన్ భాగ్యనగర్–2 కాలనీ అర్జున్ థియేటర్ రోడ్డులో కాలనీ వాసులతో కలిసి ట్రాఫిక్, ఫుట్‌పాత్ సమస్యలపై కార్పొరేటర్ జానకి రామరాజు ఆదివారం పర్యటించారు. పాదాచారులకు నడవటానికి దారి లేకుండా ఫుట్‌పాత్‌లపై చిరువ్యాపారులు ఆక్రమించుకోవటం సరైనది కాదని అన్నారు. అనంతరం సమతానగర్‌లో నిర్మించే వార్డు కార్యాలయాన్ని కార్పొరేటర్ పరిశీలించారు. ఆయన వెంట కాలనీ అధ్యక్షుడు అశోక్‌బాబు, వర్క్ఇన్‌స్పెక్టర్ మహదేవ్, టీఆర్ఎస్ నాయకులు పి.వి.రావ్, శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

ఎల్‌ఐజీ వాసులకు న్యాయం చేయాలి


మాట్లాడుతున్న ఉప్పల గోపాలరావు

కేపీహెచ్‌బీకాలనీ: మలేషియాటౌన్‌షిప్ నిర్మాణంలో భాగంగా లోయర్ ఇన్‌కమ్ గ్రూప్ (ఎల్‌ఐజీ) కేటగిరీలో నిర్మించిన ఇళ్ల లబ్ధిదారులకు జీహెచ్ఎంసీ అధికారులు న్యాయం చేయాలని ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు ఉప్పల గోపాలరావు కోరారు. మలేషియాటౌన్‌షిప్ నార్త్‌బ్లాక్‌లోని ఎల్‌ఐజీ గృహాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎల్‌ఐజీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పున్నరావు, హక్కుల సాధన కమిటీ ప్రతినిధులు మహేంద్‌రెడ్డి, వేణుగోపాల్, క్రిష్ణారావులతో కలిసి ఆయన మాట్లాడారు. ఎల్‌ఐజీ వాసులకు టౌన్‌షిప్‌లోని పార్కులు, రోడ్లు వంటి వసతులను వినియోగించుకునే హక్కులు ఉన్నాయని వారన్నారు.

జీహెచ్ఎంసీ అధికారులు కూడా తమ వాదనను సమర్థిస్తూ ఎల్‌ఐజీ గృహాలను వేరు చేస్తూ నిర్మించిన ప్రహరీగోడను కూల్చివేశారని చెప్పారు. అయితే మలేషియాటౌన్‌షిప్ అసోసియేషన్ ప్రతినిధులు తమ పలుకుబడిని ఉపయోగించి నాయకుల మద్దతుతో ఎల్‌ఐజీ వాసుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఇక్కడ జరుగుతున్న పరిణామాలపై సంబంధితశాఖ అధికారులకు లేఖలు రాశామన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి ఎల్‌ఐజీ వాసులకు న్యాయం చేయాలని వారు కోరారు.

ఏఎస్ఐఎస్‌పీ జూనియర్స్ విజేత నాసర్‌స్కూల్

రాయదుర్గం: ఏఎస్ఐఎస్‌పీ 26వ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఫుట్‌బాల్ టోర్నమెంట్–2017 జూనియర్స్ విభాగం విజేతగా నాసర్ బాయ్స్ స్కూల్ నిలిచింది. గచ్చిబౌలిలోని నాసర్ స్కూల్‌లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో 19 ఫుట్‌బాల్ పాఠశాలల జట్లు పాల్గొన్నాయి. ఆదివారం సెమీఫైనల్ పోటీలో నాసర్ స్కూల్ జట్టు 3–0 స్కోర్‌తో అభ్యాస స్కూల్‌ను, హెచ్‌పీఎస్ బేగంపేట్ 1–0 స్కోర్‌తో సుజాత స్కూల్‌ను ఓడించి ఫైనల్ చేరాయి. ఫైనల్ పోటీలలో నాసర్ స్కూల్ జట్టు, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ జట్టు పోటీ పడ్డాయి. ఈ పోటీలో 3–1 స్కోర్‌తో హెచ్‌పీఎస్ జట్టును ఓడించి నాసర్ స్కూల్ జట్టు విజేతగా నిలిచింది. కాగా మూడో, నాల్గో స్థానం కోసం నిర్వహించిన పోటీలలో సుజాత స్కూల్ జట్టు 3–2 స్కోర్‌తో అభ్యాస స్కూల్‌పై గెలుపొందింది.

మట్టి గణపతే మహాగణపతి

- కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు



మాట్లాడుతున్న అధికారులు


మట్టి గణపతులను తయారు చేస్తున్న చిన్నారులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: మట్టి గణపతులే మహాగణపతులని, మట్టి వినాయకులతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధిక, ఎన్‌జీసీ కో–అర్డినేటర్, జిల్లా సైన్స్ అధికారి జి.ప్రభాకర్ అన్నారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ స్వర్ణధామనగర్‌లో కాలుష్య నియంత్రణ మండలి, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ స్వర్ణధామ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన మట్టి గణపతుల తయారీలో శిక్షణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు ఉత్సహంగా పాల్గొని మట్టి గణపతులను తయారు చేశారు.

మట్టిగణపతులనే పూజించండి..

ఈ సందర్భంగా రాధిక, ప్రభాకర్ మాట్లాడుతూ.. మట్టి గణపతులను పూజించి జలశయాలను కాపాడాలని కోరారు. పర్యావరణం గురించి అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వినాయకుడికి పెట్టే 21 రకాల పత్రిలో ఎన్నో ఔషధాలు ఉన్నాయని వాటిపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి సంవత్సరం ఈ మట్టి వినాయకుల తయారీలో శిక్షణ ఇస్తున్నామని చాలా వరకు స్వర్ణధామనగర్ కాలనీలో మార్పు వచ్చిందని ఇది అందరిలోను రావాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాఘవేందర్‌రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ స్వర్ణధామ అధ్యక్షుడు టీవీ సురేష్, కార్యదర్శి సాంబశివరావు, కోశాధికారి సీహెచ్ పాపయ్య, ఆర్.మోహన్‌రావు, బి.మోహన్‌రావు, రామరావు, టీఆర్ఎస్ నాయకురాలు ఉదయ్‌రాణి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

సాక్షి
మల్కాజిగిరి
హైదరాబాద్
సోమవారం | ఆగస్టు | 21 | 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

అల్వాల్: 95539 55674, మల్కాజిగిరి: 97053 47199
నేరేడ్‌మెట్: 95539 55674, , మౌలాలి: 81213 14143
గౌతంనగర్: 90102 62686, యాప్రాల్: 96034 62713

న్యూస్ బాక్స్

తైబజార్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గాంధీనగర్, దుర్గానగర్, అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెస్ట్ వెంకటాపురం ప్రాంతాలలో సోమవారం తైబజార్ (వారాంతపు సంత) జరుగుతుంది. తాజా కూరగాయలు, గృహోపకరణాలు విక్రయిస్తారు.

వైద్యసేవలు

అల్వాల్ మల్కాజిగిరి, జవహర్‌నగర్, ప్రభుత్వాస్పత్రులలో సోమవారం గర్భిణుల పేర్లు నమోదు, సాధారణ చికిత్సలు, హోమియో వైద్యం నిర్వహిస్తారు.

23 నుంచి జోనల్‌స్థాయి క్రీడాపోటీలు

మల్కాజిగిరి: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ నుంచి మల్కాజిగిరి–ఆల్వాల్ జోనల్‌స్థాయి టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ జరుగుతాయని జోనల్ కార్యనిర్వాహక కార్యదర్శి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అల్వాల్ సూర్యనగర్‌లోని సెయింట్ అల్ఫాన్స్ హైస్కూల్‌లో ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. ఈ నెల 23న వాలీబాల్, ఖోఖో పోటీలు, 24న కబడ్డీ పోటీలు జరుగుతాయన్నారు. అండర్–14 లో 6, 7, 8 తరగతులు, అండర్–17లో మల్కాజిగిరి, అల్వాల్ మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు పాల్గొనవచ్చన్నారు. పోటీల్లో పాల్గొనే వారు పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ జిరాక్స్‌తో హాజరుకావాలని, వివరాలకు ఫోన్: 9948263609లో సంప్రదించాలన్నారు.

నల్లపోచమ్మ కల్యాణ మహోత్సవం



సుభాష్‌నగర్ నల్లపోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న జ్యోతిగౌడ్

అల్వాల్: గ్రామదేవతల ఆరాధన తెలంగాణ సంప్రదాయంలో భాగమని గ్రేటర్ కో–ఆప్షన్ సభ్యుడు గొట్టిముక్కల జ్యోతి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. వెంకటాపురం డివిజన్ సుభాష్‌నగర్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో ఆదివారం జరిగిన కల్యాణ మహోత్సవంలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలకు పసుపు కుంకుమ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

పరిశుభ్రతతో దోమలకు చెక్



వరల్డ్ మస్కిటో డే సందర్భంగా కొనసాగుతున్న ర్యాలీ



అల్వాల్ ఈ సేవ సెంటర్ వద్ద నిర్వహించిన మానవ హారంలో ప్రజాప్రతినిధులు, అధికారులు

మల్కాజిగిరి: పరిశుభ్రతతో దోమలకు చెక్ పెట్టి ఆరోగ్యాన్ని కాపాడుకుందామని మల్కాజిగిరి సర్కిల్ ఏఎంహెచ్‌ఓ డాక్టర్ ఎం.మనోహర్ పిలుపునిచ్చారు. వరల్డ్ మస్కిటో డే సందర్భంగా ఆదివారం మల్కాజిగిరి సర్కిల్ ఎంటమాలజీ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది సర్కిల్ కార్యాలయం నుంచి మల్కాజిగిరి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది పాటి జాగ్రత్తలతో దోమలు ఇంటి పరిసరాల్లో లేకుండా చూసుకోవచ్చన్నారు. దాంతో ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడకుండా ఉంటామన్నారు. ప్రతి వారం ఒక రోజు ఇంట్లో నిరుపయోగంగా ఉన్న వస్తువులను గుర్తించి వాటిని తొలగించాలన్నారు. ఇంటి పరిసరాల్లో మురుగు, పూల కుండీల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్స్ రవీందర్‌రెడ్డి, నాగరాజు, ఎంటమాలజీ విభాగం సూపర్‌వైజర్ నజీర్ సిబ్బంది పాల్గొన్నారు. ఎంటమాలజీ విభాగం కార్యక్రమమైనా కీలక అధికారులైన సీనియర్ ఎంటమాలజిస్ట్, అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ గైర్హాజరు కావడం గమనార్హం.

అవగాహన ర్యాలీ...

అల్వాల్: పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యమవుతుందని కార్పొరేటర్లు అన్నారు. ప్రపంచ దోమల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం అల్వాల్ సర్కిల్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్లు సబితా కిషోర్, శాంతిశ్రీనివాస్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు జ్యోతిశ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దోమలతో ఎన్నో వ్యాధులు వ్యాపిస్తున్నాయన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్కిల్ ఉపకమిషనర్ నళిని పద్మావతి, ఈఈ అనిల్‌రాజ్, ఎంటమాలజీ అధికారి తిరుపతి రాజు, స్థానిక నాయకులు, జీహెచ్‌ఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలో ఎల్ఈడీ లైట్స్ ప్రారంభం



ఎల్ఈడీ లైట్లను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ ఉప్పరిగూడ, పార్థిబస్తీ, షిర్డీనగర్ ప్రాంతాల్లో ఎల్ఈడీ లైట్ల ఏర్పాటును స్థానిక కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఈడీ లైట్ల ఏర్పాటులో భాగంగా విద్యుత్ దీపాలు లేని ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఈ చారి, ఏఈ రేష్మారెడ్డి, విజయకుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

నేరేడ్‌మెట్: వినాయకనగర్ డివిజన్ ఈస్ట్ దిన కరనగర్‌లో కొత్తగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఆదివారం స్థానిక కార్పొరేటర్ బద్దం పుష్పలతారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బద్దం పరుశురామ్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు వంగరి శ్రీనివాస్‌తోపాటు నారాయణ, మల్లయ్య, బాలకృష్ణ, గిరిబాబు, ఎల్లయ్య, శ్రీవాణి, శిరీషా, మంజుల రెడ్డి, లక్ష్మి, వజ్రమ్మ, అనురాధ పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో కార్పొరేటర్, నాయకులు

అభినందనలు



సీఐ శ్రీకాంత్‌గౌడ్‌కు అభినందనలు తెలుపుతున్న జేఏసీ నాయకులు

అల్వాల్: అల్వాల్ సీఐగా నూతనంగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్‌గౌడ్‌ను అల్వాల్ జేఏసీ నాయకులు, కాలనీ ప్రతినిధులు ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో అందరూ సహకారం అందించాలన్నారు. జేఏసీ నాయకులు సురేందర్‌రెడ్డి, దయాకర్, సుకన్యగౌడ్, సావిత్రి, రాంమోహన్, కాలనీ ప్రతినిధులు ఆర్‌ఎస్ చౌహాన్, మహ్మద్ వలి, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు

నేరేడ్‌మెట్: నేరేడ్‌మెట్ డివిజన్‌లోని ఆర్‌కే పురంలో ఆదివారం స్థానిక కార్పొరేటర్ కె.శ్రీదేవి ఎల్‌ఈడీ దీపాలను ప్రారంభించారు. ఎల్‌ఈడీ దీపాలతో విద్యుత్ వినియోగం తగ్గుతుందని, ప్రజలు కూడా ఇళ్లలో ఈ దీపాలనే వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జీకే.హనుమంతురావు, మధుసూదన్‌రెడ్డి, రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్, అడ్రూస్, జీకే.శంకర్‌రావు, జాన్, మోహన్, బాబురావు, సాయినరేష్, సూర్యారావు, కృష్ణరావు, జీహెచ్‌ఎంసీ డీఈ చారి, ఏఈ రేష్మ పాల్గొన్నారు.

సీతారామాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

బౌద్ధనగర్: శ్రీ సీతారామాంజనేయ, శివపంచాయతన దేవాలయంలో శ్రావణమాసం పూజలు ఘనంగా జరిగాయి. ఆదివారం ఆల యంలో శ్రీ త్రిపుర సుందరి సమేత శ్రీ మహాలింగేశ్వర స్వామికి మహాలింగార్చన, మహాన్యాస పూర్వక ఏకదశ రుద్రవార అభిషేకాలతో ఆలయం మార్మోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

యువతకు స్ఫూర్తి రాజీవ్‌గాంధీ

అల్వాల్: యువతకు స్ఫూర్తి దివంగత నేత రాజీవ్‌గాంధీ అని కాంగ్రెస్ మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నందికంటి శ్రీధర్ అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా గోల్నాక అల్వాల్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గీతా రాణి, సహకార బ్యాంక్ చైర్మన్ తోట దశ్మంత్‌రెడ్డి, శ్రీనివాస్, క్రిష్ణాగౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు వీనస్‌మేరి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్‌లో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

సాంకేతిక రంగ అభివృద్ధికి రాజీవ్‌గాంధీ కృషి

నేరేడ్‌మెట్: దేశంలో సాంకేతిక రంగం అభివృద్ధికి మాజీ ప్రధాన మంత్రి దివంగత రాజీవ్‌గాంధీ విశేష కృషి చేశారని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి స్వప్న పేర్కొన్నారు. ఆదివారం నేరేడ్‌మెట్ డివిజన్ శ్రీకాలనీలోని మదర్స్ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి రాజీవ్‌గాంధీ జయంతిని నిర్వహించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ కమిటీ నాయకురాలు ఆశ, షాలిని తోపాటు టీపీసీసీ బీసీ సెల్ కన్వీనర్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ప్రవీణ్, సంయుక్త కార్యదర్శి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న మహిళా నాయకురాలు

తోట దశ్మంతరెడ్డి ట్రస్ట్ సేవలు విస్తృతం

అల్వాల్: తోట దశ్మంతరెడ్డి ట్రస్ట్ సేవలు విస్తృత పరుస్తున్నామని చైర్మన్ దశ్మంత్‌రెడ్డి అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన అంతిమయాత్ర వాహనాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల్లో చనిపోయిన వారికి నిర్వహించే అంతిమయాత్ర ఇబ్బందిగా మారిందన్నారు. శ్మశానవాటికలు దూరంగా ఉండటం వల్ల చాలా మంది ఇబ్బంది పడుతున్నారని ఇందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన అంతిమయాత్ర వాహనం ఉపయోగపడుతుందన్నారు. వాహనాన్ని అందరూ ఉపయోగించుకోవచ్చని అన్నారు. త్వరలో మృతదేహాన్ని ఉంచేందుకు అవసరమయ్యే ఫ్రీజర్లు అందించనున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నందికంటి శ్రీధర్, శ్రీనివాస్, అశోక్‌రెడ్డి, సూర్యప్రకాష్‌గౌడ్, భాస్కర్ యాదవ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



అంతిమయాత్ర వాహనం వద్ద కాంగ్రెస్ నాయకులు, ట్రస్ట్ ప్రతినిధులు

తండావాసులకు అండగా ఉంటా



మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

అల్వాల్: వలస కార్మికులకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. వెంకటాపురం డివిజన్‌లోని గ్రీన్‌ఫీల్డ్స్ కాలనీలో నివాసముంటున్న మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సవాయిగూడెం తండా వాసులు ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని తండా వాసులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పొట్టకూటి కోసం నగరానికి వచ్చిన వారిలో అధిక శాతం గూడు లేకుండా ఉన్నారని, వారికోసం ప్రభుత్వం చొరవ తీసుకొని డబుల్ బెడ్‌రూమ్ నిర్మాణాలు అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో తండావాసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

22న జాబ్ మేళా

రసూల్‌పురా: నగర పోలీసు విభాగం ఆధ్వర్యంలో ఈనెల 22న డైమండ్ పాయింట్ వద్దనున్న రాజరాజశ్వరీ గార్డెన్‌లో నిరుద్యోగ యువతకుకు జాబ్ కనెక్టివిటీ మేళా నిర్వహిస్తున్నట్లు బోయిన్‌పల్లి సీఐ జీ.శ్రీధర్ తెలిపారు. ఆదివారం బోయిన్‌పల్లి పీఎస్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... జాబ్‌మేళాకు వచ్చే నిరుద్యోగులు విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు లేదా ఏదైనా గుర్తింపు కార్డు, ఫొటోలు వెంట తీసుకురావాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో యూరేకా ఫ్రోబ్స్, చోళమండలం, హిందుజా మోబైల్స్, స్కిల్ ఇండియా, టెక్ మహీంద్రా, గ్రూప్–4ఎస్ తదితర ప్రముఖ కార్పొరేట్ సంస్థలు హాజరవుతాయని తెలిపారు.


సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

రసూల్‌పురా: నార్త్ జోన్ బోయిన్‌పల్లి పీఎస్ పరిధిలో పూల్‌బాగ్, పాత బోయిన్‌పల్లి పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీల్లో నగర పోలీసుల పిలుపు మేరకు వివిధ వాణిజ్య వ్యాపార సముదాయల నిర్వాహకులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. పాత బోయిన్‌పల్లి ఎల్‌బీనగర్‌లోని జీవీఆర్ ఎన్‌క్లేవ్‌లో 12, మానస సరోవర్ హైట్స్‌లో 4, భవానీ నగర్ రోహిణి ఫుడ్‌సెంటర్ 4, చైనా బజార్ 6, పుల్‌బాగ్‌లోని శ్రీసాయి సూర్య మోటార్స్, డెంటింగ్, పేయింటింగ్‌లో 6 కెమెరాలను పీఎస్ ఎస్సైలు మోహన్‌బాబు, నరేష్‌లు ప్రారంభించారు. కాలనీల్లో, బస్తీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు అన్నారు. వీటి వల్ల బోయిన్‌పల్లి పీఎస్ పరిధిలో నేరాలు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు.

నిరక్షరాస్యత నిర్మూలనకు పాటు పడాలి: దివ్యదిశ

మారేడుపల్లి: మురికివాడల ప్రాంతాల్లో నివాసముండే ప్రతి ఒక్క చిన్నారి పాఠశాలకు వెళ్లేలా చూడాలని దివ్యదిశ బాలరక్ష సంస్థ కోఆర్డినేటర్ ప్రియాంక కోరారు. కంటోన్మెంట్ 4వ వార్డు గాంధీకాలనీలో దివ్యదిశ బాలరక్ష ఆధ్వర్యంలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. బస్తీలో ఉన్న చిన్నారుల తల్లితండ్రులను ఈ కమిటీలో ఎంచుకుని ఈ సందర్భంగా వారికి అవగాహన కల్పించారు. బడికి వెళ్లని చిన్నారులను చేరదీసి వారికి విద్యను అందించే విధంగా ముందుకు సాగాలని వారు కోరారు. నిరక్షరాస్యత పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు వాడవాడలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి సుజాత తెలిపారు. నిరక్షరాస్యతతో పాటు చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులు, బాలకార్మిక వ్యవస్థ తదితర అంశాలపై బస్తీలు, కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, గాంధీ కాలనీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

సాక్షి మేడ్చల్
హైదరాబాద్
సోమవారం | ఆగస్టు | 21 | 2017



సాక్షి మీ సేవలో...
మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.
sakshireader1@gmail.com

మేడ్చల్: 98491 37477; మేడ్చల్ రూరల్: 99125 61272
కీసర: 98480 45565; ఘట్‌కేసర్: 92462 08881
ఘట్‌కేసర్ టౌన్: 93900 05133; శామీర్‌పేట్: 98486 20417
జవహర్‌నగర్: 97053 47206;

న్యూస్ బాక్స్

చెరువును పరిశీలించిన అధికారులు



సుతారిగూడ చెరువు వద్ద అధికారులు

మేడ్చల్: వినాయక నిమజ్జనం కోసం సుతారిగూడ చెరువును ఆదివారం తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి, సీఐ వెంకట్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ నర్సయ్యలు పరిశీలించారు. నిమజ్జనంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

ప్రారంభమైన భవాని దీక్షలు

మేడ్చల్: దసరా దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారి భక్తులు మండల కాలం పాటు చేసే భవాని దీక్షలు ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం పట్టణంలోని గడిమైసమ్మ ఆలయంలో పలువురు దీక్షలు తీసుకుని పూజలు చేశారు. ఆలయంలో నవరాత్రులు ముగిసే వరకు ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం తదితర కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఆలయ సిబ్బంది తెలిపారు.

30న మేడ్చల్‌లో కవి సమ్మేళనం



సమావేశంలో పాల్గొన్న జాగృతి నాయకులు

మేడ్చల్: జిల్లా జాగృతి ఆధ్వర్యంలో ఈనెల 30న మేడ్చల్‌లో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కవి సమ్మేళన సమన్వయకర్త డాక్టర్ సూర్యప్రకాష్ తెలిపారు. పట్టణంలోని స్ఫూర్తి కళాశాలలో ఆదివారం నిర్వహించిన జాగృతి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో కవితాంజలి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని కవులందరూ ఈ సమ్మేళనంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్, లత, వసంత, శారద, సంజీవరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో రెండు గేదెలు మృతి

ఘట్‌కేసర్: మండలంలోని నారపల్లికి చెందిన శివకుమార్‌కు చెందిన 3 పాడి గేదెలు శనివారం రాత్రి జోడిమెట్లలో రోడ్డు దాటుతుండగా బస్సు ఢీకొట్టింది. దీంతో 2 గేదెలు అక్కడికి అక్కడే మృతి చెందాయి. మరో గేదెకు గాయాలయ్యాయి. కేసు దర్యాప్తులో ఉంది.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

దండాలు దండాలు అమ్మోరు తల్లో..

మేడ్చల్/కీసర: మండల కేంద్రమైన కీసరలో ఆదివారం బోనాల కనుల పండువగా జరిగాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తునఆలయాలకు పోటెత్తారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం ఫలహారం బండ్ల ఊరేగింపు అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ బోనాల ఉత్సవాలలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బండారు రమాదేవి, ఎంపీపీ సుజాత, సర్పంచ్ చినింగని గణేష్, ఎంపీటీసీ సభ్యులు, ఉపసర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయం వద్ద పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.



కీసర గ్రామంలో అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న మహిళలు



అక్బార్జాపేట్‌లోని అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



బోనాలతో బైలెల్లిన భక్తులు



కీసరలోని అమ్మవారి ఆలయం కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే

జోఓ.59 కింద స్థలాలను రిజిస్ట్రేషన్ చేయండి

ఘట్‌కేసర్: జీఓ నంబర్ 59 ప్రకారం తమ ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించాలని మండలంలోని పోచారం గ్రామస్తులు కోరుతున్నారు. జీవో వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇంత వరకు అమలు కాలేదన్నారు. రిజిస్ట్రేషన్ చేయడంలో జరుగుతున్న అలసత్వంపై సీఎం కేసీఆర్‌కు ఫిర్యాదు చేస్తామనిన్నారు. పోచారం గ్రామంలోని సర్వేనంబర్.35లోని ప్రభుత్వ భూమిలో నివాసముంటున్న సుమారు 30 మందికి జీవో.59 వర్తిస్తుంది. దీంతో వారు తమ ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేయాలని రెవెన్యూ అధికారులకు దరఖాస్తుతో పాటు రుసుము కూడా చెల్లించారు. గత జులై 7న ఒక్కో ఇంటి నుంచి రూ.10 వేల చొప్పున ఆ గ్రామ అధికార పార్టీ నాయకుడు తీసుకుని రిజిస్ట్రేషన్ చేయించారు. ప్రస్తుతం 12 మంది గ్రామస్తులు అలాగే మిగిలి ఉన్నారు. తామంతా నిరుపేదలమని డబ్బులు ఇవ్వలేకనే ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకుని నివాసిస్తున్నామని తెలిపారు. తమ స్థలాలను సైతం వెంటనే రిజిష్ట్రేషన్ చేయించి ఇవ్వాలని కోరుతున్నారు.



పోచారం గ్రామపంచాయతీ కార్యాలయం

టీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు

ఘట్‌కేసర్: టీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ప్రతాపసింగారంలో బీజేపీ జిల్లా నాయకుడు మెట్టు నర్సింహరెడ్డితో పాటు పలువురు టీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు భారీగా టీఆర్‌ఎస్‌లో చేరుతున్నాని తెలిపారు. కాళేశ్వర్ ప్రాజెక్టు ద్వారా మంచి నీటిని మేడ్చల్ నియోజవర్గ ప్రజలకు అందజేస్తామన్నారు. దీనికి సంబంధించిన పర్యవరణ అనుమతి కోసం ఈనెల 22న శామీర్‌పేట్‌లోని తుర్కపల్లిలో పబ్లిక్ హియరింగ్ ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్‌గౌడ్, నెల్లుట్ల సంజీవ, శ్రీశైలం, పోచారం సర్పంచ్ లక్ష్మీనారాయణ, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, కుమార్, హరిప్రసాద్, జగన్‌మోహన్‌రెడ్డి, శంకర్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మెట్టు నరసింహరెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి


మేడ్చల్‌లో రాజీవ్‌గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


దేవరయాంజాల్‌లో..


దమ్మాయిగూడా గ్రామంలో....

మేడ్చల్/శామీర్‌పేట్/కీసర/ఘట్‌కేసర్ టౌన్/జవహర్‌నగర్: జోన్ పరిధిలో భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఘట్‌కేసర్ పట్టణంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల మహేశ్‌గౌడ్ స్థానిక కమ్యూనిటీ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జవహర్‌నగర్ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్, కీసర మండల అధ్యక్షుడు మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మేడ్చల్ మండల అధ్యక్షుడు వరదారెడ్డి, యూత్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం


మౌనిక(ఫైల్)

జవహర్‌నగర్: ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్‌లోని రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన సూరంపల్లి మౌనిక(22) ఈనెల 17న ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించ లేదు. దీంతో వారు ఆదివారం జవహర్‌నగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామంలో 40వేల మొక్కలు నాటుతాం


నాటిన మొక్కకు నీళ్లు పోస్తున్న సర్పంచ్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర: నాగారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన హరితహారంలో సర్పంచ్ కౌకుట్ల చంద్రారెడ్డి వివిధ కాలనీల్లో మొక్కలు నాటారు. గ్రామంలో ఇప్పటి వరకు 32 వేల మొక్కలను నాటడంతోపాటు, వాటికి ట్రీగార్డుల ఏర్పాటు చేశామన్నారు. హరితహారం పథకంలో నాగారం గ్రామాన్ని జిల్లాలోనే నంబర్ వన్‌గా ఉంచేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బిజ్జశ్రీనివాస్, గ్రామ కార్యదర్శి వెంకటేరెడ్డి, నేతలు దివ్యాదయాకర్, నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శభాష్ మహేశ్

హరితహారంపై ప్రచారం చేస్తున్న దివ్యాంగుడు మహేశ్

ఘట్‌కేసర్: సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారం పథకంపై ఊరూరా ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నాడు ఓ దివ్యాంగుడు. శామీర్‌పేట్ మండలంలోని లింగాపూర్ తాండకు చెందిన దివ్యాంగుడు మహేశ్ తన బైక్‌పై హరితహారంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని ప్రతాపసింగారంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మహేశ్ అభినందించారు. 37 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి ప్రచారం చేయడానికి నిర్ణయించుకున్న మహేశ్ ప్రతి రోజు 24 కిలోమీటర్లు ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడికెళ్లిన టీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు భోజనం, వసతి కల్పిస్తున్నట్లు మహేశ్ తెలిపారు. అతను దివ్యాంగుల క్రీడా అసోసియేషన్‌కు రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షునిగా ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుటం పురుషోత్తం, టీఆర్‌ఎస్ నాయకులు కొండల్‌రెడ్డి, కందులకుమార్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బొక్కప్రభాకర్‌రెడ్డి, రమేష్, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



హరితహారంపై ఊరూర ప్రచారం చేస్తున్న దివ్యాంగుడు మహేష్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే

ప్రశాంతంగా సాక్షర భారత్ పరీక్షలు

కీసర: సాక్షర భారత్ సెంటర్‌లో చదువుకొని కోర్సు పూర్తి చేసుకున్న వారికి ఆదివారం పరీక్షలు నిర్వహించారు.

ఘట్‌కేసర్ టౌన్: ఘట్‌కేసర్ మండలంలోని సాక్షరభారత్ అభ్యాసకులకు ఆదివారం 15వ పరీక్ష నిర్వహించారు. అంకుషాపూర్‌లో 30 మంది, అవుషాపూర్‌లో 30, ఏదులాబాద్‌లో 40, ఘట్‌కేసర్‌లో 40, కొర్రెముల్‌లో 30, కొండాపూర్‌లో 30, ఎన్ఎఫ్‌సీనగర్‌లో 40, పోచారంలో 40, వెంకటాపూర్‌లో 20, యంనంపేటలో 20 మంది పరీక్షలు రాసినట్లు సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ అరుణ్‌కుమార్ తెలిపారు.

మెగా వైద్య శిబిరానికి స్పందన


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

సుభాష్‌నగర్: అత్యధిక మురికివాడలు ఉన్న నియోజకవర్గంలో ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని, అందుకు ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు ముందుకు రావాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. గాజులరామారం మహదేవపురంలో ఉన్న శ్వేత మల్టీ స్పెషాలిటీ, డెంటల్ ఆస్పత్రి సౌజన్యంతో ఆదివారం మల్లారెడ్డినగర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో వైద్యులు శ్వేత, నాగరాజు, అజయ్, రోహిత్, కావ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు పోటెత్తిన భక్తులు


ఉద్దమర్రిలో ప్రత్యేక పూజలో భక్తులు


చీర్యాల లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో భక్తులు

శామీర్‌పేట్: శ్రావణమాస చివరి రోజు సందర్భంగా ఆదివారం ఉద్దమర్రిలోని అక్కన్నమాదన్నలు నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

కీసర: చీర్యాల లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. సత్యనారాయణ వ్రతం, సుదర్శన నారసింహ హోమం నిర్వహించారు.

ప్రతి ఒక్కరూ వాకింగ్ చేయాలి: డీసీ


10కే రన్‌లో పాల్గొన్న డీసీ

కుత్బుల్లాపూర్: నగరంలో నిర్వహించిన 10కే మారథాన్‌లో కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ నందగిరి సుధాంశ్ పాల్గొన్నారు. ఆదివారం గచ్చిబౌలిలో జరిగిన రన్‌లో సుధాంశ్ ఉత్సాహంగా పాల్గొని పరుగు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన రన్నింగ్ ప్రతి ఒక్కరికి ఎంతో ముఖ్యమని, అనారోగ్య సమస్యలు దూరం చేసే వాకింగ్, క్రీడలపై శ్రద్ధ చూపాలని సూచించారు.

ఇలాగైతే రోగాలు రావా?


121 బ్లాక్‌లో మ్యాన్‌హోళ్ల దుస్థితి

సుభాష్‌నగర్: సుభాష్‌నగర్ డివిజన్ రాజీవ్‌గృహకల్పలో పారిశుద్ధ్యం పడకేసింది. మ్యాన్‌హోళ్లను శుభ్రం చేసేవారే కరువయ్యారు. దీంతో చెత్తాచెదారం పేరుకుపోయి నెలల తరబడి మురుగు ఇళ్ల మధ్యనే ఏరులై పారుతోంది. ముఖ్యంగా బ్లాక్ నెంబరు 121 నుంచి 126 మధ్య పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. డ్రైనేజీ పొంగి అక్కడే నిలుస్తోంది. దీంతో కంపు భరించలేకపోతున్నారు. ఇటీవల వర్షాలు కూడా విస్తృతంగా కురుస్తుండడంతో దుర్గంధం ఎక్కువైంది. అసలే అంటువ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో గృహకల్ప వాసులు వణికిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జామైన మ్యాన్‌హోళ్లను శుభ్రం చేసి మురుగు సాఫీగా వెళ్లేలా చూడాలని కోరుతున్నారు.

జవహర్‌నగర్ సమస్యలను పరిష్కరించండి

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్‌రెడ్డి

జవహర్‌నగర్: నగరానికి సమీపంలో ఉన్న జవహర్‌నగర్ వాసులు దుర్భర జీవితాలను గడుపుతున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం సంతోష్‌నగర్‌లో పర్యటించి కాలనీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం కేవలం ప్రకటనలతోనే కాలం గడుపుతోందని విమర్శించారు. చిన్నపాటి వర్షానికే కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షపు నీరు వెళ్లడానికి సరైన ఔట్‌లెట్ లేకపోవడంతో మోకాలి లోతు నీరు నిలుస్తున్నాయి. అంతేకాకుండా సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేక ఈగలు దోమలతో సావాసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని కాలనీలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జవహర్‌నగర్ లీగల్ అడ్వైజర్ బీవీ ఇమ్మాన్యుయేల్, మాజీ అధ్యక్షుడు అశోక్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు మహేందర్ యాదవ్, రాంబాబు, ఉపాధ్యక్షుడు కమల్, మహిళా అధ్యక్షురాలు ధనమ్మ, నాయకులు ఖాజా మోహినుద్దీన్, బల్లి చంద్రమౌళి, సురేష్, వెంకన్న, రాజు, రేణుకలతో పాటు తదితరులున్నారు.


సంతోష్‌నగర్‌లో మోకాలి లోతు నీటిలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లి

సాక్షి కుత్బుల్లాపూర్
హైదరాబాద్
సోమవారం | ఆగస్టు | 21 | 2017



న్యూస్ బాక్స్


నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

దుండిగల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా డీపోచంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ భాస్కర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. గాగిల్లాపూర్, చర్చిగాగిల్లాపూర్, గాగిల్లాపూర్ తండా, దుండిగల్, నాగులూరు, దుండిగల్ తండా-1, 2, సారెగూడెం, డీపోచంపల్లి, గండిమైసమ్మ చౌరస్తా, సర్వే నెంబరు 120, బహదూర్‌పల్లి, సూరారం, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

డీజేల వాడకంపై నిషేధం ఎత్తివేయలేదు: సీఐ

జగద్గిరిగుట్ట: ఉత్సవాలు ..వేడుకల్లో డీజేల వాడకంపై నిషేధం కొనసాగుతోందని బాచుపల్లి సీఐ బాలక్రిష్టారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కొంత మంది సోషల్ మీడియాలో డీజేల వాడకంపై నిషేధం ఎత్తి వేశారని, హైకోర్టు అనుమతి ఇచ్చిందని తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. ఎవరైనా డీజేలు ఏర్పాటు చేస్తే వారిపై సెక్షన్లు 290, 188ల ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు చేపడతామని, వాహనాలను సైతం సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ఇలాగైతే రోగాలు రావా?



సూరారం రాజీవ్‌గృహకల్పలోని 121 బ్లాక్‌లో మ్యాన్‌హోళ్ల దుస్థితి

సుభాష్‌నగర్: సుభాష్‌నగర్ డివిజన్ రాజీవ్ గృహకల్పలో పారిశుద్ధ్యం పడకేసింది. మ్యాన్‌హోళ్లను శుభ్రం చేసేవారే కరువయ్యారు. దీంతో చెత్తాచెదారం పేరుకుపోయి నెల తరబడి మురుగు ఇళ్ల మధ్యనే ఏరులై పారుతోంది. ముఖ్యంగా బ్లాక్ నెంబరు 121 నుంచి 126 మధ్య పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. డ్రైనేజీ పొంగి అక్కడే నిలుస్తోంది. దీంతో కంపు భరించలేకపోతున్నారు. ఇటీవల వర్షాలు కూడా విస్తృతంగా కురుస్తుండటంతో దుర్గంధం ఎక్కువైంది. అసలే అంటువ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో గృహకల్ప వాసులు వణికిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జామైన మ్యాన్‌హోళ్లను శుభ్రం చేసి మురుగు సాఫీగా వెళ్లేలా చూడాలని కోరుతున్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

స్టోర్ రూమ్‌గా కమ్యూనిటీ హాలు!

సంక్షేమ సంఘం నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగా లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. ఇదే అదునుగా భావించిన ఓ కాంట్రాక్టర్ కమ్యూనిటీ హాలును దర్జాగా స్టోర్ రూమ్‌గా మార్చేశాడు. భగత్‌సింగ్‌నగర్‌లోని కమ్యూనిటీ హాలుపై కథనం.

- ప్రజాధనం వృథా
- పట్టించుకోని అధికారులు



కమ్యూనిటీ హాలులో ఓ వైపు జిమ్, మరోవైపు కల్యాణ మంటపం సామాన్లు ఉంచిన దృశ్యం



భగత్‌సింగ్‌నగర్ కమ్యూనిటీ హాలు

చింతల్: చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాలును నిర్మించారు. సంక్షేమ సంఘం నేతల నిర్లక్ష్యం కారణంగా ఇది తాగుబోతులకు అడ్డాగా మారింది. రాత్రి సమయాల్లో స్థానికంగా ఉండే కొందరు మందుబాబులు ఇక్కడకు వచ్చి మద్యం సేవించి ఖాళీ సీసాలను పక్కన ఉన్న ఇళ్లపై విసిరేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిఘా ఏర్పాటు చేశారు.

రూ. 3 లక్షలతో పునర్నిర్మాణం..

భగత్‌సింగ్‌నగర్ కమ్యూనిటీ హాలును రూ. 3 లక్షలతో గత సంవత్సరం పునర్నిర్మాణానికి కార్పొరేటర్ రషీదాబేగం శంకుస్థాపన చేశారు. పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ పనులు అసంపూర్తిగా వదిలేశాడు. కమ్యూనిటీ హాలు ఆవరణలో బండలు, స్లాబ్‌పైన చేపట్టాల్సిన పనులు అర్ధంతరంగా నిలిపివేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణానికి చేపట్టిన రూ.10 లక్షలు, పునర్నిర్మాణానికి రూ.3.50 లక్షల ప్రజాధనం దుర్వినియోగమైందని ప్రజలు వాపోతున్నారు.

స్టోర్ రూమ్‌గా మార్చిన కాంట్రాక్టర్..

కమ్యూనిటీ హాలు ఆవరణలో రూ.1.70 కోట్లతో మోడ్రన్ కల్యాణ మండపానికి గత సంవత్సరం ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ రషీదాబేగం శంకుస్థాపన చేశారు. పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ తన వస్తు సామగ్రిని ఇందులో భద్రపరిచాడు.

ప్రారంభం కాని జిమ్

తెలంగాణ ప్రభుత్వం రూ.6.30 లక్షలతో ప్రతి డివిజన్‌లో మోడ్రన్ జిమ్‌ను ఏర్పాటు చేసింది. ఈ జిమ్‌ను చింతల్ డివిజన్ పరిధి కింద భగత్‌సింగ్‌నగర్ కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేశారు. నేటికి రెండేళ్లు కావస్తున్నా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రారంభానికి నోచుకోలేదు. కమ్యూనిటీ హాలులో ఓ వైపు జిమ్ సామాన్లు.. మరోవైపు కల్యాణ మంటప నిర్మాణ సామగ్రి ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, సంక్షేమ సంఘ ప్రతినిధులు కల్పించుకొని కమ్యూనిటీ హాలుపై శ్రద్ధచూపి అసాకర్యాలను తొలగించి వినియోగంలోకి తీసుకురావాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పేదల పెన్నిధి రాజీవ్‌గాంధీ



రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

సూరారం: పేద ప్రజల అభివృద్ధి కోసం నాడు ప్రధానిగా రాజీవ్‌గాంధీ ఎన్నో పథకాలు అమలుపరిచారని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. రాజీవ్‌గాంధీ 73వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం షాపూర్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ సేవలు నేటికీ ఈ దేశ ప్రజలు మరువరని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కేవలం కార్పొరేట్ స్థాయి వర్గాలకే కొమ్ము కాసే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తిరిగి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ యూత్ అధ్యక్షుడు బండి శ్యాంగౌడ్, డివిజన్ అధ్యక్షుడు గుబ్బల లక్ష్మీనారాయణ, సుంకరి సాయిప్రతాప్, సీనియర్ కాంగ్రెస్ నేత అవిజె జేమ్స్, నిజాంపేట ఉప సర్పంచ్ ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మెగా వైద్య శిబిరానికి స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

సుభాష్‌నగర్: అత్యధిక మురికివాడలు ఉన్న నియోజకవర్గంలో ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని, అందుకు ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు ముందుకు రావాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. గాజులరామారం మహదేవపురంలో ఉన్న శ్వేత మల్టీ స్పెషాలిటీ, డెంటల్ ఆస్పత్రి సౌజన్యంతో ఆదివారం మల్లారెడ్డినగర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. బీపీ, షుగర్, చర్మ వ్యాధులు, డెంటల్, న్యూరో, బోన్స్, జుట్టు రాలడం తదితర సమస్యలపై 421 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. శిబిరంలో వైద్యులు శ్వేత, నాగరాజు, అజయ్ రాయుడు, రోహిత్, కావ్య, నాయకులు అంజన్‌గౌడ్, ఇంద్రసేన గుప్త తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ వాకింగ్ చేయాలి: డీసీ



10కె రన్‌లో పాల్గొన్న డీసీ

కుత్బుల్లాపూర్: నగరంలో నిర్వహించిన 10 కె మారథాన్‌లో కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ నందగిరి సుధాంశ్ పాల్గొన్నారు. ఆదివారం గచ్చిబౌలిలో జరిగిన రన్‌లో సుధాంశ్ ఉత్సాహంగా పాల్గొని పరుగు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన రన్నింగ్ ప్రతి ఒక్కరికి ఎంతో ముఖ్యమని, అనారోగ్య సమస్యలు దూరం చేసే వాకింగ్, క్రీడలపై శ్రద్ధ చూపాలని సూచించారు.

హైదరాబాద్ | సోమవారం | ఆగస్టు | 21 | 2017
సాక్షి

అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి



కమ్యూనిటీ హాలు భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: అభివృద్ధి కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నిజాంపేట జర్నలిస్ట్ కాలనీలో రూ.10 లక్షల నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీల యాదవ్, ఎంపీటీసీ మేకల వెంకటేశం, టీఆర్ఎస్ నేత ధన్‌రాజ్ యాదవ్, లాలయ్య, ఎల్లారెడ్డి తదితరులు ఉన్నారు. చంద్రాగనర్ నూతన కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులను ఎమ్మెల్యే వివేకానంద్, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ రఫీలు సన్మానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు. కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ రషీదా బేగం భగత్‌సింగ్‌నగర్, రోడామేస్త్రీనగర్, ఎన్ఎల్‌బీ నగ ర్‌లలో ఇంటింటికి తిరిగి 20 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఎన్ఎల్‌బీనగర్‌లో రూ.10 లక్షలతో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ హాలు భవన నిర్మాణానికి ఎమ్మెల్యే, కార్పొరేటర్లు శంకుస్థాపన చేశారు.

మట్టి గణపతే.. మహా గణపతి..



కూకట్‌పల్లిలో అమ్మకానికి ఉంచిన మట్టి గణపతులు



కుత్బుల్లాపూర్‌లో గణనాథులు

వినాయక చవితి నవరాత్రులు సమీపిస్తుండటంతో గణపతి ప్రతిమలు సిద్ధమయ్యాయి. పర్యవరణ పరిరక్షణపై అవగాహన పెరగడంతో మట్టి గణపతులను అధిక సంఖ్యలో అమ్మకానికి ఉంచారు. మట్టి గణపతులు రాజోలు నుంచి దిగుమతి అవగా.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు మహారాష్ట్ర నుంచి తెప్పించినట్లు అమ్మకపుదారులు తెలిపారు. కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లిలలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న గణనాథులు.

– కుత్బుల్లాపూర్

తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలుడు



తల్లిదండ్రులకు బాలుడిని అప్పగించిన పోలీసులు

దుండిగల్: తప్పిపోయిన బాలుడు కొన్ని గంటల వ్యవధిలోనే తల్లిదండ్రుల చెంతకు చేరాడు. వివరాలు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతికి చెందిన తిరుపతిరావు, లక్ష్మిల కుమారుడు ప్రవీణ్ (6) కు పుట్టుకతోనే మూగ. కాగా తిరుపతిరావు తల్లిదండ్రులు బొల్లారంలో ఉంటున్నారు. రెండు వారాల క్రితం తల్లిదండ్రులను చూసేందుకు తిరుపతిరావు కుటుంబ సమేతంగా బొల్లారం వచ్చాడు. ఇదిలా ఉండగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మల్లంపేట గ్రామంలో బాలుడు ఏడుస్తూ కనిపించాడు. గమనించిన గ్రామస్తులు బాలుడిని వివరాలు అడుగగా ఎలాంటి సమాధానం చెప్పలేకపోయాడు. దీంతో దుండిగల్ పోలీసులకు సమాచారం అందించగా బాలుడిని స్టేషన్‌కు తీసుకువచ్చారు. వెంటనే పోలీసులు బాలుడి ఫొటోను మిగతా పోలీస్‌స్టేషన్లకు ఆన్‌లైన్‌లో పంపించారు. అదే సమయంలో బాలుడి కోసం వెతుకుతూ తిరుపతిరావు, లక్ష్మిలు బాచుపల్లి స్టేషన్‌కు వెళ్లగా వారి కుమారుడు దుండిగల్ పోలీసుల సంరక్షణలో ఉన్నాడని తెలిసింది. వెంటనే అక్కడికి వెళ్లి తమ కుమారుడిని ఇంటికి తీసుకువెళ్లారు. పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలు



రంగ శ్రీనివాస్‌గౌడ్‌ను పూలమాలతో సత్కరిస్తున్న గాంధీనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధి రహీముద్దీన్

చింతల్: రంగారెడ్డినగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రంగ శ్రీనివాస్‌గౌడ్ 46వ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గాంధీనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు రహీముద్దీన్ ఆధ్వర్యంలో ఆయనతో కేక్ కట్ చేయించారు. జల్దా రాఘవులు, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బక్క శంకర్‌రెడ్డి, సెన్సార్ బోర్డు సభ్యుడు నందనం దివాకర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కాంతారావు, గాంధీనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొని పుట్టిన రోజు శుభాకాంక్షలు ఆయనకు తెలియజేశారు.

హామీలకే పరిమితమైన కమ్యూనిటీ హాలు పునర్నిర్మాణం



ఇందిరాగాంధీనగర్‌లో శిథిలమైన కమ్యూనిటీ హాలు

చింతల్: రంగారెడ్డినగర్ డివిజన్ ఇందిరా గాంధీనగర్‌లో కమ్యూనిటీ హాలు శిథిలావస్థకు చేరుకుంది. రేకులు పెచ్చు కావడంతో ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇందులోనే మహిళా సంఘం, స్థానిక టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, జిమ్‌ను నిర్వహిస్తున్నారు. శిథిలావస్థకు చేరడంతో ప్రస్తుతం జిమ్‌ను వినియోగించడం లేదు. భవనం గోడలు పెచ్చులూడడంతో మహిళా సంఘాలు తమ ఇళ్లల్లోనే సమావేశాలు నిర్వహించుకుంటున్నారు. గత సంవత్సరం ఇందిరా గాంధీనగర్‌లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్‌లు ప్రారంభోత్సవాలు చేశారు. ఇదే సమయంలో మహిళా సంఘాలు, సంక్షేమ సంఘం నేతలు శిథిలమైన కమ్యూనిటీ హాలును చూపించారు. స్పందించిన వారు త్వరలోనే కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కాని నేటికి సంవత్సరం గడుస్తున్నా భవన నిర్మాణానికి ఒక్క అడుగూ ముందుకు పడకపోవడంతో మహిళా సంఘం సభ్యులు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బోరు వేశారు.. కనెక్షన్ మరిచారు..



గుబురుగుట్టలో ప్రారంభానికి నోచుకోని బోరు

చింతల్: ప్రజల నీటి కష్టాలు తీర్చేందుకు వేసిన బోర్లు సంవత్సరాలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోవడం లేదు. రంగారెడ్డినగర్ డివిజన్ గిరినగర్‌లో 2015 అక్టోబరులో స్థానికంగా ఉన్న వినాయక ఆలయం వద్ద బోరు వేశారు. అయితే దానికి విద్యుత్ కనెక్షన్ ఇప్పటి వరకు ఇవ్వలేదు. దీంతో బోరు వేసినా తమ నీటి కష్టాలు తీరడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బోరును అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

కాకతీయనగర్ నూతన కార్యవర్గం



కాకతీయనగర్ నూతన కార్యవర్గ సభ్యులు వీరే..

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ డివిజన్ కాకతీయనగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సూర రవీందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా స్వామిగౌడ్‌లను ఎన్నుకున్నట్లు సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. పూర్తిస్థాయి కార్యవర్గాన్ని త్వరలోనే ఎన్నుకుంటామని నూతన అధ్యక్షుడు రవీందర్‌గౌడ్ 'సాక్షి'కి తెలిపారు. కాలనీ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని, ప్రజలు సహకరించాలని కోరారు.

27న వైద్య శిబిరం

దుండిగల్: మానవ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 27న బౌరంపేటలోని ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. శిబిరంలో సాధారణ, డయాబెటిక్, కంటి, కీళ్లు, ఎముకలు, చిన్నపిల్లలు, స్త్రీల వ్యాధులు, దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తామని తెలిపారు. స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

24న విద్యార్థులకు వినాయక విగ్రహాల తయారీ పోటీలు

దుండిగల్: వినాయక చవితిని పురస్కరించుకొని ఈనెల 24న 10వ తరగతి లోపు విద్యార్థులకు మట్టితో వినాయక ప్రతిమల తయారీ పోటీ నిర్వహిస్తున్నట్లు గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. దుండిగల్ గ్రామంలో శ్రీ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 10 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, చివరి రోజు విజేతలకు బహుమతులను అందజేస్తామని తెలిపారు.

ఆదమరిస్తే.. అంతే..



ఈపీఈ ప్రాసెస్ ఎదురుగా ధ్వంసమైన మ్యాన్‌హోల్

చింతల్: ఇలా అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా మాకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గాంధీనగర్ పారిశ్రామికవాడలోని పలు ప్రధాన రోడ్లపై భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు శిథిలమయ్యాయి. అయినా వాటిని బాగుచేయడం లేదు. మూతలు ఏర్పాటు చేయడం లేదు. ఐడీపీఎల్ జగద్గిరిగుట్ట ప్రధానదారిలోని గాంధీనగర్ పారిశ్రామికవాడలోని ఈపీఈ ప్రాసెస్ పరిశ్రమ ఎదురుగా సుమారు ఆరు నెలల క్రితం భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ మూత ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. రోడ్డు పక్కన ఉండడంతో ఆదమరిస్తే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది. వెంటనే బాగుచేయాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. వాహనదారుల పాలిట శాపం



మ్యాన్‌హోల్ పరిస్థితి

కుత్బుల్లాపూర్: అధికారుల నిర్లక్ష్యంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుత్బుల్లాపూర్ పరిధి చింతల్ రాంరెడ్డినగర్ హనుమాన్ టెంపుల్ సమీపంలో మ్యాన్‌హోల్ మరమ్మతుల కోసం వారం క్రితం గుంత తవ్వారు. అయితే నాటి నుంచి నేటి వరకు అక్కడ రిపేరు పనులు చేస్తూ... ఆపుతూ వస్తున్నారు. దీంతో అటుగా వెళ్లే వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికుడు వంశీ కృష్ణ పేర్కొన్నారు.

సాక్షి ఉప్పల్
హైదరాబాద్
సోమవారం । ఆగస్టు । 21 । 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

ఉప్పల్: 97053 48172, ఏఎస్‌రావునగర్: 99511 36595
కాప్రా: 97053 47198, బోడుప్పల్: 97053 47203
రామంతాపూర్: 90102 00203, నాచారం: 97054 44097
కుషాయిగూడ: 98482 67088, మల్లాపూర్: 90100 15503
హబ్సిగూడ: 9849460939, మేడిపల్లి: 90100 15963

న్యూస్ బాక్స్

తీజ్ పండగ ముగింపు ఉత్సవాలు



తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలు

బోడుప్పల్: బోడుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని ప్రొ. జయశంకర్ కాలనీలో ఆదివారం బంజారా సేవ సంఘం ఆధ్వర్యంలో తీజ్ పండుగ ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకట్రాం, ప్రధాన కార్యదర్శి రాంకోటి, సభ్యులు వాచ్యా నాయక్, భిక్షపతి, మహిళలు పాల్గొన్నారు.

శంకుస్థాపన



కమ్యూనిటీహాల్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్ జాహీద్‌నగర్‌లో రూ.8.4 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీహాల్‌కు ఆదివారం ఎమ్మెల్యే ప్రభాకర్ కార్పొరేటర్ గోపు సరస్వతితో కలిసి శంకుస్థాపన చేశారు. టీఆర్ఎస్ నాయకులు గోపు సదానంద్, బీజేపీ నాయకులు బాలచందర్, పర్వేష్‌కుమార్, ఉమేష్‌సింగ్, ఉపేందర్‌రెడ్డి, సురేష్ కుమార్, యాదగిరి కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం



పాలాభిషేకం నిర్వహిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: సీఎం కేసీఆర్‌కు అగ్రికల్చర్ లీడర్‌షిప్ 2017 అవార్డు రావడం తెలంగాణకే గర్వకారణమని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వార్డు కార్యాలయం వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రాపోలు సతీష్, అల్తాఫ్, కుంటి కృష్ణ, హమాలీ శ్రీను, రాఘవచారి, జీవర్‌రెడ్డి, శ్రీను, పాండు, శోభ, అండాలు, లక్ష్మీ, సుశీల పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

వీధి కుక్కల విజృంభణ

కుక్క కాటు బాధితులు చిన్నారులు, వృద్ధులే ఎక్కువ

రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్ల పరిధిలోని రామ్‌రెడ్డినగర్, వెంకట్‌రెడ్డినగర్, శ్రీనగర్ కాలనీ, రామ్‌శంకర్‌నగర్, వివేక్‌నగర్, ఓల్డ్ రామంతాపూర్, రాజేంద్రనగర్, నేతాజీనగర్, ఇందిరానగర్, ప్రగతినగర్ తదితర ప్రాంతాల్లో వీధి కుక్కలు విజృంభిస్తున్నాయి. కుక్కలకు యాంటీ రాబిస్ వ్యాక్సిషన్ వేసే విధంగా, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించేలా స్థానిక ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

-రామంతాపూర్



వీధుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు (ఫైల్)

చిన్నారులు, వృద్ధులే టార్గెట్‌గా..

ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారులను, నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధులను టార్గెట్ చేసుకొని వెంబడించి వీధి కుక్కలు కరుస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మే లో కామాక్షీపురంలో ఇంటి ముందు ఆడుకుంటున్న నలుగురు చిన్నారులతో పాటు దారి వెంట వెళ్తున్న వృద్ధులపై కుక్కలు దాడి చేశాయి.


కుక్క కరిస్తే ప్రాథమిక చికిత్సలు ఇలా..



కుక్క కరవగానే కరిచిన గాయాన్ని నల్ల కింద ఉంచి నీళ్ల ఆన్ చేసి సబ్బుతో కడిగి గాయంపై డెటాల్ వంటి యాంటీ సెప్టిక్ మందులు వేయడం మంచిది. కుక్క కాటు గాయానికి కుట్లు వేయడం కానీ, యాంటిమెంట్ పూయడం కానీ చేయకూడదు. రేబీస్ వ్యాధి అనేది ఒక అంటు వ్యాధిలాంటిది. ఒకరికి సోకితే ఇరుగు పొరుగు వారికి, ఇంట్లో వారికి కూడా సోకే ప్రమాదం ఉందన్నారు.

-డా.అంబిక, రామంతాపూర్ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి

కుక్కలను నియంత్రించాలి



వీధుల్లో గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్కలను జీహెచ్ఎంసీ సిబ్బంది పట్టుకువెళ్తున్నారు కానీ వాటిని తిరిగి పట్టుకున్న చోటే వదలడంతో సమస్య మరింత తీవ్రమవుతుంది. దీంతో కుక్కల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. వీటిని నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలి.

-గాదే సత్యనారాయణ, శ్రీనివాసపురం

బయటకు వెళ్లాలంటే భయంగా ఉంది



మార్కెట్‌కు కానీ ఇతర పనులకు బయటకు వెళ్లాలంటే భయంగా ఉంది. ఏ కుక్క ఎటు నుంచి వచ్చి కరుస్తుందోనని బిక్కుబిక్కుమంటున్నారు. రాత్రి అయిందంటే చాలు కుక్కలు గుంపులు గుంపులుగా రోడ్ల మీద తిష్టవేస్తున్నాయి. పట్టుకుపోతున్న కుక్కలకు యాంటీ రేబీస్ వ్యాక్సిన్ ఇవ్వడమే కాకుండా కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహిస్తే ఫలితం ఉంటుంది.

-సీమ అశోక్, రాజేంద్రనగర్

పార్టీ కోసం కష్టపడే వారికి పదవుల్లో ప్రాధాన్యం



సోమయ్యగౌడ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

రామంతాపూర్: ఉప్పల్ నియోజకవర్గంలో బీజేపీ అభివృద్ధికి కృషి చేసిన వారికి పార్టీ పదవుల నియామకాల్లో ప్రాధాన్యం ఉంటుందని ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. ఆదివారం రామంతాపూర్ నెహ్రూనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హబ్సిగూడ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పూజారి సోమయ్యగౌడ్‌ను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలో రావడం ఖాయమన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో బూత్ స్థాయి నుంచి పార్టీని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన తెలిపారు. బీజేపీ నేతలు రవీందర్‌రెడ్డి, సోమశేఖర్‌గౌడ్, శ్రీనివాసాచారి, రఘు, లింగమయ్య పాల్గొన్నారు.

ఉత్సవాలు వైభవంగా జరిగేందుకు కృషి



మాట్లాడుతున్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవరెడ్డి

ఉప్పల్: వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగేందుకు మండప నిర్వాహకులు అంతా కృషి చేయాలని అందుకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవరెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్, సమితి సెంట్రల్ కమిటీ మెంబర్ నాయిని బుచ్చిరెడ్డిలు అన్నారు. ఈ మేరకు ఉప్పల్‌లోని కొమ్మిడి కృష్ణారెడ్డి గార్డెన్‌లో ఉప్పల్, చిలుకానగర్ శాఖల కన్వీనర్ మారినేని ఫణీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండప నిర్వాహకుల ప్రత్యేక సమావేశంలో వారు పలు సలహా సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో సమితి సలహాదారులు గోరిగే కృష్ణ, ధర్మారెడ్డి, మహంకాళీ లక్ష్మణ్, రేవెల్లి రాజు, ఈగ శ్రీనివాస్, రావుల బాలకృష్ణ, రమేష్‌గౌడ్, బాల్‌చందర్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకుందాం

ఉప్పల్: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కాప్రా విభాగం ఆధ్వర్యంలో కాప్రా శ్రీనివాస్‌నగర్ కాలనీలో మండప నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండప నిర్వాహకులకు తగు సలహా సూచనలు అందజేశారు. అధికారుల నుంచి ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా ఉత్సవ సమితి దృష్టికి తీసుకురావాలని సభ్యులు కోరారు. కార్యక్రమంలో మల్లేష్ వంశరాజ్, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, ఐలయ్య పాల్గొన్నారు.



Complete Community

ఉప్పల్ హైదరాబాద్ | సోమవారం | ఆగస్టు | 21 | 2017 **13**




లక్ష గాజుల కుంకుమార్చన

బోడుప్పల్ పెంటారెడ్డి కాలనీలోని శ్రీ మతా నిమిషాంభిక దేవి అమ్మవారికి ఆదివారం సౌభాగ్యలక్ష్మి, సుమంగళి లక్ష్మి, లక్ష కుంకుమార్చనల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అమ్మ వారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, అమ్మవారికి అలంకరణ, గాజులతో అలంకరణ, లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రభాకర్ హాజరయ్యారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ రాచర్ల కేశవరావు, ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, కోశాధికారి నాంపల్లి రమేష్, సలహాదారులు వెంకటరత్నం, నకాస్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

– బోడుప్పల్

ఆధ్యాత్మికం

లక్ష తమలపాకులతో ప్రత్యేక పూజలు

మల్లాపూర్: ఓల్డ్ మల్లాపూర్ శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం లక్ష తమలపాకులతో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిచారు. అనంతరం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి హాజరై అభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



గణేష్ ఉత్సవ సమితి కమిటీ ఎన్నిక

మల్లాపూర్: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమతి ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ రేవెల్లి రాజు, నరేష్‌ల ఆధ్వర్యంలో ఆదివారం మల్లాపూర్ డివిజన్ గణేష్ ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. మల్లాపూర్ డివిజన్ కన్వీనర్‌గా కటార్ల భాస్కర్, కో కన్వీనర్‌లుగా శైలేష్‌రెడ్డి, యాదగిరిచారి, శ్రీనివాస్‌గౌడ్, దినేష్‌గౌడ్, రాజేష్‌లను ఎన్నుకున్నారు. త్వరలోనే గణేష్ మండపాల నిర్వహకులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.



వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన



బోడుప్పల్: సంఘమిత్ర వాకింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బోడుప్పల్ శ్రీసాయినగర్ కాలనీ వద్ద వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకపోతే ప్రమాదం జరిగినప్పుడు జరిగే నష్టాలను, హెల్మెట్ పెట్టుకుంటే ఉపయోగాలను గురించి వివరించారు. కార్యక్రమంలో సంఘమిత్ర వాకింగ్ ఫౌండేషన్ అధ్యక్షుడు వెంకటదాస్, ప్రధాన కార్యదర్శి సమ్మిరెడ్డి, సభ్యులు అబ్రహం లింకన్ పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

ఉప్పల్: చిలుకానగర్‌లో కామినేని ఆస్పత్రి, టీఆర్ఎస్ నాయకులు భాస్కర్‌రెడ్డిల సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ గోపు సరస్వతిలు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప్పల్ టీఆర్ఎస్ ఇన్‌చార్జి భేతి సుభాస్‌రెడ్డి, నాయకులు గోపు సదానంద్, కామినేని ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ప్రసాద్, గంగాదర్, శ్రీకాంత్‌లతో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు నరేందర్, ఎన్ఎన్.మూర్తి, ప్రభాకర్, నాగరాజు, రవీందర్‌రెడ్డి, విజయరాణి, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



ఉప్పల్ సర్కిల్ అధికారుల ఫోన్ నంబర్లు

డీసీ డాక్టర్ యాదగిరిరావు:	9704405335
ఈఈ కె.రాజయ్య:	7993354265
ఏఎంహెచ్‌వో ఉమాగౌరీ:	7995020441
ఏఈ ఎంటమాజీ కిషోర్:	8008050356
ఏసీపీ నాగిరెడ్డి:	8008556852
ఉద్యానవన శాఖ అధికారి మహేందర్:	8978780548
డీఈ నరేందర్‌గౌడ్:	9989930608
టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ మధు:	7995020409
టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ సురేందర్‌రెడ్డి:	9949994049
వాల్యుయేషన్ అధికారి దుర్గాప్రసాద్:	9963025506

పబ్లిక్ డిమాండ్

అధ్వానం..ప్రమాదం




బోడుప్పల్: బోడుప్పల్ శ్రీసాయిరాంనగర్ కాలనీ రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. కాలనీ ఏర్పడి 12 ఏళ్లు గడుస్తున్నా మెటల్ రోడ్లుగానీ, సీసీ రోడ్లు గానీ లేకపోవడంతో రాకపోకలు సాగించడం కష్టంగా ఉంది. కొన్ని రోడ్లు ఎగుడు దిగుడుగా ఉండటంతో తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇదే విషయమై అధికారుల దృష్టికి తీసుకెళినా పట్టించుకోవడం లేదు.

– తోటకూర శ్రీశైలంయాదవ్, కాలనీ అధ్యక్షుడు

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

అశోక్‌నగర్‌లో..అంధకారం




మల్లాపూర్: మల్లాపూర్ అశోక్‌నగర్‌లో పోల్ నంబర్ 3/902 గల విద్యుత్ స్తంభానికి 10 రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. విద్యుత్ అధికారులు స్పందించి అశోక్‌నగర్‌లో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలి.

– పేపర్ శ్రీను, అశోక్‌నగర్

(మల్లాపూర్ డివిజన్ వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

మరిన్ని పబ్లిక్ నల్లాలను ఏర్పాటు చేయాలి




మల్లాపూర్: ఓల్డ్ మల్లాపూర్‌లోని పలు బస్తీలకు మరిన్ని పబ్లిక్ నల్లాలను ఏర్పాటు చేయాలి. ఓల్డ్ మల్లాపూర్‌లో 8 నల్లాలు బిగించినప్పటికీ మిగతా బస్తీలకు సరిపోవడం లేదు. జల మండలి అధికారులు స్పందించి పబ్లిక్ నల్లాలను ఏర్పాటుచేసి నీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి.

– శ్రీకాంత్‌గౌడ్, మల్లాపూర్

(మల్లాపూర్ డివిజన్ వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.

వివరాలకు **97053 48172** నంబర్‌లో సంప్రదించండి.

వ్యక్తిగత శుభ్రతతోనే దోమల నివారణ సాధ్యం



హెచ్‌బీకాలనీలో.. మేయర్, గొల్లూరి



చిలుకానగర్‌లో..కార్పొరేటర్ గోపు సరస్వతి



ఉప్పల్‌లో.. కార్పొరేటర్ మేకల అనలారెడ్డి

మేయర్ బొంతు రామ్మోహన్

కుషాయిగూడ: పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించినప్పుడే దోమల నివారణ సాధ్యమవుతుందని గ్రేటర్ మేయర్ బొంతు రామ్మోహన్ అభిప్రాయపడ్డారు. ఆదివారం చర్లపల్లి, మీర్‌పేట్ –హెచ్‌బీకాలనీ డివిజన్లలో నిర్వహించిన ప్రపంచ దోమల దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. హెచ్‌బీకాలనీలో నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన కార్పొరేటర్ గొల్లూరి అంజయ్యతో కలిసి ప్రారంభించారు. జడ్‌సీ గంగాధర్‌రెడ్డి, కాప్రా సర్కిల్ డీసీ పంకజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రామంతాపూర్: జీహెచ్‌ఎంసీ ఉప్పల్ సర్కిల్ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ దోమల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రామంతాపూర్ వార్డు కార్యాలయం నుంచి వివిధ బస్తీల్లో, కాలనీల్లో దోమల నివారణపై అవగాహన ర్యాలీలో కార్పొరేటర్ గంధం జ్యోత్స్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దోమల నివారణ మన ఇంటి నుంచే మొదలు అవ్వాలని ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఎంటమాజీ విభాగం అధికారి అనిల్, సుదర్శన్‌తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో..


ఉప్పల్: ప్రపంచ దోమల నిర్మూలన దినోత్సవం సందర్భంగా చిలుకానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ గోపు సరస్వతి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంటమాలజీ అధికారి అనిల్, వార్డు సభ్యులు, టీఆర్‌ఎస్ నాయకులు గోపు సదానంద్, రాంపల్లి స్వప్న, భాస్కర్, మహమూద్ పాల్గొన్నారు.

ఉప్పల్‌లో..

ప్రపంచ దోమల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కార్పొరేటర్ మేకల అనలారెడ్డి అధికారులతో కలిసి కాలనీల్లో పాదయాత్ర చేస్తూ దోమల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఎంటమాలజీ అధికారులు లక్ష్మయ్య, వార్డు సభ్యులు ధనలక్ష్మి, నేతలు వేముల సంతోష్‌రెడ్డి, సుధాకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.


రామంతాపూర్..కార్పొరేటర్ గంధం జ్యోత్స్న

ఆకట్టుకుంటున్న సిల్క్ అండ్ కాటన్ ఎగ్జిబిషన్


సందర్శకులతో కిటకిటలాడుతున్న ఎగ్జిబిషన్

ఏఎస్‌రావునగర్: ఏఎస్‌రావునగర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సిల్క్ అండ్ కాటన్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్ కమ్ సేల్స్ సందర్శకులతో కిటకిటలాడుతుంది. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు అక్బర్ మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌లో ఉప్పాడ, చందేరి సిల్క్ శారీస్, కలమ్‌కారి, వెంకటగిరి సిల్క్ శారీస్, జైపూర్ బెడ్ షీట్స్, జైపూర్ లాక్ బ్యాంగిల్స్, జైపూర్ స్టోన్ జ్యూయలరీ తదితర వస్తువులు సరసమైన ధరలకు లభిస్తామని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10.30 నుంచి రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంటుందని వివరించారు.

పార్కు చేసిన బైక్ మాయం

కుషాయిగూడ: పార్కు చేసిన బైక్ మాయమైన సంఘటన ఆదివారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. కాప్రా, ఆదిత్యనగర్‌కు చెందిన ఎన్‌వీ రావు అనే వ్యక్తి అదే కాలనీలోని బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లాడు. ఈ క్రమంలో ఇంటి ముందు బైక్ పార్కు చేసి భోజనం చేసి వచ్చేలోగా బైక్ కనిపించలేదు. దీంతో ఆందోళన చెందిన ఆయన ఎక్కడ వెతికిన ఫలితం లేక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నాచారం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా అశోక్ ముదిరాజ్


అశోక్ ముదిరాజ్

నాచారం: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా నాచారం రాఘవేంద్ర నగర్‌కు చెందిన చిల్లా అశోక్ ముదిరాజ్ నియమితులైయ్యారు. ఉప్పల్ నియోజకవర్గం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ రేవెళ్ల రాజు ఆధ్వర్యంలో నాచారం హెచ్‌ఎంటీ నగర్ కాలనీలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. నాచారం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ కో కన్వీనర్లుగా అలూరి జనార్దన్, ఏర్పుల నాగరాజు, గద్ద క్రాంతి కిషోర్, ఊటుకూరి రాజేష్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రవింద్రారెడ్డి, రవినాయక్, మహేందర్, కిరణ్, శంకర్, శేషుకుమార్ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్‌గా లితిన్‌కుమార్


లితిన్‌కుమార్


సతీష్‌బాబు

ఏఎస్‌రావునగర్: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి డివిజన్ కన్వీనర్‌గా కమలానగర్‌లకు చెందిన లితిన్‌కుమార్‌ను నియమించారు. ఆదివారం కమలానగర్‌లో జరిగిన సమావేశంలో సమితి ఉప్పల్ నియోజకవర్గ కో కన్వీనర్ చల్లా ప్రభాకర్ ఈ మేరకు నియమకపత్రాన్ని అందజేశారు. ఉత్సవ కమిటీ కో కన్వీనర్లుగా నీరుకొండ సతీష్‌బాబు, మల్కా రమాదేవి, పవిత్ర, కనుకుల రజనీకాంత్‌రెడ్డి, చిన్నలను నియమించారు.

త్వరలో గణేష్ ఉత్సవ నిర్వాహకులతో సమావేశం



ఏఎస్‌రావునగర్: కాప్రా డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో గణేష్ ఉత్సవాలలు నిర్వహించే నిర్వాహకులతో త్వరలో డివిజన్ స్థాయి విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు భాగ్యనగర్ ఉత్సవ సమితి కాప్రా డివిజన కన్వీనర్ సీహెచ్. మల్లేష్ వంశరాజ్ తెలిపారు. ఆదివారం శ్రీనివాస్‌నగర్‌లో ఉత్సవ సమితి కాప్రా డివిజన్ సమావేశం జరిగింది. ఉత్సవాల నిర్వాహణ, నిమజ్జన ఏర్పాట్లు తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశంలో డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి


అశోక్‌నగర్‌లో.. నివాళులర్పిస్తున్న నాయకులు


జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే

రామంతాపూర్: మాజీ ప్రధాన రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం రామంతాపూర్ ప్రధాన రహదారిలో గల రాజీవ్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి కాంగ్రెస్ నేతలతో కలిసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. ఇందిరా రాజీవ్‌గాంధీల హయాంలోనే దేశంలో అనేక నూతన ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టి దేశాభివృద్ధికి పాటుపడ్డారన్నారు. బండారి లక్ష్మారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆగిరెడ్డి, భాస్కర్, శ్రీను, షేక్ బుడేసాహెబ్, శ్రీకాంత్‌గౌడ్, వినోద్, నరేష్, శ్రీనివాస్‌యాదవ్, మోహన్ పాల్గొన్నారు.

మల్లాపూర్: అశోక్‌నగర్‌లో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను పేపర్ శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కటార్ల భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మొసలి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, ప్రేమ్, సాయి, జావిద్ పాల్గొన్నారు.

కుషాయిగూడ: మాజీ ప్రదాని రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌బీకాలనీలోని రాజీవ్ విగ్రహనికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి, బండారి లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వెంకటేశం, జగదీష్, జైహింద్, ఇంద్రయ్య, మల్లేష్, భాస్కర్, రమేష్, శ్రీనివాస్, జన్‌పాల్, వై శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగిసిన రోబోటిక్ వర్క్‌షాప్

కుషాయిగూడ: కుషాయిగూడలోని కుత్బూల్లాపూర్ నియోజకవర్గం తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో వారం రోజులుగా జరుగుతున్న రోబోటిక్ వర్క్‌షాప్ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞాణంపై విద్యార్థులకు అవగాహన తరగతులను నిర్వహించడంతో పాటుగా వారికి ప్రయోగాత్మకంగా వివరించారు. చివరి రోజు విద్యార్థులకు పరీక్ష నిర్వహించగా ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేశారు. విద్యార్థుల్లో ఉన్న సృజన వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ప్రిన్సిపల్ నయీం అప్సర పేర్కొన్నారు. ముహపంజా విద్యార్థులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


విద్యార్థులు ప్రదర్శించిన రిమోట్ కార్లు

గృహిణి అదృశ్యం

నాచారం: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన ఆదివారం నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై రామయ్య తెలిపిన వివరాల ప్రకారం..మల్లాపూర్ భవానీనగర్ కాలనీలో నివాసం ఉండే ఎరప్ప భార్య భాగ్య ఆగస్టు 15న సాయంత్రం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయింది. ఎంతకు తిరిగి రాలేదు. దీంతో భాగ్య భర్త ఎరప్ప శనివారం సాయంత్రం నాచారం పోలీసులకు ఫిర్యదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జన్మదిన వేడుకలు



బోడుప్పల్: ఉప్పల్ బీఎస్‌పీ ఇన్‌చార్జి ఎడ్ల పరమేశ్వర్ జన్మదిన వేడుకలను ఆదివారం బోడుప్పల్ న్యూహేమానగర్ నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో శ్రీనివాస్, పాపిరెడ్డి, జ్ఞానేశ్వర్, విశ్వంగౌడ్, జహంగీర్ పాల్గొన్నారు.